



పేజీలు : 16 17 బుధవారం, జూలై -2024

భూమికి పచ్చాని రంగేసినట్టు...

- ఉమ్మడి జిల్లాలో 8లక్షలకు పైగా ఎకరాల్లో సాగు
- ఆధునిక సాగు పద్ధతులకు నిలయం
- నేరుగా వరి నాటడంలోనూ మనమే ఫస్ట్
- పచ్చిరొట్ట ఎరువుల వినియోగంలో నెం.1
- అత్యధిక విస్తీర్ణంలో వరి, పత్తి సేద్యం

'భూమికి పచ్చాని రంగేసినట్టు... పంటచేలు పెరగాలి ఓయమ్మలాలో...' అనే పాట చందంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పాడిపంటలకు నిలయంగా ఉంటోంది. తనువంతా పచ్చని చీర కట్టినట్టుగా ఖరీఫ్, రబీ సీజన్‌లో 'పైరు' గాలులతో ప్రతీ రైతు పండుగ వాతావరణంలో సేద్యం చేయటం ఆనవాయితీగా మారింది. ఆధునిక సాగు పద్ధతులు...ఆదర్శవ్యవసాయం...విభిన్న పంటలతో ఉమ్మడి జిల్లా తన ప్రత్యేకతను నిలుపుకుంటోంది. 'వ్యవసాయం దండుగ కాదు...పండుగ' అనే రీతిలో ముందుకెళ్తున్న రైతాంగం తీరుపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం.

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

▸ వివరాలు 2లో...

రైతుతోనే డీలర్ల భవితవ్యం

- నాణ్యమైన విత్తనానికి ఖమ్మం.. గుమ్మం
- బయటికంటే ఇక్కడే మేలు రకం విత్తనాలు
- పంట చేతికొచ్చే వరకు బిల్లులు భద్రం
- సీవీపీ చౌదరి, విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణ డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సెక్రటరీ, కృష్ణ తులసి ఎంటర్‌ప్రైజెస్ అధినేత



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

రైతుతోనే విత్తన డీలర్లు, దుకాణదారుల భవితవ్యం అని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణ డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సెక్రటరీ, కృష్ణ తులసి ఎంటర్‌ప్రైజెస్ అధినేత సీవీపీ చౌదరి పేర్కొన్నారు. అందుకే ఎక్కడెక్కడి రైతులు ఇక్కడికి వచ్చి విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కొనుగోలు చేస్తారని చెప్పారు. రైతులు బాగున్నప్పుడే దేశం బాగుంటుందన్నారు. రైతు ఆశించిన దిగుబడులు సాధించి..ఆనందంగా ఉంటే అందరికంటే ఎక్కువగా సంతోషించేది డీలర్లేనని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొని మెరుగైన దిగుబడులు సాధించాలన్నారు. ఖమ్మం మార్కెట్లో నాణ్యమైన విత్తనాలు మాత్రమే లభిస్తాయని చెప్పారు. అందుకే చుట్టుపక్కల జిల్లాల్లోని వివిధ

▸ వివరాలు 2లో...

'నానో' ధర తక్కువ.. ఫలితం ఎక్కువ

- ఎరువులు, విత్తన డీలర్ల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుల్లఖండం నాగేందర్‌రావు

9లో...

భూమికి పచ్చాని రంగేసినట్టు...

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఖమ్మం పాడిపంటలకు నిలయం. ఇక్కడ రకరకాల నేలలు ఉన్నట్టుగానే విభిన్న పంటలు పండుతాయి. ధనవంతులు, సినీ తారలు తినే క్వినోవా రైస్ మొదలు డ్రాగన్ ఫ్రూట్స్ వరకూ ఇక్కడ పండని పంటలంటూ లేవు. ఆధునిక పద్ధతుల్లో ఆదర్శ సేద్యం చేయడం ఇక్కడి రైతుల ప్రత్యేకత. ఆహారం, వాణిజ్య పంటలతో పాటు నూనె గింజల పంటైన పామాయిల్ సాగులోనూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలే రాష్ట్రంలో నెంబర్ వన్‌గా ఉంటున్నాయి. వరిని నేరుగా వెదజల్లాలన్నా...పచ్చిరొట్ట ఎరువు వినియోగంలోనూ మనమే ముందు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పంటల్లో రాష్ట్రంలోనే ఆదర్శనీయమైన దిగుబడులను ఉమ్మడి ఖమ్మం జిల్లాలు సాధిస్తాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 లక్షల ఎకరాలకు పైగా వివిధ పంటలు సేద్యమవుతున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తుండటం గమనార్హం.

ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకు పైగా...

ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకు పైగా వివిధ పంటలు సేద్యం అవుతున్నాయి. వీటిలో ముఖ్యంగా వరి, పత్తి, మొక్కజన్న, ఆయిల్‌పామ్, మామిడి వంటి పంటలు అధిక విస్తీర్ణంలో సాగవుతున్నాయి. జిల్లాలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 2,83,943 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 26, 503 ఎకరాల్లో సేద్యం చేశారు. పత్తి 2,01,834 ఎకరాలు కాగా ఇప్పటికే 1.80 లక్షల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వేశారు. పెసర 15,357 ఎకరాలకు గాను 10, 500 ఎకరాలకు పైగా సేద్యం చేశారు. మిరప 88,900 ఎకరాలకు గాను ఇంకా సీజన్ ప్రారంభం కాలేదు. ఈ ఏడాది ఈ పంట విస్తీర్ణం కనీసం 15వేల ఎకరాలు తగ్గే అవకాశం ఉంది. మొక్కజన్న 3,384 ఎకరాలకు గాను ఇప్పటికే 1200 ఎకరాల వరకు సాగు చేశారు. ఆయిల్‌పామ్ ఈ ఏడాది లక్ష్యం 11,500 ఎకరాలుగా నిర్ధారించారు. ఇప్పటికే 30వేల ఎకరాల్లో ఈ పంట సేద్యం అవుతోంది. ఇక కూరగాయ పంటలు 1500 ఎకరాల్లో సాగు చేసే అవకాశం ఉంది.

3.42 లక్షల మందికి రైతు'భరోసా'

జిల్లాలో 3,42,799 లక్షల మంది రైతులుండగా 7,40,589 ఎకరాలకు రైతుభరోసా లభిస్తోంది. ఏటా ఖరీఫ్, రబీ సీజన్‌కు గాను రూ.370,29,45,969 పెట్టుబడి సహాయం అందుతోంది.

మార్కెట్ ఖమ్మానికే...రైతుకేది కావాలన్నా ఇక్కడికే...

వరంగల్ తర్వాత రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ ఖమ్మంలోనే ఉంది. ఇక్కడి మిర్చి మార్కెట్ ఉమ్మడి రాష్ట్రంలోనే అత్యంత ప్రాచుర్యం పొందింది. జిల్లాలో 48 కోల్డ్‌స్టోరేజీలు ఉన్నాయి. ఖమ్మం మార్కెట్‌కు చుట్టుపక్కల జిల్లాలు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేటతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి పంట విక్రయానికి రైతులు వస్తుంటారు. అదేవిధంగా ఇక్కడి గాంధీచౌక్, ట్రంక్‌రోడ్డు ప్రాంతాల్లోని విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలకు కూడా ఆయా ప్రాంతాల నుంచి రైతులు వచ్చి కావాల్సినవి కొనుగోలు చేసుకు వెళ్తారు. జిల్లాలో 816 మంది సీడ్ డీలర్స్ ఉన్నారు. 634 ఎరువులు, 857 మంది పురుగుమందుల దుకాణదారులు ఉన్నారు. పత్తి, మిర్చి, మొక్కజన్న పంటలకు సంబంధించిన అనేక రకాల లైసెన్స్‌డ్ కంపెనీల విత్తనాలు ఇక్కడ లభిస్తాయి. 2 లక్షలకు పైగా పశువులు ఇక్కడి ప్రజల పాడి అవసరాలను తీర్చుతున్నాయి. సాగర్ జలాలతో పాటు చెరువులు, బావులు, బోర్ల ద్వారా పంటలకు నీటి సౌకర్యం లభిస్తోంది.

పండ్లు...కూరగాయ తోటలు సైతం...

జిల్లాలో పండ్లు, కూరగాయ తోటలు విరివిగా ఉన్నాయి. దాదాపు 30వేల ఎకరాల్లో మామిడి, జీడీ మామిడి, మరో 30వేల ఎకరాల వరకు ఆయిల్‌పామ్ తోటలు సాగు చేస్తున్నారు. సుమారు 2వేల ఎకరాల్లో కూరగాయ పంటలు వేస్తున్నారు. ఇక పోడు వ్యవసాయంలోనూ ఉమ్మడి జిల్లా ముందుంది. ఆధునిక సాగు పద్ధతుల్లోనూ అగ్రగామిగా ఉంటూ రాష్ట్రానికే ఆదర్శవ్యవసాయం నేర్పించడంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ముందంజలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు.





రైతుతోనే డీలర్ల భవితవ్యం (తరువాయి)

ప్రాంతాల నుంచి రైతులు ఇక్కడికి వస్తుంటారన్నారు. ఎక్కడెక్కడో కొనేకంటే స్థానిక డీలర్ల వద్ద కొంటేనే రైతులకు ఎక్కువగా ఉపయోగమన్నారు. 'నవతెలంగాణ'తో చౌదరి ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

బయట కొంటే ఇబ్బందే...

కొందరు రైతులు వేరే జిల్లాలు, రాష్ట్రాల్లో విత్తనాలు కొనుగోలు చేస్తుంటారు. అదీ తప్పు. వీలైనంత వరకు ఏ జిల్లా రైతులు ఆ ప్రాంతాల్లోనే కొనుగోలు చేయాలి. వేరేచోట కొంటే బిల్లు ఇచ్చినా...కంపెనీలు బాధ్యత వహించవు. స్థానిక డీలర్ల వద్ద కొంటేనే రైతులకు ఎక్కువ ఉపయోగం. బిల్లు లేకపోతే కంపెనీలు, వ్యవసాయశాఖ కూడా పట్టించుకోవు. కాబట్టి పంట వచ్చేంత వరకు బిల్లులను భద్రంగా దాచుకోవాలి. జిల్లాలో విత్తన దుకాణాలు 650, సీడ్స్, ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాలు 940 దాకా ఉన్నాయి. వీటిలో నాణ్యమైన విత్తనాలు లభిస్తున్నాయి. నాణ్యతకు ఖమ్మం చిరునామాగా నిలుస్తోంది. డీలర్లు నిబద్ధతతో కూడిన విత్తనాలను మాత్రమే ఇక్కడ అమ్ముతున్నారు. అక్రమాలకు తావులేకుండా విక్రయాలు సాగిస్తున్నాం. ఖమ్మం మార్కెట్‌కు వెళ్తేనే నాణ్యమైన విత్తనాలు లభిస్తాయనే నమ్మకం ఏర్పడేలా చేశాం. అందుకే చుట్టుపక్కల జిల్లాల నుంచి ఇక్కడికి రైతులు వస్తున్నారు. సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నుంచి కూడా ఇక్కడికి విత్తనాలు కోసం వస్తుంటారంటే అతిశయోక్తి కాదు. ఈ ఏడాది మార్కెట్లో చిన్నపాటి డిస్ట్రబెన్స్ కూడా లేకుండా విత్తన విక్రయాలు సాగించాం...సాగిస్తున్నాం.

నాసిరకానికి తావులేదు...

లైసెన్స్ డీలర్‌కు లైసెన్స్ ఉన్న కంపెనీయే విత్తనాలు సరఫరా చేస్తుంది. కాబట్టి నకిలీ అనే మాటకే తావులేదు. లైసెన్స్ కంపెనీ నుంచి వచ్చాక నాసిరకం అనే మాటే ఉండదు. ఒకవేళ ఏ లాట్‌లోనైనా తేడా వస్తే కంపెనీ పూర్తి బాధ్యత వహిస్తుంది. అందుకే బిల్లులను పంట చేతికి వచ్చేంత వరకూ భద్రపరుచుకోవాలి. హంగు ఆర్భాటాలతో రూ.లక్షలు లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసుకున్న లైసెన్స్ దుకాణ డీలర్లు ఎవరూ నకిలీ విత్తనాలు అమ్మరు. మేమిచ్చిన విత్తనాలతో రైతులు ఆశాజనక దిగుబడి సాధిస్తే డీలర్ కంటే ఎవరూ ఎక్కువ సంతోషించరు.

లైసెన్స్‌డ్ విత్తనాలే కొనాలి...

కొందరు లైసెన్స్‌లేని నాసిరకం విత్తనాలు, ముఖ్యంగా నిషేధిత బీటీ 3 విత్తనాలను తీసుకొచ్చి గ్రామాల్లో ఒకరిద్దరు రైతులను పట్టుకుని వారి ద్వారా విక్రయాలు చేస్తున్నారు. రైతుల ముసుగులో సాగుతున్న ఈ దందాను నియంత్రించాలి. గ్రామాల్లో ఓ రైతు చెబితే పది మంది రైతులు వింటారనుకుంటే ఆ రైతును పట్టుకుని.. కమీషన్ మాట్లాడుకుని ఈ నాసిరకం విత్తనాలను అంటగడుతున్నారు. అటువంటి వాళ్లను గుర్తించి పోలీసులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా ఈ రకమైన దందా సాగుతున్నట్లు వినికిడి.

విత్తన చట్టానికి లోబడే...

విత్తన విక్రేతలు, వ్యవసాయ, పోలీసు అధికారులెవరైనా విత్తన చట్టానికి లోబడి వ్యవహరించాలి. విత్తన చట్టానికి విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నాయన్నప్పుడు చర్యలు తీసుకోవడంలో తప్పులేదు. ఫామ్-సీ అనేది కంపెనీలకు కచ్చితంగా ఉండాలి.

భూమిలో తగిన తేమ ఉన్నప్పుడే విత్తాలి...

వాతావరణ పరిస్థితులు, నేలలో తగిన మోతాదులో తేమ ఉన్నప్పుడే విత్తనాలు నాటాలి.అన్నీ అనుకూలంగా ఉన్నా విత్తనాలు మొలకెత్తకపోవడం అనేది దాదాపు ఉండదు. ఒకవేళ ఒకే లాట్‌లో విత్తనాలు ఇచ్చినప్పుడు అధిక మొత్తంలో మొలకెత్తకపోతే కంపెనీ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పరిశీలించి కారణాలు తెలుసుకుంటారు. కంపెనీ ఫాల్ట్ అనే నిర్ధారణైతే విత్తనాలు తిరిగి ఇవ్వడమో...నష్టపరిహారం చెల్లించడం వంటివి చేస్తారు. పేరున్న కంపెనీల విషయంలో పొరపాట్లు జరిగే ఆస్కారం దాదాపు ఉండదు.

విత్తన కొరత లేదు...

ప్రతియేడాది సీజన్ ప్రారంభానికి ముందు వేసవిలో డీలర్లతో వ్యవసాయశాఖ సమావేశం ఉంటుంది. ఈ ఏడాది కూడా సమావేశం నిర్వహించారు. ఏయే విత్తనాలు ఎంత మేరకు అవసరమో చర్చించారు. తదనుగుణంగా మార్కెట్లో సిద్ధంగా ఉంచాం. నాణ్యమైన విత్తన రకాలను మాత్రమే విక్రయిస్తున్నాం. విత్తన కొరత అనేదే లేదు.

వందల రకాల లైసెన్స్‌డ్ విత్తనాలు...

రైతులు ఏ విత్తన రకం అడిగితే అవే విత్తనాలు ఇస్తున్నాం. వారు అడిగిన విత్తన ప్యాకెట్లు ఐదారిచ్చి, మిగతావి వేరే విత్తనాలు ఇస్తున్నారనే ప్రచారం తప్పు. కొందరు రైతులు కూడా విత్తనాల ఎంపికలో లోటుపాట్లకు గురవుతున్నారు. పత్తి విత్తనాల్లో ఈ ఏడాది యూఎస్ 7067 మీద వ్యామోహం చూపారు. ఇలా రైతులు సీజన్‌కు ఒకటి, రెండు రకాల మీదనే వ్యామోహం చూపుతున్నారు.

బయోకెమికల్స్ గురించి...

బయోకెమికల్స్‌ను ప్రభుత్వం నిషేధించింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలు, ముఖ్యంగా గుంటూరు నుంచి బయోకెమికల్స్ జిల్లాకు వస్తున్నాయి. 2022 జనవరి నుంచి బయోప్రొడక్ట్స్ కూడా చట్టం పరిధిలోకి వచ్చాయి. ఏవైతే నిర్దిష్ట ప్రమాణాలకు లోబడి ఉంటాయో అటువంటి కెమికల్స్‌ను మాత్రమే రైతులు ఉపయోగించాలి. ఎవరేది చెబితే ఆ మందులు వాడి రైతులు నష్టపోవద్దు.

- రైతులూ బహుపరాక్...

ఇప్పుడు మార్కెట్లోకి రకరకాల హైబ్రిడ్ వంగడాలు వస్తున్నాయి. ఏవి అసలో, ఏదీ నకిలీయో రైతులే నిర్ధారించుకోవాలి. గ్రామాల్లోకి వచ్చి విత్తనాలమ్మే వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దు. కొంత తక్కువకు వస్తున్నాయి కదా! అని కొంటే అసలుకే ఎసరు వస్తుంది. లైసెన్స్ డీలర్ దగ్గర కొంటే నష్టపోయే అవకాశాలు దాదాపు ఉండవు. పత్తి వంటి విత్తనాలు తెలంగాణలోనే అధికంగా తయారవుతున్నాయి. మిర్చి విత్తనాలు కర్ణాటకలో ఎక్కువ ఉత్పత్తి అవుతున్నాయి. హైదరాబాద్‌లో బ్రాంచీలు నిర్వహిస్తున్నారు. కంపెనీ విత్తనాలను కంపెనీ డీలర్ల దగ్గర కొన్నప్పుడు రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. పంట ఉత్పత్తి విక్రయించే వరకు బిల్లు భద్రపరుచుకోవడం మాత్రం కచ్చితం. రైతు బాగుంటేనే దేశం, డీలర్ బాగుంటారు.



'చేపకు' చేయూత



- మత్స్య ఉత్పత్తిలో జిల్లా మెరుగు
- 210 సంఘాలతో ముందుకు
- ఖమ్మం జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం చేపల ఉత్పత్తికి చేయూతనిస్తోందని ఖమ్మం జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి స్పష్టం చేశారు. మత్స్య ఉత్పత్తిలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధిస్తుందన్నారు. 210 సంఘాలు, 16,500 మంది సభ్యులతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు...

చేపల పెంపకానికి ప్రోత్సాహం...

జిల్లాలో మత్స్య సంపద వృద్ధి చెందుతుంది. వేలాది మందికి మత్స్యపరిశ్రమ తోడ్పాటుగా ఉంది. 210 సంఘాలు 16,500 మంది సభ్యులు, దీనిలో 30 మహిళా సంఘాలుండగా వీటిలో 2,029 మంది సభ్యురాళ్లుగా ఉన్నారు. 903చెరువుల్లో చేపల పెంపకం కొనసాగుతోంది. వైరాలోని మత్స్యవిత్తనాభివృద్ధి కేంద్రం నుంచి చేపపిల్లలు ఉత్పత్తి చేస్తున్నాం. 2022-23 ఈ సీడ్‌పామ్ నుంచి 12.63 లక్షల పిల్లలను ఉత్పత్తి చేశాం. గతేడాది 1.89 కోట్ల చేపపిల్లల కోసం రూ.1.39 కోట్లతో టెండర్లు పిలిచాం. ఈ ఏడాది 3.62 కోట్ల చేపపిల్లల కోసం రూ.4 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు ఆహ్వానించాలని భావిస్తున్నాం.

సబ్సిడీ వివరాలు...

జిల్లాలో చేపల పెంపకంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. 70 మంది రైతులు చేపల చెరువుల కోసం దరఖాస్తు చేసుకోగా అనుమతులిస్తున్నాం. ఇంకా రైతులు పెరిగే అవకాశం ఉంది. హెక్టార్ విస్తీర్ణంలో చేపల పెంపకం చేపట్టేవారు సబ్సిడీకి అర్హులు. హెక్టార్ విస్తీర్ణంలో చేపల పెంపకానికి రూ.11 లక్షల వరకు వ్యయం అవుతుంది. దీనిలో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు 60% సబ్సిడీ, ఇతరులకు 40% రాయితీ ఉంది. అలాగే రూ.10 లక్షల విలువ చేసే చేపల కోసం ప్రత్యేక వ్యాన్‌కు సైతం ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. దీనికీ సైతం ఆయా కేటగిరీల వారీగా 60, 40% రాయితీ ఉంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో జిల్లాలో చేపల ఉత్పత్తి క్రమేణా వృద్ధి చెందుతోంది.

రైతుకు నేస్తం 'నాగార్జున ఆగ్రో'





- ప్రొఫరైటర్స్ నాగరమేష్, శ్రీనివాసరావు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నమ్మకానికి కేరాఫ్ అడ్రస్‌గా నాగార్జున ఆగ్రో సర్వీసెస్, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సంస్థ అధినేతలు నాగ రమేష్, శ్రీనివాసరావు స్పష్టం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రైతుకు ఓ నేస్తంలా పనిచేస్తామని తెలిపారు. 'నవతెలంగాణ'తో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. కోర్టివా, హెచ్ఐఎల్, గరుడా, కంగ్రాట్స్, విల్‌వుడ్ తదితర ప్రముఖ కంపెనీల మందులను మాత్రమే తాము విక్రయిస్తామన్నారు. ఇష్టానుసారంగా కాకుండా వ్యవసాయ అధికారులు సూచించిన ఎరువులు, పురుగుమందులను మాత్రమే వాడాలన్నారు. నియంత్రిత సాగు పద్ధతిలో తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన పంటలను మాత్రమే వేస్తే ఉపయోగం ఉంటుందన్నారు. గతేడాది పత్తితో రైతులు ధర విషయంలో ఇబ్బంది పడటం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టిసారించాలన్నారు. పంట ఏదైనా నాణ్యమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే వాడాలన్నారు. భూసారం దెబ్బతినకుండా చూసుకోవాలన్నారు. చీడపీడల వ్యాప్తిని అరికట్టేందుకు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

పత్తి లాభాల 'రాశి'



- షిఫ్ట్‌తోనూ బెస్ట్ ఫలితాలు
- మొక్కజొన్నకు మోన్‌శాంటో దన్ను
- రైతుల క్షేమమే డీలర్ల లక్ష్యం
- రోహిణి ఆగ్రో కెమికల్స్ అధినేత పునుకొల్లు రామబ్రహ్మం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

పంట ఏదైనా విత్తనం కీలకం...నాణ్యమైన విత్తనాలతో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని రోహిణి ఆగ్రో కెమికల్స్ అధినేత పునుకొల్లు రామబ్రహ్మం అన్నారు. పత్తి ఉత్పత్తిలో రాశి ఉత్తమమైన కంపెనీ అని తెలిపారు. మొక్కజొన్నలో మేటి రకం మోన్‌శాంటో అన్నారు. ఇవి రెండు కంపెనీల విత్తన డీలర్‌గా తన అనుభవాలను 'నవతెలంగాణ'తో పంచుకున్నారు. గతేడాది అధిక సాంద్రత పత్తి సేద్యాన్ని ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగా రాశి 665 సీడ్‌ను గతేడాది జిల్లాలోని పలు ప్రాంతాల్లో 500 ఎకరాల వరకు రైతులు సాగు చేశారని తెలిపారు. గతేడాది అధిక సాంద్రత పత్తి సాగుదారులకు సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం చెప్పినా...ఇప్పటి వరకు రిలీజ్ చేయలేదన్నారు. పత్తి సాధారణ రకాల్లో రాశి 659, షిఫ్ట్ రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

షిఫ్ట్...బెస్ట్...

రాశి షిఫ్ట్ రకం పత్తి విత్తనాలు రైతులకు ఎంతో ప్రయోజనకారి అని రామబ్రహ్మం చెప్పారు. ఎకరానికి మూడు ప్యాకెట్ల చొప్పున ఈ విత్తనాలు నాటాలని సూచించారు. సెకండ్ క్రాప్‌కు వెళ్లే సాగుదారులకు ఈ వెరైటీతో ఉపయోగం ఒనగూరుతుందన్నారు. ఇది త్వరగా పక్వానికి వచ్చే రకమని, పత్తి తీత కూడా సులభమన్నారు. క్రాపంతా ఒకేసారి పగలటం వల్ల రైతులకు సమయం ఆదా అవుతుందన్నారు. ఈ రకం క్రాప్‌ను రెండు నుంచి నాలుగు సార్ల వరకు తీయవచ్చని పేర్కొన్నారు. ఈ ఏడాది కూసుమంచి, ముదిగొండ, బోనకల్, వైరా, జూలూరుపాడు, కొత్తగూడెం మండలాల్లో షిఫ్ట్ రకం పత్తిని సాగు చేస్తున్నట్లు వివరించారు. రాశి ఓ పేరెన్నిక కంపెనీ..సాగుతో రైతుకు మేలు జరుగుతుందన్నారు.

మక్కకు పెద్ద దిక్కు మోన్‌శాంటో...

మొక్కజొన్నలో ప్రాచుర్యం పొందిన కంపెనీ మోన్‌శాంటో డీలర్‌షిప్ తమదేనని రామబ్రహ్మం తెలిపారు. ఈ విత్తన వెరైటీతో రైతులు లాభాలు గడిస్తున్నట్లు చెప్పారు. రబీ కోసం మోన్‌శాంటో మేజ్ 9217 రకాలు అందుబాటులో ఉన్నాయని, ఖరీఫ్‌కు 9133 అనువైనదని చెప్పారు.

గాలివర్షాలనూ ఎదుర్కొనే మోన్‌శాంటో...

గత రబీలో మోన్‌శాంటో రబీ మేజ్ విత్తన వెరైటీలను సాగు చేసిన రైతులు అకాల వర్షాలు, ఈదురుగాలులతో పెద్దగా నష్టపోలేదని చెప్పారు. గాలివర్షాలను తట్టుకుని నిలబడిన ఈ విత్తనం వెరైటీ ఎకరానికి సాధారణ రకాలు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తే ఇది మాత్రం 45 క్వింటాళ్లకు పైగా దిగుబడినిచ్చిందని తెలిపారు. సాధారణ రకాల ఆకులు కిందికి వేలాడినట్లు ఉంటే దీని ఆకులు మాత్రం పైకి ఉంటాయని తెలిపారు. గాలి సులువుగా వెళ్లడం వల్ల దీనికి ఈదురుగాలులతో నష్టం వాటిల్లలేదన్నారు. మొక్క కూడా సన్నగా ఉండటం వల్ల గాలికి ఒరిగినా వెంటనే మళ్లీ లేచి నిలబడగలిగాయని తెలిపారు. కాబట్టి మోన్‌శాంటో మేజ్ విత్తనాలపై రైతులు అధికంగా ఆసక్తిచూపుతున్నారన్నారు. ఇలా రైతులకు అధిక ప్రయోజనం చేకూర్చే విత్తనాలనే తమ రోహిణి ఆగ్రో కెమికల్స్ సంస్థ సమకూర్చుతుందని పేర్కొన్నారు. రైతు క్షేమమే ధ్యేయంగా డీలర్లందరం పనిచేస్తున్నామన్నారు.

ఆయిల్ ఫాం సాగు పుట్టు పూర్వోత్తరాలు...

- తినదగిన ఆయిల్ ప్రాధాన్యతా పరంగా ఆయిల్ ఫాం భరోసా పంట
- సాగు దీర్ఘకాలికంగా-ఆదాయం నికరంగా
- అంతర పంటలతో అదనపు రాబడి
- ఆయిల్ ఫాం సాగుకు దేశీయంగా ఎన్ఎంఈఓ-ఓపీ
- తెలుగు రాష్ట్రాల్లోకు ఆయిల్ ఫెడ్ ఆసరా
- ఆయిల్ ఫెడ్ డివిజనల్ అధికారి ఆకుల బాలక్రిష్ణ

నవతెలంగాణ-అశ్వారావుపేట

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ-ఓపీ)లో భాగం కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ చేపడుతుంది. ఈ ఆయిల్ పామ్ పంట పశ్చిమ ఆఫ్రికా నుండి ఉద్భవించింది. తులనాత్మకంగా భారతదేశంలో కొత్త పంట, హెక్టారుకు అత్యధిక కూరగాయల నూనె దిగుబడి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది రెండు విభిన్న నూనెలను ఉత్పత్తి చేస్తుంది. అనగా పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్. వీటిని పాక, పారిశ్రామిక అవసరాలకు ఉపయోగిస్తారు. పామాయిల్ పండు కండ గల మెసోకార్ప్ నుండి తీసుకోబడింది. ఇందులో 45-55శాతం నూనె ఉంటుంది. ఆయిల్ పామ్ కెర్నల్ నుండి పొందిన పామ్ కెర్నల్ ఆయిల్ ఆయిల్స్ మూలం. నాణ్యమైన నాటడం పదార్థం, నీటిపారుదల, సరైన నిర్వహణతో, 8-9 సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాత హెక్టారుకు 20-25 మెట్రిక్ టన్నుల తాజా పండ్ల గుత్తులు (ఎఫ్ ఎఫ్‌బీ-ఫ్రెస్ ఫ్రూట్ బంచెస్‌లు) లభిస్తాయి. తులనాత్మక పరంగా పామాయిల్ దిగుబడి సాంప్రదాయ నూనె గింజల నుండి లభించే తినదగిన నూనె కంటే 5 రెట్లు ఎక్కువ.

ఆయిల్ పామ్ ఉత్పత్తిని పెంచడానికి భారత ప్రభుత్వం నిరంతరం ప్రయత్నాలు చేస్తోంది. దేశంలో తినదగిన నూనెల లభ్యత పెరగడానికి, దిగుమతుల భారాన్ని తగ్గించడానికి 1991-92 నుండి నూనె గింజలు, పప్పుల పై సాంకేతిక మిషన్ (టీఎంఓపీ), నూనె గింజలు, పప్పులు, ఆయిల్ పామ్ మొక్క జొన్నపై సమగ్ర పథకం (ఐఎస్ఓపీఓఎం) వంటి పథకాల ద్వారా వివిధ జోక్యాలు), ఆయిల్ పామ్ ఏరియా విస్తరణ (ఓపీఏఈ), నూనె గింజలు, ఆయిల్ పామ్ (ఎంఎన్ఓఓపీ)పై జాతీయ మిషన్, ప్రస్తుతం జాతీయ ఆహార భద్రతా మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎం) నూనె గింజలు ఆయిల్ పామ్ పథకాలను 13 రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు, కేరళ, గుజరాత్, కర్ణాటక, ఒడిశా, మిజోరం, నాగాలాండ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్ సాధారణ రాష్ట్రాలలో 60:40, ఉత్తరాదిలో 90:10 నిధుల సరళితో-తూర్పు రాష్ట్రాలు, కొండ రాష్ట్రాలు.ఎన్నో సంవత్సరాల అభివృద్ధి ప్రయత్నాల ఫలితంగా 1991-92లో 8585 హెక్టార్లలో ఉన్న ఆయిల్ పామ్ విస్తీర్ణం 2020-21 నాటికి 3.70 లక్షల హెక్టార్లకు పెరిగింది. అదేవిధంగా, ఆయిల్‌పామ్‌ను సేకరించే తాజా పండ్ల బంచ్‌ల (ఎఫ్ఎఫ్‌బి) ఉత్పత్తి 2020-21లో 0.21 లక్షల టన్నుల నుంచి 16.89 లక్షల టన్నులకు పెరిగింది. ఇదే కాలంలో క్రూడ్ పామ్ ఆయిల్ (సీపీఓ) 0.01 లక్షల టన్నుల నుంచి 2.72 లక్షల టన్నులకు పెరిగింది. దేశంలో వాస్తవ ఫలసాయం 1.87 లక్షల హెక్టార్‌లు మాత్రమే.



ఆయిల్ పామ్ పెరుగుతున్న రాష్ట్రాలు:

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ ప్రధాన ఆయిల్ పామ్ పెరుగుతున్న రాష్ట్రాలు. మొత్తం ఉత్పత్తిలో 98% వాటా కలిగి ఉన్నాయి. కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, గుజరాత్, మిజోరాంలలో కూడా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంలో ఉంది. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, నాగాలాండ్ కూడా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించాయి.



ఆయిల్ పామ్ చట్టం ప్రకారం ఆయిల్ పామ్ ప్రాసెసర్లు/పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన పరివాహక ప్రాంతం ఆధారంగా ఆయిల్ పామ్ సాగు రాష్ట్రాల్లో జరుగుతుంది. గెలల ధరలు రాష్ట్ర ప్రభుత్వాల ఆయిల్ పామ్ చట్టాల ద్వారా లేదా నిబంధనలు, ఉత్తర్వుల ద్వారా ఉంటాయి. భారతదేశంలో ఆయిల్ పామ్ అభివృద్ధి మందగించడం వెనుక కారణాలు చాలా ముఖ్యమైనవి. ఆయిల్ పామ్ రైతులకు గెలలకు హామీ ధర లేకపోవడం మరియు భూమితో ముడిపడి ఉన్నందున గెలల ధర చెల్లింపులో అనిశ్చితి. చెల్లింపులో ప్రధాన హెచ్చు తగ్గులకు గురయ్యే ముడి నూనె ధర. అంతేకాకుండా రైతుకు గెలలు ధర కోసం భారత ప్రభుత్వం నుండి ఎటువంటి మద్దతు లేదు.

భారతదేశంలో ఆయిల్ పామ్ పొటెన్షియల్ అరేరా అంచనా:

ఐసీఏఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ (ఐఐఓపీఆర్) 2020 రీ అసెస్‌మెంట్ కమిటీ 2020 సంవత్సరంలో మొత్తం 28 లక్షల హెక్టార్ల విస్తీర్ణాన్ని అంచనా వేసింది. మొత్తం 27.99 లక్షల హెక్టార్ల సంభావ్య ప్రాంతంలో 18.37 లక్షల విస్తీర్ణం సాధారణ రాష్ట్రంలో, 9.62 లక్షల 7 దక్షిణ ఈశాన్య రాష్ట్రాల్లో ఉంది. ప్రస్తుతం ఈశాన్య ప్రాంతంలో కవరేజీ దాదాపు 38,992 హెక్టార్లలో 9.62 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఐఓపీఆర్ అంచనా వేసింది. అందువల్ల దేశంలో ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో ఆయిల్ పామ్ వృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయి. 2020 - 21 లో ముడి నూనే (సీపీఓ) ఉత్పత్తి సుమారు 2.72 లక్షల టన్నులు 1.87 లక్షల హెక్టార్ల ఫలాలు కాస్తాయి.

తినదగిన నూనెల పై జాతీయ మిషన్ - ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ - ఓపీ) దేశీయంగా ఎడిబుల్ ఆయిల్స్‌కు పెరుగుతున్న డిమాండ్, విపరీతమైన లోటు మరియు దిగుమతుల కారణంగా ఖజానాకు అయ్యే ఖర్చును పరిగణనలోకి తీసుకుంటే, ఆయిల్ పామ్ ప్రాంతాన్ని పెంచడం అనేది జాతీయ ప్రయోజనాలకు సంబంధించినది. అందువల్ల, జాతీయ ప్రయోజనాలను నెరవేర్చడానికి, ఆయిల్ పామ్ ప్రాంత విస్తరణ, సీపీఓ ఉత్పత్తిని పెంచడం ద్వారా దేశంలో తినదగిన నూనె గింజల ఉత్పత్తి, నూనెల లభ్యతను పెంపొందించే లక్ష్యంతో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ - ఓపీ) ఆమోదించబడింది. తినదగిన నూనెల పై దిగుమతి భారాన్ని తగ్గించ బడింది. ఆయిల్ పామ్ నుంచి ఎడిబుల్ ఆయిల్ ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారిస్తుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ, రాష్ట్ర ఉద్యానవన శాఖ, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఐసీఏఆర్-సంస్థలు, సీడీడీలు, ఎస్ఏయూలు, కేవీకేలు, సెంట్రల్ ఏజెన్సీలు/సహకార సంస్థలు, ఆయిల్ పామ్ ప్రాసెసర్‌లు/ అసోసియేషన్‌లు, డీడీ కిసాన్, ఏఐఆర్, డీడీ, టీవీ ఛానెల్‌లు అమలులో వాటాదారులు గా ఉంటారు.

వ్యూహం : ప్రతిపాదిత ఎన్ఎంఈఓ-ఓపీని అమలు చేసే వ్యూహంలో నిర్దేశించబడిన లక్ష్యం ప్రకారం దేశీయంగా మొక్కల లభ్యతను నిర్ధారించడానికి సీడ్ గార్డెన్, ఆయిల్ పామ్ నర్సరీలను ఏర్పాటు చేయడం ద్వారా మొలకల ఉత్పత్తిని పెంచడం ఉంటుంది. గెలల ఉత్పాదకతను మెరుగుపరచడం. ఆయిల్ పామ్ కింద బిందు సేద్యం కవరేజీని పెంచడం, తక్కువ దిగుబడినిచ్చే తృణధాన్యాల పంటల నుండి ఆయిల్ పామ్ వరకు ప్రాంతాన్ని వైవిధ్యం పరచడం,4 సంవత్సరాల కాలంలో అంతర పంటలు,ఉత్పత్తి లేనప్పుడు రైతులకు ఆర్థిక రాబడిని అందిస్తుంది. ఈ పథకం అన్ని వాటాదారుల క్రియాశీల ప్రమేయం ద్వారా మిషన్ మోడ్‌లో అమలు చేయబడుతుంది. లక్ష్య ఫలితాలను సాధించడానికి లక్ష్యం చేయబడిన లబ్ధిదారులకు మిషన్ ప్రయోజనం సకాలంలో చేరుతుందని నిర్ధారించడానికి నిధుల ప్రవాహం పర్యవేక్షించబడుతుంది.

ఆపరేషన్ ప్రాంతం ఎన్ఎంఈఓ - ఓపీ క్రింది రాష్ట్రాల్లో అమలు చేయబడుతుంది. ఐఐఓపీఆర్- 2020 నివేదిక ప్రకారం గుర్తించబడిన ప్రాంతానికి అదనంగా ఐసీఏఆర్ /ఐఐఓపీఆర్ సంప్రదింపులతో అదనపు సంభావ్య రాష్ట్రాలు/జిల్లాలను చేర్చడానికి గౌరవనీయమైన వ్యవసాయ మంత్రి నేతత్వంలోని ఎన్ఎంఈఓ-జీసీకి అధికారం ఉంటుంది.

ఎన్ఎంఈఓ-ఓపీ:

ఆంధ్రాలోని సంభావ్య రాష్ట్రాలు, జిల్లాలు ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మిజోరం, కర్ణాటక, కేరళ, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బీహార్, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు అండమాన్,నికోబార్ ద్వీపాలు ఉన్నాయి. తినదగిన ఆయిల్ ప్రాధాన్యతా పరంగా ఆయిల్ ఫాం సాగు బరోసా పంటగా చెప్పుకోవచ్చు.

దేశీయంగా 9 లక్షల మెట్రిక్ టన్నుల నూనె వినియోగం ఉండగా మన దేశంలో 3 లక్షల టన్నుల నూనె ను మాత్రమే ఉత్పత్తి చేయ గలుగుతున్నాం.

15 లక్షల టన్నుల నూనె ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాం.



ఈ సాగు సుమారు 25 సంవత్సరాల పాటు గెలలు దిగుబడి ఇవ్వడంతో దీర్ఘ కాలిక దిగుబడులు, నికర ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది.

అంతే గాకుండా సాగు ప్రారంభంలో నాలుగు సంవత్సరాలు స్వల్పకాలిక అంతర పంటలుతోనూ, అనంతరం కోక్, ఒక్క, తమలపాకులు వంటి దీర్ఘ కాలిక అంతర పంటలుతోనూ అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

దేశీయంగా ఎన్ఎంఈఓ-ఓపీ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఆయిల్ ఫెడ్ ఆసరాగా రాయితీలు అందిస్తుంది.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో 284 జిల్లాల్లో 27,99,086 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు అవుతుంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో 1993లో నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులు మీదుగా సత్తుపల్లి నియోజక వర్గం, దమ్మపేట మండలం మల్కారంలో ఈ సాగును ప్రారంభించారు. నేడు తెలంగాణలోని 33 జిల్లాలకు గాను హైద్రాబాద్ రంగారెడ్డి రెండు జిల్లాలు మినహా మిగతా 32 జిల్లాల్లో ఆయిల్ ఫాం సాగు అవుతుంది. ఇందులో ఆయిల్ ఫెడ్ ఆద్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, గద్వాల, నారాయణపేట, యాదాద్రి భువనగిరి ఈ 8 జిల్లాల్లో 1 లక్షా 20 వేల ఎకరాల్లో సాగు అవుతుంది.

ప్రస్తుతానికి 70 వేల ఎకరాల్లో గెలలు దిగుబడి అవుతున్నాయి.

ఈ గెలలను నూనేగా మార్చడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజక వర్గం, దమ్మపేట మండలం అప్పారావు పేట, అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం సమీపంలో రెండు పరిశ్రమలు ఆయిల్ ఫెడ్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు.

ఆయిల్ ఫాం పంటకు ఆయిల్ ఫెడ్ బరోసా :డీఓ బాలక్రిష్ణ



తెలంగాణలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న రైతులకు ఆయిల్ఫెడ్ బరోసా ఉంటుంది. మొక్క రాయితీ ధరకు అందజేయడంతో పాటు నాలుగు సంవత్సరాలు పాటు రాయితీ నిర్వహణ ఖర్చు భరిస్తుంది. గెలలు రవాణా వ్యయం చెల్లించడంతో బాటు గిట్టుబాటు ధర కల్పిస్తుంది. నేరుగా రైతు ఖాతాలోనే గెలలు సొత్తును జమ చేస్తాం.

అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature
ప్రత్యేక అనుబంధం | 17 బుధవారం, జూలై 2024

నర్సరీలపై నమ్మకమెంత..?

- విస్తరిస్తున్న షేడ్‌నెట్ మొక్కల పెంపకం
- కొన్ని నర్సరీలలో నిబంధనల ఉల్లంఘన
- మొక్కలను తారుమారు చేస్తున్నట్లు ఆరోపణలు
- రాష్ట్రంలో 600కు పైగా మొక్కల పెంపకం కేంద్రాలు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా గత కొద్ది సంవత్సరాలుగా ఉద్యానపంటల సాగులో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీనిలో భాగంగా నర్సరీల ఆవశ్యకత పెరుగుతోంది. ముఖ్యంగా మిర్చి సాగు విషయంలో షేడ్‌నెట్ నర్సరీలలో మొక్కలు పెంచుతున్నారు. వీటి ద్వారా పలువురు ఉపాధి పొందుతున్నారు. నర్సరీలలో మొక్కలు పోషణ ద్వారా చీడపీడల వ్యాప్తి కొంతమేర తక్కువ ఉండటంతో పాటు మొక్కలు ఏపుగా వస్తాయనే నమ్మకం రైతుల్లో పెరిగింది. గత దశాబ్దకాలంగా ఏటా పదుల సంఖ్యలో నర్సరీలు పుట్టుకొస్తున్నాయి. రాష్ట్రంలోనే అధిక విస్తీర్ణంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మిర్చి సాగు గణనీయంగా ఉండటంతో ఈ జిల్లాల్లో నర్సరీలు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 600కు పైగా నర్సరీలుండగా ఉమ్మడి జిల్లాలోనే సగానికి పైగా ఉండటం గమనార్హం.

మిర్చి సాగున్నచోటే నర్సరీలు...

రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో మిర్చి సాగవుతోంది. తెలంగాణ వ్యాప్తంగా నాలుగు లక్షల ఎకరాల వరకూ మిర్చి సాగైతే ఖమ్మం జిల్లాలోనే 80వేల ఎకరాలకు పైగా సాగవుతుందని ఉద్యానశాఖ అంచనా. ఖమ్మం తర్వాత జోగులాంబ గద్వాలలో 35వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 30వేలు, వరంగల్ రూరల్‌లో 27వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 26వేలు, సూర్యాపేటలో 21వేలు మిగిలిన జిల్లాల్లో పదివేల లోపు ఎకరాల్లో మిరప సాగు చేస్తారు. ఎక్కడైతే మిర్చి సాగు ఉంటుందో ఆ జిల్లాల్లోనే నర్సరీలు ఏర్పాటు ఊపందుకుంటోంది.

కొన్ని నర్సరీల్లో నాణ్యతపై సందేహాలు...

గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో ఉన్న నర్సరీలపై ఆధారపడేవారు. దీన్ని ఆసరా చేసుకున్న అక్కడి నర్సరీల నిర్వాహకులు మోసాలకు తెగించారు. డిమాండ్ ఉన్న మిర్చి విత్తనాలను అధిక ధరకైనా కొని అక్కడి నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం రైతులు ఇచ్చేవారు. ఒకప్పుడు రెడ్‌హార్ట్, ఇప్పుడు సెమినిస్ ఎస్‌వీహెచ్‌ఏ 2222 తేజా రకం మిర్చి విత్తనాలను ఎక్కువగా ఇస్తున్నారు. ఇలా నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం విత్తనాలు రైతు ఇస్తే 60 పైసల చొప్పున, నర్సరీల నిర్వాహకులే మొక్కలు పెంచి ఇస్తే ఒక్కోదానికి రూ.1.25 నుంచి సీజన్‌ను బట్టి రూ.8కి పైగా ధరకు విక్రయిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన విత్తన రకం మొక్కలు కాకుండా ఇతర రకాలను అంటగట్టి నర్సరీల నిర్వాహకులు బురిడీ కొట్టిస్తున్నట్లు రైతులు పసిగట్టారు. ఈక్రమంలోనే స్థానికంగా నర్సరీలు ఏర్పాటు ఊపందుకుంది. ఇలా ఖమ్మం జిల్లాలో 200కు పైన, భద్రాద్రిలో 100కు పైన, వరంగల్, సూర్యాపేట, వరంగల్ రూరల్, ములుగు జిల్లాల్లో 10 నుంచి 20కి పైగా నర్సరీలు ఏర్పాటయ్యాయి. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 600కు పైగా నర్సరీలలో మొక్కలు పెంచుతున్నారు. అయితే ఏ మోసాలతో ఇబ్బంది పడి స్థానిక నర్సరీలను నమ్ముకున్నారో అదే వ్యవహారం ఇక్కడ కూడా కొన్ని నర్సరీల్లో మొదలైనట్లు రైతులు ఆరోపిస్తున్నారు. విత్తనాలు, మొక్కలు, ట్రేలు మారుస్తుండటంతో కొన్ని నర్సరీలపై సందేహాలు వస్తున్నాయి.

కల్తీ చేస్తే నర్సరీ చట్టం 2017 ప్రకారం పీడీ యాక్టు...

నర్సరీ చట్టం 2017 ప్రకారం కల్తీనారు విక్రయాలపై చర్యలు తీసుకోవచ్చు. నిబంధనలు పాటించని నర్సరీ నిర్వాహకులకు రూ.50వేల జరిమానా లేదా ఏడాది జైలు శిక్ష లేదా రెండూ విధించవచ్చు. రైతు రిజిస్టర్ నర్సరీ నుంచే నారు తీసుకోవాలి. బిల్లు జాగ్రత్త పరుచుకోవాలి. నర్సరీదారులు విత్తనం ఎక్కడి నుంచి సేకరించారు, బిల్లు వివరాలు, లాట్ నంబర్, విత్తనం తయారు చేసిన తేదీ, నారు మొక్కలు అమ్మిన తేదీ, నర్సరీ ప్రధాన ద్వారం వద్ద బోర్డుపై అక్కడ లభించే నారు మొక్కల సంఖ్య, ధరల పట్టిక, నారు పెంపకానికి సరైన భూమి ఎంచుకోవడం, పిల్ల, తల్లి మొక్కల బ్లాక్‌లను వేరుగా ఉంచడం, మొలకలు, నర్సరీ బెడ్ల తయారీ, షేడ్ నెట్ హౌస్, నెట్ హౌస్, పాలీ టన్నెల్, మిస్టు చాంబర్ తదితర మౌలిక వసతులు నర్సరీల్లో కచ్చితంగా ఉండాలి. మొక్కల ఉత్పత్తికి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఏడాదికోసారి ఉద్యాన అధికారులు నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి. ఎలాంటి లోపాలున్నా సంబంధిత నర్సరీలపై చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉంటుంది.

నర్సరీని నమ్మలేక సొంతంగా నారు పోశా...

తూము సత్యనారాయణ, రైతు, చిమ్మపూడి, ఖమ్మం

కిందటేడాది రెడ్‌హార్ట్ విత్తనాలు పది గ్రాముల ప్యాకెట్ రూ.750 చొప్పున కొనుగోలు చేసి కృష్ణాజిల్లా మక్కపేట నర్సరీలో ఇచ్చా. నా ముందే ట్రేలో ఆ విత్తనాలు వేశారు. దానికి సంబంధించిన స్లిప్ కూడా ఇచ్చారు. తీరా నేను మొక్కలు తెచ్చే సమయానికి వెళ్తే మొక్కల్లో నాణ్యతపై అనుమానం కలిగింది. పంట దిగుబడి కూడా తగ్గింది. అస్సలు విషయమేమంటే నేనిచ్చిన విత్తన రకాలనే నర్సరీల నిర్వాహకులు కేజీల చొప్పున సగం ధరకే కొనుగోలు చేశారు. ఆ విత్తనాల మొక్కలనే నాకు ఇచ్చినట్టు అర్థమైంది. చేసేది లేక గతేడాది, ఈ ఏడాది నేనే సొంతంగా నారు పోసుకున్నా.

నాసిరకం మొక్కలిస్తే చర్యలు తప్పవు...

బీవీ రమణ, జిల్లా ఉద్యానశాఖ అధికారి, ఖమ్మం

రైతులు ఇచ్చిన విత్తన రకాలు కాకుండా మార్చి ఇస్తే చర్యలు తప్పవు. నర్సరీ నిర్వాహకులు అధిక ధరలకు మొక్కలు అమ్మినా...నాసిరకం మొక్కలు ఇచ్చినా చ3ర్యలు తప్పవు.

నేరుగా వరి విత్తే పద్ధతిని అవలంబిద్దాం - సాగు ఖర్చును తగ్గించుకుందాం

- వైరా కృషి విజ్ఞానకేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్. కె.రవి కుమార్



నవతెలంగాణ-వైరాటౌన్

ఖమ్మం జిల్లాలో వరి ముఖ్యమైన ఆహార పంట. ఇటీవల కాలంలో రుతుపవనాలు ఆలస్యంగా రావడం చేత వర్షాలు సకాలంలో కురవక, నీటి లభ్యత లేక నారు ముదిరిపోవడం, నాట్లు ఆలస్యం అవుతున్నాయి. దీంతోపాటుగా తరువాత రబీ పంట సాగు కూడా ఆలస్యం అవుతుంది. దీంతో దిగుబడులు తగ్గిపోతున్నాయి. దీనికి తోడు కూలీల కొరత, కూలీల ఖర్చు పెరగటం, వీటన్నింటి వలన పెట్టుబడులు గణనీయంగా పెరిగి చిన్న, సన్నకారు రైతులు పాలిట పెను సమస్యగా మారాయి. ఈ నేపథ్యంలో వరి నాట్లు వేసి పండించే సాంప్రదాయ పద్ధతి కన్నా నేరుగా వారి విత్తే పద్ధతిలో సాగు చేయడం వలన పంట కాలాన్ని కోల్పోకుండా సకాలంలో వరి పంటను సాగు చేసుకుని తదనంతరం వేసే రెండవ పంట నుండి కూడా మంచి దిగుబడి సాధించవచ్చును. దీంతోపాటుగా సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర ఆదాయాన్ని గడించవచ్చును.

నేరుగా వరి విత్తే పద్ధతులు :-

1. మెట్ట-మాగాణి వరి సాగు విధానం.
2. దమ్ము చేసిన పొలంలో నేరుగా వరి విత్తే పద్ధతుల్లో వరిసాగు విధానం.

ఎ) వెదజల్లే పద్ధతిలో వరి సాగు విధానం.
బి) డ్రమ్ సీడర్తో వరి సాగు విధానం.

1) మెట్ట - మాగాణి పద్ధతిలో వరి సాగు విధానం:- మెట్ట-మాగాణి వరిని ముఖ్యంగా మాగాణి భూముల్లో సాధారణ పద్ధతిలో సాగు చేయటానికి నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో, నీటి వనరుల్లో ఆలస్యంగా నీరు చేరే పరిస్థితుల్లో ముఖ్యంగా చెరువుల క్రింద సాగు చేసే పరిస్థితుల్లో అనుకూలంగా వుంటుంది.

భూమి తయారీ :- తొలకరి వర్షాలను సద్వినియోగం చేసుకొని పలుమార్లు భూమిని దున్ని మెత్తని దుక్కి చేసినట్లయితే కలుపు సమస్యను కొంతవరకు అధిగమించవచ్చు. వీలైనంతవరకు నేల సమతులంగా ఉండేటట్లు చూసుకోవాలి.

నేరుగా విత్తుట : - విత్తన రకాన్ని బట్టి 14-16 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనాన్ని నేరుగా చదును చేసిన పొలంలో వెదజల్లడం ద్వారా గాని, 30 సెం.మీ. దూరంలో నాగటి సాలు వెనుక గాని, గొర్రుతో గాని, ట్రాక్టరుతో నడిచే ఎరువులు, విత్తనాన్ని ఒకేసారి వేసే గొర్రుతో (ఫెర్టి కమ్ సీడ్ డ్రిల్) గాని వేసుకోవచ్చు. విత్తనాన్ని ఎక్కువ లోతులో వేసినట్లయితే మొలక శాతం దెబ్బతినే అవకాశం వుంటుంది. కనుక పై పొరల్లో పడేటట్లుగా సుమారు 2.5 నుండి 5 సెం.మీ. లోతులో వేసుకోవాలి.

కలుపు యాజమాన్యం :- ఈ పద్ధతిలో పంట మొదటి 30-45 రోజుల వరకు నీరు నిల్వగట్టడం ఉండదు కాబట్టి కలుపు సమస్య ఎక్కువగా వుంటుంది. కలుపు నివారణకు ఒక ఎకరానికి 1 లీటరు పెండిమిథాలిన్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 48 గంటల లోపు తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. విత్తిన 15-20 రోజులకు కలుపు ఉధతిని బట్టి బిస్ ఫైరీబాక్ సోడియం మందును 100-120 మి.లీ. పిచికారి చేయాలి.

మెట్ట-మాగాణి పద్ధతిలో వరి సాగు చేయుట వలన లాభాలు :-

1. తొలకరి వర్షాలను సద్వినియోగం చేసుకోవచ్చు.
2. నారుమడి, నాట్లకు అయ్యే ఖర్చు పూర్తిగా తగ్గుతుంది.
3. చెరువుల క్రింద, కాలువల క్రింద సాగు చేసే పరిస్థితుల్లో నాట్లు ఆలస్యం కాకుండా సకాలంలో పంటను సాగు చేయవచ్చును.
4. పంట వారం నుండి 10 రోజులు ముందుగా కోతకు వస్తుంది.
5. నీటిని 20-30 శాతం ఆదా చేసుకోవచ్చు.
6. రబీ పంట సాగు చేయు ప్రాంతాలలో పంట ఆలస్యం కావడం నివారించవచ్చు.

2) దమ్ములో నేరుగా వరి విత్తే పద్ధతుల్లో వరిసాగు :-

1) వెదజల్లే పద్ధతిలో వరి సాగు.
2) డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు.

విత్తన మోతాదు :- రకాన్ని బట్టి ఎకరాకు 8-12 కిలోలు అవసరమవుతాయి



విత్తనాన్ని మండె కట్టడం:- విత్తనాలను 24 గంటలు నానబెట్టి నానిన విత్తనాలను గోనె సంచిలో వేసి కాని, గోనెసంచి కప్పిగాని 24 గంటలపాటు వుంచాలి. 24 గంటల తర్వాత విత్తనాలు ముక్కు పగిలి తెల్లగా మోను వస్తుంది. రబీ పంట కాలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటే విత్తనాలను నానబెట్టిన తర్వాత చలిని బట్టి 24-36 గంటలు మండె కట్టాలి. డ్రమ్ సీడర్ పద్ధతిలో గింజలను ముక్కు పగిలి తెల్లపూస వస్తే సరిపోతుంది. మొలక పొడుగ్గా వస్తే డ్రమ్ సీడర్ నుంచి విత్తనాలు రాలవు కావున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

విత్తే పద్ధతి :- వెదజల్లే పద్ధతిలో దమ్ముచేసి చదును చేసిన పొలంలో మండె కట్టిన విత్తనాన్ని పొలమంతా సమంగా పలుచటి నీటి పొర ఉంచి వెద జల్లాలి. పొలంలో ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటలు తీసిన తర్వాత విత్తనాలను చల్లుకున్నట్లయితే మొక్కల సాంద్రత సమంగా ఉండేందుకు వీలుంటుంది.


కలుపు యాజమాన్యం :- నేరుగా గింజలను విత్తడం వలన కలుపు మొక్కలు కూడ వరి గింజలతో పాటే మొలకెత్తుతాయి. అందువల్ల ఈ పద్ధతిలో కలుపు మందును ఖచ్చితంగా వాడాలి. డ్రమ్ సీడర్ లాగిన, వరి వెదజల్లిన 3 లేదా 4 రోజులలోపు 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ కలుపు మందును ఒక ఎకరం పొలంలో పిచికారీ చేయాలి.

Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 17 బుధవారం, జూలై 2024

రెండు గ్రామాల దాహార్తిని తీర్చుతున్న పాలడుగు మంచినీటి పథకం

- ప్రారంభించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- సొంత ఖర్చుతో నిర్మించిన వనమా చిన్న సత్యనారాయణ
- ప్రయాణికులు, డ్రైవర్లకు ఉచితంగా మంచినీరు





నవతెలంగాణ-వైరాటౌన్

ఖమ్మం జిల్లా వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, వైరా సొసైటీ డైరెక్టర్ కామ్రేడ్ వనమా చిన్న సత్యనారాయణ ఎర్రజెండా సైనికునిగా గ్రామ అభివృద్ధి కొరకు, పేదల సంక్షేమం కోసం నిరంతరం తపిస్తూ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వనమా చిన్న సత్యనారాయణ 20 సంవత్సరములు మచ్చలేని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘంలో వివిధ హోదాలలో పనిచేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించారు. ఉద్యోగ విరమణ అనంతరం 2001లో సిపిఎం సభ్యత్వం తీసుకుని నాటి నుండి నేటి వరకు నికరమైన కమ్యూనిస్టుగా ప్రజా పోరాటాలలో చురుకుగా పాల్గొంటున్నారు. అధికారం, పదవులు కోసం రాజకీయాలు చేస్తున్న నేటి తరుణంలో సమాజానికి ఉపయోగపడేలా నలుగురికీ సహాయం చేయాలనే ధృడ సంకల్పంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు.



పాలడుగు మంచినీటి పథకాన్ని ప్రారంభించిన తమ్మినేని వీరభద్రం పాలడుగు, సీతానగరం రెండు గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చుతున్న పాలడుగు మంచినీటి పథకాన్ని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం జూన్ 13, 2022న ప్రారంభించారు. ఇతర గ్రామాల్లో 20 లీటర్ల నీటిని 15 రూపాయలకు అమ్ముతుంటే పాలడుగు మంచినీటి పథకం ద్వారా 5 రూపాయలకే 20 లీటర్ల స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తున్నారు. పేద ప్రజలు, హరిజనులు, గిరిజనులకు 4 రూపాయలకే 20 లీటర్ల తాగునీటిని అందిస్తున్నారు.

సొంత స్థలంలో సొంత ఖర్చుతో వాటర్ ప్లాంట్ నిర్మాణం

పాలడుగు గ్రామంలోని ప్రజలు తాగునీరు కోసం అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో కీ.శే వనమా వెంకట నరసయ్య, తిరుపతమ్మ, వారి ముని మనువడు డాక్టర్ వెంకట వంశీకృష్ణ జ్ఞాపకార్థం వనమా చిన్న సత్యనారాయణ - సరస్వతి దంపతులు, వారి కుమారులు వనమా శ్రీనివాసరావు - కృష్ణవేణి, వనమా రమేష్ బాబు - శకుంతల పాలడుగు మంచినీటి పథకాన్ని సొంత స్థలంలో 10 లక్షల రూపాయల సొంత ఖర్చుతో నిర్మించారు.

ప్రయాణికులు, డ్రైవర్లకు ఉచితంగా మంచినీరు

ఈ వాటర్ ప్లాంట్ మధిర, బోనకల్ రోడ్డు పక్కన అందరికీ అందుబాటులో ఉన్నది. ప్రయాణికులు, ఆటో, ట్రాక్టర్, లారీ డ్రైవర్లకు ఉచితంగా మంచినీరు అందిస్తున్నారు. గ్రామస్తులు సైకిల్స్, టూ వీలర్స్‌పై వచ్చి నీటిని తీసుకొని వెళ్తారు. ఈ భూగర్భ జలాలను పరీక్షించిన వారు ఇంత మంచి నీరు చుట్టూ ప్రక్కల గ్రామాల్లో ఎక్కడా లేదని కితాబు ఇచ్చారు. ప్రయాణికులకు బస్ స్టాండ్, పులి గుట్ట యాత్రికులకు వంట షెడ్డు నిర్మాణం కూడా చేపట్టారు.

ప్రజలకు కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో దోపిడీ, అణిచివేత, దౌర్జన్యాలు లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ సైనికుడిలా రాజకీయాలలో స్వచ్ఛత మిగిలే ఉందన్న విశ్వాసాన్ని ప్రజలకు కల్పిస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి వనమా చిన్న సత్యనారాయణ అంకిత భావంతో చేస్తున్న కృషి పలువురికి ఆదర్శం.

వెదజల్లే పద్ధతిపై రైతులు దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-కల్లూరు

రోజురోజుకి వ్యవసాయం పెట్టుబడులు పెరుగుతుండటంతో నూతన యాజమాన్యం పద్ధతితో సాగుచేస్తేనే రైతుకు గిట్టుబాటు కలిగి రైతు ఆర్థికంగా నిలదొక్కుంటారని వ్యవసాయ అధికారి యం రూప అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం సందర్భంగా నవతెలంగాణతో ఆమె మాట్లాడుతూ పెట్టుబడులు తగ్గించుకోడానికి అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. వేసవికాలంలో లోతు దుక్కులు దున్నడం వల్ల భూమిలో ఉన్న పురుగులు చీడపీడలు బయటకు వచ్చి పురుగు మందులు వాడకం కూడా తగ్గుతుందన్నారు. అంతేకాక పంట కూడా చిడపీడలు లేకుండా ఏపుగా పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులు యాజమన్య పద్ధతులు పాటించి పెట్టుబడిలు తగ్గించుకోవాలని కోరారు.

లైసెన్సు ఉన్న డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చెయ్యాలని, తప్పనిసరిగా లాట్ నెంబరు వేసిన బిల్లుపైన డీలర్ సంతకం ఉండాలన్నారు. బిల్లును పంటకాలం ముగిసేవరకు దాచిపెట్టాలని కోరారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న రైతు వేదిక వద్ద ఉన్న ఎఈఒల దృష్టికి తీసుకొని రావాలని ఎఈఒ తమ దృష్టికి తీసుకోస్తే వెంటనే పరిశీలించి పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు.

వరి పంట వెదచల్లె పద్ధతి ద్వారా దిగుబడి బాగా ఉండటంతో ఈ ఖరీఫ్‌లో ఎక్కువ మంది రైతులు సాగు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల కూలీల కొరత తీరటంతో పాటు ఎకరానికి 6 నుండి 8 వేల వరకు పెట్టుబడి తగ్గుతుందని రైతులు ఆవైపు దృష్టి సారించాలని కోరారు.

అప్పారావు పేట పరిశ్రమకు ఆయిల్ ఫాం గెలలు



నవతెలంగాణ-అశ్వారావుపేట

ఆయిల్ఫెడ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయిల్ ఫాం పరిశ్రమను బుధవారం నుండి తెరవనున్నట్టు పరిశ్రమ మేనేజర్ ఎం.నాగబాబు తెలిపారు. ఈ ఏడాది అననుకూల వాతావరణ పరిస్థితుల్లో గెలలు దిగుబడి తక్కువ రావడంతో ఈ పరిశ్రమను మే 1న నిలుపుదల చేసారు. నాటి నుండి ఈ ప్రాంతం రైతులు గెలలను దమ్మపేట మండలం అప్పారావు పేట పరిశ్రమకు తరలిస్తున్నారు. గెలలు దిగుబడి సీజన్ జులై ఒకటి నుండి ప్రారంభం కావడంతో పాటు వర్షాలు సైతం అడపా దడపా పడుతుండటంతో గెలలు శీఘ్రగతిన ఫలదీకరణం చెందే నేపథ్యంలో ఈ నెల 10 నుండి పరిశ్రమలో గెలలు క్రసింగ్ ప్రారంభిస్తామని, ఈ ప్రాంతం రైతులు ఇంకా నుండి ఈ పరిశ్రమకే గెలలు తరలించాలని విజ్ఞప్తి చేసారు.

రైతును మోడీ మోసం




- కనీస మద్దతు ధర ఇవ్వకుండా ఇబ్బందులు
- సాగుదారులందరికీ రైతుభరోసా వర్తింపజేయాలి
- తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, రాంబాబు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ) ఇవ్వకుండా రైతులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిలువునా మోసం చేస్తున్నారని తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బంతు రాంబాబు ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి 400 మందికి పైగా రైతులను బీజేపీ పొట్టన పెట్టుకుందన్నారు. 'నవతెలంగాణ' అగ్రి కల్చర్ స్పెషల్ నేపథ్యంలో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు వారి మాటల్లోనే...

రైతుభరోసా బదులు పంటలకు బోనస్ ఇవ్వాలి..

రైతుభరోసాకు బదులు పంటలకు బోనస్ ఇవ్వాలి. ఎన్ని ఎకరాలు సాగు చేస్తే అంతమొత్తం భూమికి పట్టేదారా? కౌలుదారా? అనే నిమిత్తం లేకుండా ఇవ్వాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో పట్టాలు లేవనే కారణంతో అనేక మంది రైతులకు పెట్టుబడి సహాయం చేయట్లేదు. 5వేల ఎకరాలకు పైగా ఉన్న జంగ్ సిపాయి భూములకు పట్టాలు లేవనే కారణంతో రైతుభరోసా ఇవ్వడం లేదు. సాగుదారులకు ఇచ్చేలా రైతుభరోసా మార్గదర్శకాలను రూపొందిస్తే అటువంటి వారందరికీ న్యాయం జరుగుతుంది.

కౌలుదారి చట్టాన్ని పునరుద్ధరించాలి...

కౌలురైతులకు 2011 కౌలుదారి విధానం ప్రకారం రైతుభరోసా వర్తింపజేయాలి. పట్టేదారు 11 నెలల పాటు అగ్రిమెంట్ చేసి ఇచ్చిన పత్రం ఆధారంగా పెట్టుబడి సహాయం చేయాలి. ఉత్పత్తిదారులుగా, రైతులకు కౌలుదారులను గుర్తించాలి. 2011 చట్టాన్ని పునరుద్ధరింపజేయాలి. గత ప్రభుత్వం మాదిరి ఈ ప్రభుత్వం వ్యవహరించకుండా కౌలుదారులకు న్యాయం చేయాలి. కౌలుదారులకు ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కూడా వర్తించకుండా పోయింది.

కనీస మద్దతు ధరపై గ్యారెంటీ చట్టాలు చేయాలి...

దేశవ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరపై పార్లమెంట్‌లో గ్యారెంటీ చట్టాలు చేయాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అనేక రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చింది. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది. రైతులు చేసిన పోరాటానికి ప్రధాని మోడీ దిగొచ్చి రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ పోరాటంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రధాని అమలు చేయాలి. రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పీ సరిగా లేదు. ప్రకటించిన ధరలను తక్షణం సవరించాలి. గత ఏడాది నిర్ణయించిన మద్దతు ధరపై కేవలం ఐదుశాతం మాత్రమే పెంచారు. కానీ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు 25శాతం పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి.

ధరణి సమస్యలు...రుణమాఫీ కటాఫ్ తేదీని సవరించాలి...

ధరణి భూసమస్యలను పరిష్కరించాలి. పెండింగ్‌లో ఉన్న ధరణి భూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి. భూ తగదాలు తలెత్తకుండా వెంటనే సమస్యలు పరిష్కరిస్తే చింతకాని మండల రైతు ప్రభాకర్ ఆత్మహత్యలాంటి ఉదంతాలు చోటు చేసుకునే అవకాశం ఉండదు. ధరణి భూ సమస్యల పరిష్కారం నత్తనడకన సాగుతోంది. ఇంకా అనేక మంది రైతుల సమస్యలు అలాగే ఉన్నాయి. తహశీల్దార్లు, ఆర్డీవో, కలెక్టరేట్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంది. స్టేటస్ చూసుకోవడం తెలియట్లేదు...తదనుగుణంగా ఫైల్ ప్రాసెసింగ్ ఉండట్లేదు. ఇక రుణమాఫీ విషయంలో 2018 డిసెంబర్ 12కు ముందు పెట్టిన కటాఫ్ తేదీని ఎత్తివేయాలి. 2023 డిసెంబర్ 9కి ముందున్న రూ.2 లక్షల లోపు అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలి. లేనిపక్షంలో రైతాంగం పక్షాన ఆందోళనలు నిర్వహిస్తాం.

శ్రీ సాయికిరణ్ అగ్రీ ఇండస్ట్రీలో..

యువతకు ఉద్యోగ అవకాశాలు...



- 2004 నుండి రైతు సేవలో

నవతెలంగాణ-కూసుమంచి

మండల కేంద్రంలోని శ్రీ సాయికిరణ్ అగ్రి ఇండస్ట్రీలో యువతకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువత ఈ అవకాశాన్ని అందుపుచ్చుకోవాలని శ్రీ సాయికిరణ్ అగ్రి ఇండస్ట్రీ వ్యవస్థాపకులు దండ్యాల లక్ష్మణ్‌రావు నవతెలంగాణ దినపత్రికకు తెలియజేశారు. ముఖ్యంగా ఐటీఐ చదివిన విద్యార్థులు, యువకులు ఇండస్ట్రీలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు అని తెలిపారు. ఐటీఐ పూర్తి చేసిన యువకులు ఇక్కడ మా ఇండస్ట్రీలో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం అప్రెంటిస్ సర్టిఫికెట్ పొందవచ్చునని, అనంతరం ఇక్కడే ఉద్యోగ అవకాశం కూడా పొందవచ్చునని తెలిపారు. 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన యువకులకు కూడా మా ఇండస్ట్రీలో వారి వారి సామర్థ్యాన్ని బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఈ అవకాశాన్ని యువకులు ఉపయోగించుకోవాలని కోరారు.

యువకులు ఉద్యోగాలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులను నింపేందుకే ఈ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.

ఇండస్ట్రీలో ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం ఉంటుందని, ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, కొత్త టెక్నాలజీని ఉపయోగించుకొని కొత్త పరికరాలు తయారీలో నైపుణ్య శిక్షణను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

2004 నుండి రైతు సేవలో...



శ్రీ సాయికిరణ్ అగ్రీ ఇండస్ట్రీలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే రైతు సేవలో దండ్యాల లక్ష్మణరావు రైతులకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. రైతులకు సేవ చేయాలని ఆలోచనతో శ్రమశక్తిని జోడించి రైతుల సేవలో నిమగ్నమైన దండ్యాల లక్ష్మణరావు మండల కేంద్రంలో 2004 సంవత్సరంలో శ్రీ సాయికిరణ్ అగ్రి ఇండస్ట్రీ స్థాపించారు. నేడు తెలంగాణ రాష్ట్రంతో పాటు 9 తొమ్మిది రాష్ట్రాలకు (తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు,) రాష్ట్రాలకు కూసుమంచి నుండే ఈ తొమ్మిది రాష్ట్రాలకు అధునాతన వ్యవసాయ పరికరాలు, యంత్రాలు తయారుచేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. దీంతో ఆయా రాష్ట్రాల రైతులకు వ్యవసాయం సులభతరం అయింది.

రైతులు తమ శ్రమశక్తిని తగ్గించుకొని అధునాతన యంత్రాలతో వ్యవసాయం సులువు తరువై ,లాభసాటిగా వ్యవసాయం మారిందని రైతులు తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. రైతులకు వ్యవసాయం సులభతరం చేసినందుకుగాను

శ్రీ సాయికిరణ్ అగ్రీ ఇండస్ట్రీ అధినేత దండ్యాల లక్ష్మణరావుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులను కూడా అందజేసింది. శ్రీ సాయికిరణ్ అగ్రి ఇండస్ట్రీ నుంచి ఎన్నో అధునాతన ట్రాక్టర్లను, వాటి అనుబంధ వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలను తయారుచేసి, వ్యవసాయ రంగంలో ఓ నూతన అధ్యాయానికి నాంది పలికారు. ఈ ఇండస్ట్రీ తెలంగాణ రాష్ట్రం తో పాటు చుట్టుపక్కల రాష్ట్రాల్లో కూడా రైతులకు గుర్తుండిపోతుందంటే అతిశయోక్తి కాదు. అలాగే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇండస్ట్రీ నుంచి అతి తక్కువ ధరలోనే వ్యవసాయ ట్రాక్టర్ అనుబంధ పరికరాలను తయారుచేస్తూ రైతులందరికీ అందిస్తున్నారు. 2004 -2024 వ్యవసాయ రంగంలో వచ్చే నూతన పద్ధతులు (మార్పులకు) అనుగుణంగా యంత్రాలను కూడా మార్పులు తెచ్చి, రైతులకు అందుబాటులో వ్యవసాయ పరికరాలను తయారు చేసి మన రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాలకు కూసుమంచి కేంద్రంగా ఎగుమతులు చేస్తున్నారు. ఇది మన మండలానికి గర్వకారణం అని పలువులు రైతులు, మేధావులు చర్చించుకుంటున్నారు.

సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుదాం

- ఆధునిక వ్యవసాయంతో అధిక ఫల సాయం
- సహాయ వ్యవసాయ సంచాలకులు తాతారావు

నవతెలంగాణ-మణుగూరు



రైతులు సేంద్రియ ఎరువులను వాడకాన్ని పెంచాలని, రసాయనక ఎరువులు తగ్గించాలని పినపాక డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.తాతారావు అన్నారు. రైతులు నాటు పద్ధతికి వెళ్లకుండా నేరుగా విత్తనాలు వెదచల్లడం ద్వారా ఎక్కువ ఉత్పత్తి తక్కువ ఖర్చు వస్తుందన్నారు. (ఖరేదా) ద్వారా భూమికి బలం చేయకూడదని రైతులకు సహాయ పడుతుందన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో నవతెలంగాణ ద్వారా రైతులకు అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. నాటు పద్ధతికి వెళ్లకుండా కరేద లాభదాయకమైందన్నారు. ప్రకృతి వ్యవసాయం మేలు అన్నారు. సేంద్రీయ వ్యవసాయం ఘన జీవ అమృతం, ద్రవ జీవామృతం తప్పనిసరిగా చేయాలన్నారు. మూడు అడుగుల లోతున ఉండే మట్టిని బయటికి తీసి వ్యవసాయం చేయడం రైతుకు లావుదాయకమన్నారు. భాస్వరం పోషకాన్ని కలిగించే బ్యాక్టీరియా దాన్నే జీవన ఎరువు తప్పనిసరిగా వాడండి అని రైతులకు సూచించారు. తద్వారా డీపీఏ సింగిల్ సూపర్ ఫాస్ట్‌ను తగ్గించుకోవచ్చు అన్నారు. పామాయిల్ పంటను, పత్తి సాగు విరివిగా చేయాలన్నారు. ప్రతి రైతు బిందు సేద్యం ద్వారా వ్యవసాయం చేయడం మంచిదని సూచించారు.

అనునిత్యం రైతుకు అందుబాటులో...

- ఆదర్శవ్యవసాయంలో అగ్రగామిగా ఉన్నాం
- జిల్లాలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఎకరాల్లో పంటలు
- పచ్చిరొట్ట వినియోగంలో మనమే నెం.1
- వేదజల్లే వరి పద్ధతుల్లోనూ ముందే..
- ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



అనునిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ఆధునిక పద్ధతుల్లో ఆదర్శవ్యవసాయం చేసేలా వ్యవసాయాధికారులు ప్రోత్సహిస్తున్నారని ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం. విజయనిర్మల స్పష్టం చేశారు. జిల్లాలో 129 రైతు వేదికలు, అంతే మొత్తం క్లస్టర్ల ద్వారా వ్యవసాయ అధికారులు రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు చెప్పారు. 'నవతెలంగాణ' వ్యవసాయ ప్రత్యేక సంచికకు ఆమె ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు విజయనిర్మల మాటల్లోనే...

విత్తన, ఎరువులకు కొరత లేదు...

జిల్లాలో విత్తన, ఎరువులకు కొదవలేదు. డిమాండ్ ఉన్న పత్తి, మిర్చి విత్తనాలను సైతం అదనంగా తెప్పించాం. నకిలీలకు తావు లేకుండా పలుమార్లు విత్తన దుకాణాలను తనిఖీ చేశాం. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ ఏడాది విత్తన దుకాణాలను పలుమార్లు సందర్శించాం. జిల్లా కలెక్టర్లు సైతం రెండు, మూడు పర్యాయాలు తనిఖీలు చేయడం గమనార్హం. మొత్తం 857 విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాల ద్వారా రైతులు కొనుగోళ్లు జరుపుతున్నారు. ఓ 140 మంది దాకా పూర్తిస్థాయి వ్యాపారంలో లేకపోగా మిగిలిన వారంతా దుకాణాలు నిర్వహిస్తూనే ఉన్నారు. జిల్లాలో 5.60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతుండగా మొత్తానికి సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది నకిలీ విత్తనాల ఊసే లేదు.

పచ్చిరొట్ట...'నేరుగా వరి'లో మనమే నెం.1

పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, నేరుగా వరి విత్తన నాట్టలో మనమే రాష్ట్రంలో నెం.1 స్థానంలో ఉన్నాం. జిల్లాలో 17వేల క్వింటాళ్ల జీలుగు, పిల్లిపెసర తదితర పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు సమకూర్చాం. 50వేల ఎకరాల్లో వీటిని వేశారు. రైతుభరోసాపై 16 చోట్ల వీసీలు నిర్వహించాం. 19,160 ఎకరాల్లో నేరుగా వరి విత్తనాలు రైతులు నాటేలా ప్రోత్సహించాం.

ఎప్పటికప్పుడు సలహాలు..సూచనలు...

రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు- సూచనలు ఇస్తున్నాం. యూరియా ఎరువు ఎక్కువగా వినియోగించొద్దని, మోతాదుకు మించి ఎరువుల వినియోగం మంచిది కాదని అవగాహన కల్పిస్తున్నాం. భాస్వరం ఎరువు అధికంగా వేస్తే జింక్ లోపం తలెత్తి నేలలు నిస్సారవంతంగా తయారవుతాయని సూచించాం. పత్తిలో పురుగుమందుల వినియోగం, పొటాష్ ఎరువు వాడకం, సమయంతో పాటు కూలీల వినియోగం తక్కువగా ఉండేలా మెలకువలు అలవడేలా చెబుతున్నాం.

జిల్లాలో అధిక విస్తీర్ణంలో వేసిన పత్తిలో...

జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు వేసిన పంటల్లో పత్తి అధికంగా ఉంది. ఈ పంటను ఇప్పటికే సుమారు రెండు లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. విత్తిన 20-25 రోజుల దశలో అంతరకృషి సాధ్యం కాని పక్షంలో ఎకరాకు 400 మి.లీ క్విజలోఫాస్ ఇథైల్ లేదా 250 .మి.లీ ప్రొపా క్విజోఫాస్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసి కలుపును నివారించవచ్చు.

పత్తిలో ఎరువుల యాజమాన్యం...

పత్తిని ఆశించే వివిధ రకాల ఎరువులు, వేరుకుళ్ల నివారణకు ఎకరానికి 200 కిలోల వేపపిండిని ప్రతీ రెండు, మూడు సంవత్సరాలకోసారి భూమిలో వేయాలి. బీటీ హైబ్రిడ్‌లకు ఎకరానికి 24 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాష్ నిచ్చే ఎరువు వాడాలి. సూటి ఎరువైతే సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో ఎకరానికి 150 కిలోలు, కాంప్లెక్స్ ఎరువైతే డీఏపీ రూపంలో ఎకరానికి 50 కిలోలు విత్తినప్పుడు లేదా విత్తిన 15 రోజుల లోపు ఒకేసారి వాడాలి. బీటీ పత్తికి సిఫారసు చేసిన నత్రజని, పొటాష్ ఎరువును నాలుగు సమభాగాలుగా విత్తిన 20, 40, 60, 80 రోజులలో ఒక ఎకరానికి ప్రతీసారి 25 కిలోల యూరియా, 10 కిలోల ఎంవోపీలను మొక్కలకు 7-10 సెం.మీ దూరంలో వేయాలి. ఇలాంటివెన్నో సూచనలు రైతులకు అందిస్తూ పంట దిగుబడుల పెంపుదలకు కృషి చేస్తున్నాం.

మిర్చిపై దృష్టి

- ప్రభుత్వ నియంత్రణ పెరగాలి..
- పత్తి తరహాలోనే ధరల నియంత్రణ ఉండాలి..
- శ్రీ హనుమాన్ పెస్టిసైడ్స్, సీడ్స్ అధినేత సూరపనేని బాబూరావు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



మిర్చిపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని శ్రీ హనుమాన్ పెస్టిసైడ్స్, సీడ్స్ అధినేత సూరపనేని బాబూరావు కోరారు. పత్తి తరహాలోనే మిరప విషయంలోనూ నియంత్రణ ఉండాలన్నారు. విచ్చలవిడిగా వస్తున్న బ్రాండ్లను అరికట్టాలని కోరారు. 'నవతెలంగాణ'కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మార్కెట్లోకి విచ్చల విడిగా వస్తున్న బయో ఉత్పత్తులను అరికట్టాలని కోరారు. పల్లెల్లో దుకాణాలు పెరిగిన కారణంగా చాలా మంది ఇక్కడికి వచ్చి కొనుగోళ్లు చేయట్లే దన్నారు. కాటన్ సీడ్స్ కన్నా మిరపపై ప్రభుత్వం ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. తామర నల్లి, ఇతరత్ర నల్లి వ్యాప్తి వల్ల మిర్చి రైతులు నష్టపో తున్నారని, దీనికి సరైన మందులను కనుగొ నాలని కోరారు. గతంలో 7,8 ఎకరాలు వేసిన రైతులు నల్లివ్యాప్తి కారణంగా ఇప్పుడు 2, 3 ఎకరాలకే పరిమితయ్యారన్నారు. నల్లి నియంత్రణకు ఏదైనా కొత్త కెమికల్‌ను ప్రవేశపెట్టాలని కోరారు. పత్తిలో కొన్ని రకాలకే డిమాండ్ ఉందన్నారు. సీడ్‌బిజినెస్‌లో ఆన్‌లైన్ బుకింగ్‌లు పెరగడంతో కొంత గడ్డుస్థితిని ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. 85% సీడ్ వ్యాపారాన్నే నమ్ముకున్నవాళ్ల పరిస్థితి కొంత ఇబ్బందికరంగా మారిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా విత్తన అమ్మకాల్లో సరైన పురోగతి లేదన్నారు. కొన్ని దుకాణాలను ఎత్తివేయలేక, కొనసాగించలేక కొట్టుమిట్టాడుతున్నట్లు చెప్పారు.

పత్తి తరహాలోనే నియంత్రణ ఉండాలి...

పత్తిలాగే మిర్చిలోనూ సరైన నియంత్రణ ఉండాలన్నారు. మిర్చిలో వంద కంపెనీలకు పైగా ఉన్నాయని, వీటిలో కొన్ని డిమాండ్ ఉన్న విత్తనాలు మాత్రమే ఉన్నాయన్నారు. డిమాండ్ అధికంగా ఉన్న పత్తి, మిర్చి విత్తనాలను అధికమొత్తంలో సరఫరా చేసి డిమాండ్ లేని వాటిని తగ్గిస్తే మంచిదన్నారు. చాలా మంది రైతులు గుంటూరు, కృష్ణ, నూజివీడు తదితర ప్రాంతాలకు వెళ్లి నేరుగా విత్తనాలు తెచ్చుకుంటుండటం స్థానిక వ్యాపారంపై ప్రభావం చూపుతోందన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా చర్యలు

జిల్లాలో ఐదు లక్షల 56 వేల ఎకరాల పంటల సాగు

- పత్తి, కంది సాగు పెంచేందుకు కృషి
- ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం
- 12వేల ఎకరాల్లో సాగుకు ప్రయత్నాలు
- మునగసాగుకు ఉపాధి హామీ ద్వారా రైతులను ఎంపిక
- రైతులకు ఎరువులు సిద్ధంగా ఉన్నాయి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

నవతెలంగాణ-పాల్వంచ



రైతు సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వ ఆదేశాల అనుసారం వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతుందని జిల్లాలో గతం కంటే సాగు విస్తీర్ణం పెరిగిందని ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా సబ్సిడీ ఎరువులు విత్తనాలు అందించి రైతులను రైతు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ రైతులను ప్రోత్సహిస్తుందని నీటి వనరులను పెరిగాయని సాగి విస్తీర్ణం పెరిగిందని ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన పంటలు సాగు వెంచర్ అని రైతులను ప్రోత్సహిస్తున్నట్టు జిల్లాలో ఆయిల్ ఫామ్, మునగ సాగు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని రైతులకు ఎరువుల గుర్తు లేకుండా చర్య చేపడుతున్నట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు నవతెలంగాణ తెలిపారు.

జిల్లాలో ఐదు లక్షల 56 వేల ఎకరాల విషయంలో పంట సాగు చేయబడుతుందని వీటిలో అత్యధికంగా పత్తి రెండు లక్షల 20 వేలు ఎకరాలు, వరి లక్ష 60 వేలు ఎకరాలు, ఆయిల్ ఫామ్ 65 వేలు ఎకరాలు, మొక్కజొన్న 60 వేలు, మిర్చి 32 వేలు, పెసర, కంది 10 వేలు ఎకరాలు, ఈ విధంగా 2024-25 కు సాగుకు అంచనా వేయడం జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు వర్షపాతం జూన్ నెలలో 164 మిల్లీమీటర్లు పడాల్సి ఉండగా 227 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని చెప్పారు. జులైలో 20041 గాను 50 మిల్లీమీటర్లు మంచి వర్షపాతం కురిసిందని చెప్పారు. ఇవన్నీ కూడా పత్తి, మొక్కజొన్న, పెసర, కంది వేసుకోవడానికి అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. రైతు సోదరులు అందరూ వర్షం ఆధారంగానే పంటలు జులై 15 వరకు కూడా వేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా వరి తాలిపేరు ప్రాజెక్టు కింద గాని చెరువుల కింద బోర్వెల్స్ కింద వేసేవారు ఆగస్టు 15 వరకు వేసుకోవడం మంచిదని చెప్పారు. వారిలో నాటు వేసే పద్ధతి కంటే నేరుగా వెదజల్లే పద్ధతి ద్వారా వేసుకుంటే ఎకరానికి సుమారు 6000 నుంచి 7000 వరకు ఆదా చేసుకోవచ్చు అని కూలీల సమస్య ఉండదని తెలిపారు. అదే విధంగా పంట కాలం కూడా పది రోజులు ముందే వస్తుందని తెలిపారు. జిల్లాలో అధికంగా వెదజల్లే పద్ధతి వేస్తున్నారు, కాబట్టి కూలీల కొరత ఉంది కాబట్టి రైతులు అందర్నీ కూడా వెదజల్లే పద్ధతినే వేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నాటే కంటే వెదజల్లే పద్ధతి వేసుకుని పంట సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం విత్తనాలు వేసిన వారు పత్తి 5 లక్షల 41 వేలు ప్యాకెట్లు అవసరం ఉండగా జిల్లాకు వ్యవసాయ శాఖ మంత్రి సహకారంతో ఐదు లక్షల 75 వేలు ప్యాకెట్లు వేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఇంకా 75 వేల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదే విధంగా మొక్కజొన్న, వరి విత్తనాలు కూడా రైతులకు అందుబాటులో ఉన్నాయని, కొరత లేదన్నారు. ఎరువుల విషయంలో యూరియా జూన్-జూలై-ఆగస్టు-ఫిబ్రవరి వరకు 32 వేల మెట్టు టన్నుల అవసరం ఇప్పటివరకు 28 వేల 750 ఉన్నాయని జులైలో రావాల్సి ఉందన్నారు. రేకు ద్వారా వస్తుందని ఎరువులు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మునగ సాగును ప్రోత్సహించుకొని ఆదేశించారని, మండలానికి గ్రామానికి ఉపాధి హామీ పథకం ద్వారా రైతులను ఎంపిక చేసి సాగు చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సహించాలని ఇప్పటికే మన జిల్లాలో 12 ఎకరాలు ఈ సంవత్సరానికి వెళ్ళారని టార్గెట్ ఇచ్చినట్లు తెలిపారు. అందుకని అనుగుణంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. వానా కాలంలో రైతులు క్షేత్రాల్లో చేపట్టాల్సిన సాంకేతిక ప్రదర్శనలు వారికి సమావేశ నిర్వహించి అవగాహన పెంచినట్లు చెప్పారు. ముఖ్యంగా నాలుగు సాంకేతిక అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

'నానో' ధర తక్కువ..ఫలితం ఎక్కువ



ఎరువులు, విత్తన డీలర్ల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుల్లఖండం నాగేందర్‌రావు

- నానో యూరియా, డీఏపీపై ప్రచారం బాగుండాలి
- సబ్సిడీ తగ్గించుకునే దిశగా కేంద్రం చర్యలు
- సబ్సిడీ తగ్గినా ధరల్లో మాత్రం మార్పులేదు..

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

నానో ఎరువుల వినియోగంపై విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఎరువులు, పురుగుమందులు, విత్తన డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లఖండం నాగేందర్‌రావు తెలిపారు. నానో ఎరువుల ద్రావణం ధర తక్కువని, కానీ ఫలితం మాత్రం ఎక్కువన్నారు. రెండేళ్ల క్రితం నానో యూరియాను వెలుగులోకి తెచ్చిన కేంద్రం గత సంవత్సరం నానో డీఏపీని ప్రవేశపెట్టిందన్నారు. ఆయా ఎరువులపై కేంద్రం ఇస్తున్న సబ్సిడీని తగ్గించుకునేందుకు ఈ రకమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎరువుల వినియోగంపై అనేక సందేహాలను ఆయన నివృత్తి చేశారు. 'నవతెలంగాణ' అగ్రికల్చర్ స్పెషల్ కోసం ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

'నానో'తో మేలు...

లీటర్ నానో డీఏపీ ద్రావణంతో రూ. 750 రైతుకు ఆదా అవుతాయి. ఒక బస్తా డీఏపీ వాడే బదులు లీటర్ నానో డీఏపీ వాడటం ఉత్తమం. ప్రభుత్వానికి సబ్సిడీ రూపంలో రూ.1400 వరకు మిగులుతాయి. నానో యూరియా అరలీటర్ రూ.225కు లభిస్తుంది. ఒక బస్తా యూరియా బదులు నానో ద్రావణం అరలీటర్ వాడటం ఉత్తమం. దిగుబడిలో ఎలాంటి తేడారాదు. ప్రభుత్వానికి కూడా సబ్సిడీ రూపంలో రూ.1,250 ఆదా అవుతాయి. నానో ద్రావణ ఎరువులకూ సబ్సిడీ ఇస్తే రైతులు ఆసక్తి చూపుతారు. కొంత రేటు కూడా తగ్గుతుంది కాబట్టి కొనుగోలు చేస్తారు. నానోకు క్షేత్రస్థాయిలో ప్రచారం బాగా అవసరం.

గతేడాది ధరలే ఇప్పుడు కూడా...

గ్లోబల్ మార్కెట్లో ఎరువుల ముడిసరుకు రేట్లు ఒక్కోసారి తగ్గుతున్నా ఎరువుల ధరల్లో మాత్రం పెద్దగా మార్పు ఉండటం లేదు. ప్రభుత్వం సబ్సిడీ పెంచట్లేదు. 45వేల సబ్సిడీ నుంచి 19వేలకు యూరియా సబ్సిడీ తగ్గినా ధరల్లో మాత్రం వ్యత్యాసం లేదు. డీఏపీ రూ.2,650 సబ్సిడీ తగ్గినా బస్తా ధర మాత్రం రూ.1450గానే ఉంది. గతేడాది నానో యూరియాను వెలుగులోకి తెచ్చిన కేంద్రం ఈ సంవత్సరం నానో డీఏపీని ప్రవేశపెట్టి సబ్సిడీ భారం నుంచి ఉపశమనం పొందుతోంది. ఈ నానో డీఏపీ లీటర్ బాటిల్ ధర రూ.600గా నిర్దేశించింది. కేంద్రానికి ఎంతో సబ్సిడీ సొమ్ము మిగులుతుంది. నానో యూరియా, డీఏపీలను పురుగుమందుల తరహాలో ఆకులపై పిచికారీ చేస్తే సరిపోతుంది. 'పీఎం ప్రణామ్' పథకాన్ని ప్రోత్సహించడానికి సబ్సిడీ ఏటికేడు క్రమంగా ఎత్తివేస్తోంది. గతేడాది కంటే పొటాష్ ఎరువు ధర కొంతమేర తగ్గింది. గతేడాది రూ.1,700 ఉంటే ఈ ఏడాది రూ.150 తగ్గి రూ.1,550కి విక్రయిస్తున్నారు. డీఏపీ రేటు బయట పెరిగినా ప్రభుత్వం సబ్సిడీ రూపంలో బ్యాలెన్స్ చేస్తోంది.

వన్ నేషన్...వన్ ఫెర్టిలైజర్...

వన్ నేషన్...వన్ ఫర్టిలైజర్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం 'భారత్ బ్రాండ్' అనే పేరుతో కంపెనీతో నిమిత్తం లేకుండా ఎరువును తీసుకొచ్చింది. మ్యాన్‌ఫ్యాక్చర్ పేరుతో కంపెనీ పేరు కొద్దిపాటి లెటర్స్‌లో ఉంటుంది తప్ప గతంలో లాగా బోల్డ్ లెటర్లు కనిపించవు. ఇవన్నీ ఆచరణలో బాగు అనిపించినా రకరకాల ఆంక్షల పేరుతో ఎరువుల సబ్సిడీ భారం నుంచి తప్పించుకునేందుకు కేంద్రం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది.

లైసెన్స్ లేకుండా వ్యాపారం కుదరదు..

కంపెనీలైనా...డీలర్లైనా...లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయలేం. జిల్లాలో ఎరువుల కొరత లేదు. ఎరువులను నియంత్రణ చట్టానికి లోబడే అమ్ముతాం. ప్రత్యామ్నాయ ఎరువుల వాడకం దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నాం. రైతులు సమపోషకాలందేలా ఎరువులను వినియోగించాలి. ఇప్పుడు ఏ ఎరువుకు కూడా కొరత లేదు. అన్ని ఎరువులూ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

యూరియా కంటే ఫర్టిలైజర్స్ బెటర్...

ఎంతో మంది రైతులకు వ్యాపారులు పెట్టుబడులు పెడుతుంటారు...బాకీలు ఇస్తుంటారు... పంట దిగుబడులు వచ్చాక వాటిని తీసుకుంటారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇస్తేనే మంచి దిగుబడి సాధిస్తారనే విషయాన్ని గమనంలో ఉంచుకునే వ్యాపారం చేస్తుంటాం. రైతు నష్టపోతే వ్యాపారి సాధించేదేమీ ఏమీ ఉండదు కదా? పైగా వ్యాపారి కూడా నష్టపోతాడు కదా? ఎవరైనా కావాలని నష్టాలు తెచ్చుకుంటారా. రైతుల యోగక్షేమాలను కాంక్షించే వ్యాపారం చేస్తుంటాం. దేశానికి అన్నం పెట్టే రైతులు తాను నమ్ముకున్న వ్యవసాయంలో కష్టాలపాలై కన్నీళ్లు పెట్టుకోవడం ఎవరికీ మంచిది కాదు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాల్లో రైతులకు ఎక్కడా అన్యాయం జరగకుండా అసోసియేషన్ ఎంతో పకడ్బందీగా వ్యవహరిస్తుంది. కానీ డీలర్లను తప్పుడు దృష్టితో చూడటం తగదు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల్లో ఏది కొన్నా రైతులు కచ్చితంగా రశీదులు తీసుకోవాలి. రూ.లక్షలకు లక్షలు ఖర్చు చేసి వ్యాపారం చేస్తున్నప్పుడు లైసెన్స్ లేకుండా చేయలేము కదా!. ఇఫ్కో కంపెనీ తయారు చేసిన యూరియా ద్రావణం ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఉంది. విత్తనమైనా, ఎరువులైనా, పురుగుమందులైనా ఆర్‌అండ్‌డీ ఫార్మ్ టెస్టుల తర్వాతే బయటకు వస్తాయి. యూరియా వాడకం కంటే ఫర్టిలైజర్స్ ఉపయోగిస్తే రైతులకు ఎక్కువ ప్రయోజనాలుంటాయి. ఫర్టిలైజర్ మానిటరింగ్ సిస్టమ్ (ఎఫ్ఎంఎస్) ప్రకారం ఎరువులపై ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుండటంతో పక్కాగా బిల్లులు లేకుండా వ్యాపారం చేయడం కుదరదు.

విత్తన దుకాణాల తనిఖీలో...

- మొదట లైసెన్స్ పరిశీలన
- స్టాక్‌బోర్డు, ధరల పట్టిక కీలకం
- నకిలీ విత్తనాలని తేలితే చర్యలు
- వ్యవసాయశాఖ వెల్లడి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ప్రతియేటా వ్యవసాయ సీజన్ ఆరంభంలో వ్యవసాయశాఖ అధికారులు విత్తన దుకాణాలను తనిఖీ చేస్తుంటారు. టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి లైసెన్స్‌లేని విత్తనాలను సీజ్ చేస్తారు. ఈ ఏడాది కూడా అదే తరహాలో సోదాలు చేశారు. కానీ ఈ ఏడాది నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాలేదు. ముఖ్యంగా ఖమ్మంలోని విత్తన దుకాణాలపై నమ్మకంతో చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా వ్యవసాయదారులు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. వ్యవసాయశాఖ అంతర్గత తనిఖీల్లో భాగంగా ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటుందో వ్యవసాయశాఖ అధికారులు 'నవతెలంగాణ'కు ప్రత్యేకంగా వివరించారు.

తనిఖీలో పరిశీలించేవి....

1. అన్నింటికంటే ముఖ్యమైన లైసెన్స్‌ను పరిశీలిస్తారు. 2. ఇన్‌వాయిస్ సరుకు ఎక్కడి నుంచి వచ్చిందో చూస్తారు. 3. ఇన్‌వాయిస్‌ను స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేశారా? లేదా? పరిశీలిస్తారు. 4. స్టాక్ రిజిస్టర్ పెట్టారా? లేదా? చూస్తారు. 5. స్టాక్ రిజిస్టర్ నిబంధనల మేరకు ధ్రువీకరించారా? లేదా? పరిశీలిస్తారు. 6. పేజీ నంబర్ల వారీగా స్టాక్ బుక్ ఉందా? లేదా? చూస్తారు. 7. జీవోటీ (గ్రో అవుట్ టెస్టు రిపోర్టు) ఉందా? లేదా? తనిఖీ చేస్తారు. 8. సరఫరా సర్టిఫికెట్ (సోర్స్) సీడ్స్‌తో పాటు వచ్చిందా?లేదా?? చూస్తారు. 9. దుకాణానికి నేమ్ బోర్డు ఉందా? లేదా? పరిశీలిస్తారు. 10. సేల్‌పాయింట్, గోదాం పాయింట్‌లకు డోర్ నంబర్లు ఉన్నాయా?లేవా? చూస్తారు. 11. విత్తనాలు, ప్యాకెట్‌లను పరిశీలించి అవి నిబంధనల మేరకు ఉన్నాయా? లేదా? నిర్ధారిస్తారు. తదితర అంశాలను పరిశీలించి సరిదిద్దుకునే అవకాశం ఉన్నవాటికి గురించి తగు సూచనలు చేస్తారు. ఒక్కోసారి నోటీసులు జారీ చేస్తారు. 12. విత్తనాలు, కంపెనీలు నకిలీవని తెలితే మాత్రం విత్తన నియంత్రణ చట్టం ప్రకారం చర్యలకు పురమాయిస్తారు.



ఎక్కువ ధరలకు ఎరువులను అమ్మితే

కఠిన చర్యలు

- డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర



నవతెలంగాణ-కూసుమంచి

ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ ధరలకు ఎరువులుగాని, విత్తనాలు గాని అమ్మితే ఆ డీలర్‌పై కఠిన చర్యలు తప్పవని కూసుమంచి డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ్ చంద్ర హెచ్చరించారు. కూసుమంచి డివిజన్లలో, మండల కేంద్రాలతో పాటు గ్రామాలలోని ఎరువుల, విత్తన దుకాణాలను పలు సందర్భాలలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్ స్పెషల్ సందర్భంగా ఆయన నవతెలంగాణ దినపత్రికతో ముచ్చటిస్తూ.. ప్రతి డీలరు పీఓవైస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలను చేయా లని, లైసెన్సు, స్టాక్ బోర్డు, మరియు ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. స్టాక్ బోర్డును రైతులందరికీ అర్థ మయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని తెలి పారు. అదేవిధంగా ప్రతిరోజు విత్తన అమ్మకాలను రైతు వారీగా రిజిస్టర్‌లో పొందుపరచాలని సూచించారు. ఏ డీలర్ అయినా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే విత్తనాలకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించరాదని, ఎక్కడైనా అటువంటి ఫిర్యాదు వస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఏడీఏ ఎస్. విజయ్ చంద్ర హెచ్చరించారు. విత్తన డీలర్లు అందరూ ఇన్వాయిస్, సోర్స్ సర్టిఫికేట్, ఫామ్ సీ, జీవోటీ టెస్ట్ రిపోర్ట్‌లను తప్పనిసరిగా పొందుపరచాలని సూచించారు. డీలర్లు అందరూ విత్తన చట్టం, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్స్ ఆక్ట్ మొదలైన వాటికి లోబడి వ్యాపారం చేయాలని ఎవరైనా నియమాలను అతిక్రమించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

కూరగాయల సాగుకు సబ్సిడీల ఎత్తివేత

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

కూరగాయల సాగుకు సంబంధించి వానాకాలం సీజన్ లో విడుదల చేయాల్సిన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం నేటికీ విడుదల చేయలేదు. ప్రతియేటా ఏప్రిల్, మే మసాల్లోనే ప్ర ణాళికను విడుదల చేసి ఆయా జిల్లాల్లో ప్రజల అవసరాల మేరకు సాగుపెంపును ఖరారు చేయాల్సి వుండగా, జూలై మాసంలో వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. 2020-21 నుండి కాయగూరలు, ఆకుకూరల సాగుకు సబ్సిడీలను ఎత్తి వేశారు. దీంతో ఈ పంటలు పండించే రైతాంగానికి సహ కారం కరువైంది. విత్తనాల సబ్సిడీతోపాటు డ్రిప్, పందిళ్లు, ట్రెల్లీస్, ప్లాస్టిక్ క్రేట్స్‌కు సంబంధించి గతంలో 50 శాతం సబ్సిడీని రైతులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చేది.గత నాలుగైదేం డ్లుగా ఈ సబ్సిడీలను ఎత్తివేయడంతో ఉద్యాన వన శాఖాధి కారుల వద్దకు రైతులు రావాల్సిన పరిస్థితి లేకుండాపోయిం ది. రియల్ఎస్టేట్ వ్యాపారం పెరుగుతుండడంతో కాయగూ రలు, ఆకుకూరల సాగు తగ్గుతుందని అధికారులు చెబుతు న్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ నగరం పరిసర గ్రామాల్లో పెద్దఎత్తున కాయగూరలు, ఆకు కూరలు సాగయ్యే వి. భూముల ధరలకు రెక్కలు రావడంతో ఈ పంటలు సాగయ్యే భూములన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతు న్నాయి. కూరగాయలు, ఆకుకూరల్లో 90 శాతం నీరు వుం టుంది. దీంతో వాటిని ఏరోజుకారోజు అమ్మాల్సిందే.. లేదంటే అవి దెబ్బతింటాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధానంగా వరంగల్, హన్మ కొండ నగర పరిసర ప్రాంతాల్లో కాయగూరలు, ఆకుకూరల సాగు అధికంగా జరుగుతుంది. ఖిలావరంగల్, దామెర, వ రంగల్, ఐనవోలు, గీసుగొండ, సంగెం, ఆత్మకూరు మండలా ల్లో ఎక్కువగా కాయకూరలు పండిస్తారు. ఇక్కడ పండించే ఆకుకూరలు, కాయగూరలే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సరఫరా అవుతాయి. కాయగూరలు, ఆకుకూరల సాగుపై వాస్తవ గ ణాంకాలు ఉద్యాన శాఖ వద్దగాని, వ్యవసాయ శాఖ వద్దగాని సరిగ్గా లేవన్నది బహిరంగ రహస్యమే. ఉద్యాన శాఖ పరిధిలో వున్న గణాంకాలకు అదనంగా 75శాతం సాగు జరుగుతుం దన్న అంచనాలున్నాయని ఆశాఖాధికారులు చెబుతున్నారు.

అన్ని కంపెనీల విత్తనాలు లభ్యం

రైతుమిత్ర ట్రేడింగ్ కంపెనీ అధినేత మద్దిని పురుషోత్తం



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తూ రైతుమిత్రులుగా ముందుకు సాగుతున్నట్లు రైతుమిత్ర ట్రేడింగ్ కంపెనీ అధినేత మద్దిని పురుషోత్తం తెలిపారు. తమ వద్ద అన్ని ప్రముఖ కంపెనీల విత్తనాలు లభిస్తాయన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రైతులు ఒకే రకం విత్తనాలు కాకుండా వేర్వేరు రకాలను నాటడం వల్ల ఒకటి దిగుబడి తగ్గినా మరొకటి ఆశించిన దిగబడిని ఇస్తుందన్నారు. కానీ కొందరు రైతులు మూసా పద్ధతిలో మొత్తం ఒకే రకం విత్తనాలు వేస్తూ ఒక్కోసారి నష్టపోతున్నట్లు తెలిపారు. తమ వద్ద లభించే పత్తి, మొక్కజన్న, మిర్చి ఏ విత్తనాలైనా తిరుగులేని దిగుబడినిస్తాయని చెప్పారు. రైతులు ఏ విత్తనాలు పడితే ఆ విత్తనాలు వేయొద్దని చెప్పారు. నాణ్యమైన కంపెనీ విత్తనాలు లైసెన్స్ డీలర్ వద్దనే కొనుగోలు చేసి నాటాలన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మా ప్రత్యేకత

- పిట్టల కన్నయ్య

నవతెలంగాణ-కూసుమంచి



నాణ్యమైన ఎరువులను, విత్తనాలను, ప్రతి రైతుకు అందించి రైతును రాజును చేయడమే మా లక్ష్యంగా శ్రీ మణికంఠ పెస్టిలైజర్స్, పెస్టి సైట్స్ ప్రొప్రైటర్ పిట్టెల కన్నయ్య నవతెలంగాణ దిన పత్రికకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న మా షాపు వద్ద అన్ని రకముల నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అమ్మబడతాయని, మా షాపులో నాణ్యమైన విత్తనాలతో పాటు, రైతుల నమ్మకాన్ని వమ్ము చేయమని తెలిపారు. రైతుల అభివృద్ధి దేశ అభివృద్ధి అని నమ్మి షాపును నడుపుతున్నామని తెలిపారు.

జాన్ డియర్ 5050డీకి తిరుగేలేదు..

- దిగబాట్లలో దీనికిదే సాటి
- మైలేజ్ సేవ్...దుక్కి బాగు
- 4వీల్‌తో టైర్ స్లిప్‌కు నో చాన్స్
- వీవీసీ ట్రాక్టర్స్ అధినేత వి.రాజ





నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జాన్ డియర్ 5050డీపై రైతుల నుంచి సానుకూల స్పందన వస్తోందని వీవీసీ ట్రాక్టర్స్ అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఇది ఎంతో ప్రయోజనకారిగా ఉందని వినియోగదారుల మనోగతంగా తెలిపారు. ఇది ఫోర్ వీల్ ట్రాక్టర్ కావడంతో దిగబాట్లలో టైర్ స్లిప్ అయ్యే అవకాశం లేదని, దుక్కి బాగా రావడంతో పాటు మైలేజ్ కూడా కలిసి వస్తుందని చెప్పారు. దీనిలో ఫిస్టన్‌ను చల్లగా ఉంచడం కోసం ఆయిల్ జెట్ అనే పరికరం కూడా ఉందన్నారు. రేడియేటర్‌తో పాటు ఓవర్ ఫ్లో రిజర్వాయర్ సౌకర్యం, టాప్ షాఫ్ట్‌కి లూబ్రికేషన్, డ్రై టైప్ ఎయిర్ ఫిల్టర్ సౌకర్యాలు ఉన్నట్లు వివరించారు. దీనివల్ల ఇంజిన్ కూలింగ్‌తో పాటు డస్టు పట్టినా శుభ్రం చేయడం సులువని తెలిపారు. ఆయిల్‌బాత్ సౌకర్యంతో ఇంజిన్ మీద లోడ్ తగ్గుతుందన్నారు. ఇంజిన్ స్మూత్‌గా ఉండటంతో పాటు ఎక్కువ కాలం మన్నిక ఉంటుందన్నారు. మెయింటెనెన్స్ కూడా తక్కువని తెలిపారు. పిస్టన్ ఆయిల్ జెట్ కారణంగా ఇంజిన్ ఓవర్ హీట్ రాదన్నారు. వాటర్‌ను చల్లబర్చి, శుభ్రం చేశాక సరఫరా చేసే రేడియేటర్ ఓవర్ ఫ్లో వ్యవస్థ సైతం జాన్‌డియర్ 5050డీలో ఉన్నట్లు తెలిపారు. 4 వీల్ విత్ రొటోవేటర్ సౌకర్యం ఉండటంతో భూసారం పరిరక్షించుకోవచ్చని వ్యవసాయశాస్త్రవేత్తలు సూచించినట్లు చెప్పారు. రొటోవేటర్ వేసినా చక్కగా పనిచేస్తుందన్నారు. 45 హెచ్‌పీ మైలేజ్‌తో 50 హెచ్‌పీ పవర్‌ను జనరేట్ చేస్తుందని పేర్కొన్నారు. 8 ఫీట్ రొటోవేటర్‌తో తక్కువ సమయంలో ఎక్కువ కవరేజ్ చేసే సౌకర్యం ఉందన్నారు. దమ్ముల్లో ఇది బాగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రకరకాల టైర్ల కాంబినేషన్ రెండు 8/10, 8.3/24, 9.5/24 ఇలా మూడు రకాల టైర్లు, 14, 16 సైజుల్లో ఉండటంతో దమ్ములతో పాటు డోజర్‌గానూ ఉపయోగించే సౌలభ్యం దీనిలో ఉందని వివరించారు. మల్టీపర్పస్‌గా ఉపయోగపడటం వల్ల కస్టమర్లు దీనిపై ఎక్కువగా ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. పడ్లింగ్‌లో ఎక్కువ కవరేజ్ చేయడం 5050డీ ప్రత్యేకతగా చెప్పారు. మిగతా ట్రాక్టర్లతో పోల్చినప్పుడు 20% అధిక కవరేజ్ ఇస్తుందన్నారు. ఇతర ట్రాక్టర్లు 6 ఫీట్ ఒకేసారి దమ్ము చేస్తే ఈ ట్రాక్టర్ మాత్రం 8 ఫీట్ కవరేజ్ చేస్తుందన్నారు. ఎక్కువ కవరేజ్ అవుతుంది కాబట్టి ఎకరాలు లేదా గంటల చొప్పున పని చేసినా రైతులకు లాభదాయకమేనని తెలిపారు. ఎక్కువ కవరేజ్‌తో డీజిల్, టైర్ సేవ్ అవుతుంది కాబట్టి ట్రాక్టర్ యజమానులకూ బెనిఫిటేనని పేర్కొన్నారు. డీప్ పడ్లింగ్ సైతం సులువుగా చేయవచ్చని తెలిపారు. ఎస్‌యూవీ ద్వారా డోజర్ ఫిటింగ్, ఫండ్ మేకర్ సులభతరం అవుతుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో హెచ్‌ఎల్డీ టైర్ కూడా బాగా ఉపయోగకరంగా ఉన్నట్లు తెలిపారు. అధిక ఉత్పాదకత, అత్యున్నత మన్నిక, తక్కువ నిర్వహణ, సర్వోత్తమ నాణ్యతకు ఇది మచ్చుతునక అని వివరించారు. ఇంకా దీనికి పవర్ స్టీరింగ్, మొబైల్ చార్జింగ్ పాయింట్ హోల్డర్, సింగిల్ పీస్ హుడ్, ప్లనేటరీ గేర్, స్ట్రేట్ యాక్సిల్‌తో షాటు సౌకర్యాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే జీవితం యొక్క బెస్ట్ డెసిషన్‌గా విశ్లేషించారు. పడ్లింగ్ స్పెషల్ అయినప్పటికీ రోడ్డు పైనా దీనికిదే సాటని పేర్కొన్నారు. హెవీ లోడ్ వినియోగాలకు అనుకూలంగా జాన్ డియర్ న్యూ 50 హెచ్‌పీ 4డబ్ల్యూడీ మోడల్ 5050డీని కంపెనీ రూపొందించిందని చెప్పుకొచ్చారు. ఖమ్మం, నల్లగొండల్లోని జాన్‌డియర్ షో రూంలలో ఈ మోడల్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

మామిడి కోత...యాజమాన్య పద్ధతులు

• శాస్త్రవేత్త (ఉద్యాన) డా.జి.విజయ కృష్ణ

నవతెలంగాణ-అశ్వారావుపేట

మామిడిలో చాలా రకాలు ఏటా ఒక పంటను మాత్రమే ఇస్తాయి. కాయ కోత అనంతరం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు మామిడి రైతులు పాటించిన సాగు పద్ధతులను బట్టి నవంబర్ నెల నుంచి ముదిరిన రెమ్మలలో పూ మొగ్గలు ఏర్పడ తాయి, రకాన్ని బట్టి, వాతావరణ పరిస్థితులను బట్టి సాధారణంగా డిసెంబర్ రెండో వారం నుంచి జనవరి మధ్య వరకు పూ మొగ్గలు రావటం మొదలవుతుంది. అయితే ప్రస్తుతం వాతావరణంలో కలిగే మార్పుల వల్ల పూత రావడం క్రమపద్ధతిలో జరగడం లేదు. కాబట్టి రైతులు ఈ మార్పులకు అనుగుణంగా యాజమాన్యం పద్ధతులు మార్చుకోవాల్సి ఉంటుంది.

కాయ కోత అనంతరం చేపట్టే యాజమాన్య పద్ధతులపై కాయల దిగుబడి, నాణ్యత ఆధారపడి ఉంటుంది. కాయలు కోసిన అనంతరం పూత దశ వరకు కొమ్మ కత్తిరింపులు, అంతర సేద్యం, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి.

ఏ పంటలో నైనా ఆకులు మాత్రమే సూర్యరశ్మి సహాయంతో కిరణజన్య సంయోగ క్రియ జరపగలిగి ఉంటాయి. ఈ చర్య ద్వారా చెట్టుకు అవసరమైన ఆహార పదార్థాలు తయారై శ్వాసక్రియ ద్వారా శక్తిగా మారి పెరుగుదలకు, పుష్పించేందుకు, కాయలు వృద్ధి చేసేందుకు తోడ్పడతాయి. మనం అందించే ఎరువు ద్వారా మామిడి చెట్టు బాగా పెరిగి పచ్చదనం కలిగి గుబురుగా ఉన్న కొమ్మలు, ఆకులతో ఉంటుంది. ఇలాంటి చెట్లకు అధ్యయనం వేయగా, చివరనున్న ఆకుల విస్తీర్ణానికి అనగా 15% విస్తీర్ణానికి మాత్రమే పూర్తిగా తగినంత సూర్యరశ్మి సోకుతున్నట్లు, మిగిలిన 85% ఆకుల విస్తీర్ణం వివిధ స్థాయిల్లో నీడల్లో ఉన్నట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో చెట్టు తమకున్న ఆహార పదార్థాల తయారీ సామర్థ్యాన్ని పూర్తిగా విని యోగించుకోలేవు. దీనివల్ల ఆహార పదార్థాల ఉత్పత్తి బాగా తగ్గి దిగుబడులుపై తీవ్ర ప్రభావం చూపించడం వల్ల దిగుబడులు తగ్గుతాయి. నీడ పడటం వల్ల మామిడి ఆకులలో ఆహార పదార్థాలు ఉత్పత్తి చేసే సామర్థ్యం చాలా తగ్గుతుంది. ఆకులు గుబురుగా ఉన్నప్పుడు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది.

కొమ్మల కత్తిరింపులు

- కొమ్మల కత్తిరింపు ప్రారంభించి జూన్-జూలై మధ్యలో పలు కత్తిరింపులు పూర్తి చేయాలి. అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలు, తెగులు సోకి ఎండిన కొమ్మలు పూర్తిగా కత్తిరించి తొలగించాలి.

వ్యవసాయ పనులకు అడ్డంగా లేకుండా నేలపై వేలాడే



కొమ్మలను మొదటికి కత్తిరించి తొలగించాలి.

- ఎండిన పూత కాడలు (కొరడాలు) ద్వారా తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉంటుంది. వీటిని వర్షాకాలం రాకముందే తొలగించాలి.

తలపైన మూడు నాలుగు అంగుళాల మంద మున్న కొమ్మను కోసి (కత్తిరించి) ఖాళీ ఏర్పరచాలి. ఇలా చేసినప్పుడు మధ్యాహ్నం వేళ ఎండ మొదలు పై పడి, లోపలికి ప్రసరించి ఆకులకుసోకాలి.

- అవసరమైతే తూర్పు పడమర దిశల్లో కూడా 2-3 అంగుళాల మంద మున్న కొమ్మలను కత్తిరించి కొమ్మల మధ్యలో ఖాళీలు ఏర్పడేలా చేసి సూర్యుడు తూర్పున ఉదయించి పడమటి దిశ వరకు ప్రయాణించేటప్పుడు సూర్యరశ్మి ఈ ఖాళీల ద్వారా ఆ చెట్టు లోనికి ప్రసరిస్తుంది.

కొమ్మల కత్తిరింపులు చేసినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:

కొమ్మలను రూపముతో కత్తిరించవలెను. పెద్ద కొమ్మలు (20 సెం.మీ. వ్యాసం)

కత్తిరించుటకు మోటారు (పెట్రోల్) తో నడిచే రూపమును ఉపయోగించవలెను.

కొమ్మలను వాలుగా కత్తిరింపు చేయ వలెను,కత్తిరింపు చేయునప్పుడు కొమ్మ క్రింద భాగం చీల కుండా జాగ్రత్త తీసుకోవాలి. కొమ్మలు కత్తిరింపు చేసిన తర్వాత బోర్డ్ పేస్టును పూయవలెను. చిన్నచిన్న కొమ్మలను చేతి ద్వారా కత్తిరింపు చేసే సికేచర్ (లాంగ్రీ చ్యూసర్) ద్వారా కత్తిరింపులు చేయవలెను. సన్న పాటి కొమ్మలను కత్తిరించేటప్పుడు చిన్నపాటి సికేచర్ ఉపయోగించవలెను.

అంతర సేద్యం:

కాయల కోత తర్వాత తోటల్లో పడి ఉన్న టెంకెలను, ఎండు పుల్లలను ఏరి కాల్చి వేయాలి.

- జులై నెలలో వర్షాలు కురవగానే దున్న కాలు ప్రారంభించాలి. 2-3 సార్లు దున్ని చెట్ల మధ్యలో, చెట్ల కింద కలుపు మొక్కలు లేకుండా చేయాలి. చెట్ల కింద దున్న కాలు చేయించే వీలు లేకుంటే పారలుతో కుళ్ళగించాలి. దున్న కాలు చేయటం వల్ల కలుపు మొక్కలు తొలగించబడతాయి. నేల గుల్ల బారి తోటలో పడిన వర్షం నీరు తోటలోనే ఇంకు తుంది. నేలలో ఉండే పురుగులు కోశస్థ దశలో పిల్ల పురుగులు బయటపడి పక్షులు తిన్నందున, ఎండకు, గాలికి చనిపోతాయి. దున్న కాలు సెప్టెంబర్ లో పూర్తిచేయాలి.

మే-జూన్ నెలల్లో కాయలు కోసిన అనంతరం 15-20 రోజులు చెట్లకు విశ్రాంతినివ్వాలి. వేసవిలో ప్రతికూల పరిస్థితుల్ని ఎదుర్కొని కాయల వృద్ధికి ఆహారాన్ని తయారు చేసి అందించినందుకు కొంతవరకు చెట్లు నిర్వీర్యంమై ఉంటాయి. విశ్రాంతినిస్తే కొంత బలాన్ని పుంజుకుంటాయి. విశ్రాంతి నిచ్చిన తర్వాత అక్టోబర్ నవంబర్ నెలలో కొమ్మల కత్తిరింపులు, దుక్కులు చేయడం, ఎరువులు వేయడం, నీరు పారించడం చేయకూడదు ఎందుకంటే మన ప్రాంతాల్లో ఈ నెలలో కొమ్మల్లో మొగ్గలు ఏర్పడి పూ మొగ్గలుగా, శాకీయ మొగ్గలుగా మారుతాయి. ఈ నెలలో చేస్తే శాకీయ మొగ్గలు గా మారే అవకాశం ఎక్కువ ఉంటుంది.

- కలుపు మొక్కలు ఎక్కువగా వృద్ధి చెంది తప్పక దున్న కాలు చేయవలసిన అవసరం ఏర్పడితే లోతుగా దున్న కుండా రోటోవేటరు లాంటి వాటితో వరుసల మధ్య మాత్రమే దున్నాలి.

ఎరువుల యాజమాన్యం:

- జూలైలో చెట్ల పాదుల్లో పడిన ఎండిన మామిడి ఆకుల్ని పాదుల్లో నేలలో కలిసేలా మొదలు దగ్గరకు కల్టివేటరు లేదా రోటవేటరు పోయేలా దున్నాలి. ఈ ఆకులు కొన్ని రోజులకు కుళ్ళి సేంద్రియ పదార్థంగా మారి చెట్లకు సత్తువ నిస్తాయి.

జూలై-ఆగస్టు నెలలో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు వేయాలి. ఈ నెలలోనే జనుము, జీలుగ, పెసర, పిల్లి పెసర, అలసంద లాంటి పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి పూత దశలోనే నేలలో కలియ దున్నాలి. ఎరువులను చెట్టు మొదలు కు 3-4 అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి కప్పాలి.

-జింకు, ఇనుము, బోరాన్ లోపాలు సాధారణంగా కనిపిస్తాయి. వీటి లోప నివారణకు సేంద్రియ రూపంలో దొరికే ఫార్ములా 4 పొడిని లీటర్ నీటికి 5 గ్రాములు చొప్పున కలిపి 20 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

నీటి యాజమాన్యం:

మామిడి కాయల కోత అనంతరం నీటి పారుదల సౌకర్యం మున్న తోటలకు నీటి తడులు కొనసాగించాలి.కురిసే వర్షాల్ని బట్టి సెప్టెంబర్ ఆఖరి వరకు నీరు పారించాలి. అక్టోబర్ నవంబర్ నెలలో నీరు పారించకుండా చెట్లను బెట్టుకు గురి చేస్తే పూత బాగా వచ్చే అవకాశం ఉంటుంది. డిసెంబర్ మధ్యలో ఒక తేలికపాటి తడిస్తే పూత తొందరగా ఒకేసారి వచ్చేందుకు దోహదపడుతుంది. పిందెలు ఏర్పడినప్పటి నుంచి నీటి పారుదల ప్రారంభించాలి.

సస్యరక్షణ:

కాండం బెరడు తొలుచు పురుగుల్ని గమనిస్తే ఇవి నవవరిచిన బెరుడును తొలగించి రంధ్రంలోని రంపపు పొట్టు లాంటి బయటకు లాగి చంపాలి. రంధ్రంలో ఉండే పిల్ల పురుగులు లోపలే చనిపోవడానికి క్లోరిపైరిఫాస్ 10మి.లీ. మందును 10 మి.లీ. నీటికి కలిపిన ద్రావణం వేసి బంకమట్టితో ముయ్యాలి. తేనె మంచు పురుగు తల్లి, పిల్ల పురుగులు చేరి లేత ఆకులు, పుష్పగుచ్చాలు, పూలు మరియు పిందెల నుండి రసాన్ని పీలుస్తాయి. దీనివలన పూత పిందే వాడి,రాలిపోతాయి. అంతే కాకుండా ఈ పురుగులు విసర్జించిన తేనె లాంటి తీయని పదార్థం పై మసి కారణమైన శిలీంద్రాలు పెరుగుతాయి. దీనివలన ఆకు పై పూత, కాయల పై నల్లని మసి మంగు ఏర్పడుతుంది. దీని నివారణకు లీ నీటికి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. కలిపి పూత మొదలయ్యే సమయంలో, పిందెలు తయారయ్యే సమయంలో పిచికారి చేయాలి. పూత బాగా ఉన్నప్పుడు పిచికారీ చేయడం వలన పుప్పొడి రాలి పరాగ సంపర్కానికి తోడ్పడే కీటకాలు నశిస్తాయి. మొగ్గదశలో కనిపించిన ఎడల ఇమిడాక్లోప్రిడ్ 1మి.లీ. 3 లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

-ఆకు గూడు పురుగులు చేసిన గూళ్ళను కట్టెతో చెదరగొట్టి క్లోరిపైరిఫాస్ 2 మి.లీ.మందును లీ. నీటికి కలిపి జూలై ఆగస్టు నెలలో పిచికారీ చేయాలి. మామిడి కోతల తర్వాత పైన తెలిపిన యాజమాన్యం పాటించి నట్లయితే మామిడిలో నాణ్యమైన, అధిక దిగుబడి పొందవచ్చు.



నాణ్యమైన తేనెకు మార్కెట్‌లో డిమాండ్

• గుడిమళ్ల సందీప్ కుమార్, ప్రాజెక్టు ఉద్యాన అధికారి (పీఎచ్‌ఓ), సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)

నవతెలంగాణ-అశ్వారావుపేట

తేనెటీగల పెంపకం ఒక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ. యువతీ, యువకులు తేనె ఉత్పత్తికి ముందుకు రావాలి. జాతీయ స్థాయిలో జాతీయ బీ బోర్డ్ రైతులను ప్రొత్సహిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం రైతులను ప్రోత్సాహించటానికి రాయితీలు ఇస్తున్నాయి. తెలంగాణ ఉద్యాన శాఖ సైతం ఒక్కో రైతు 50 పెట్టెలు వరకు 40% రాయితీ ఇస్తుంది. ప్రస్తుతం బ్యాంకులు సైతం ఈ రంగంలో లోన్‌లు కల్పిస్తున్నాయి.. రైతు సహకార, రైతు ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడి ఒక కుటీరగా ఏర్పాటు చేసుకుంటే భవిష్యత్తు ఉంటుంది.

తేనెటీగల సాగు చేపట్టే యువతీ యువకులకు ప్రభుత్వాలే కాదు తోటి రైతులు కూడా సహకారం అందించాలి. ఈ బాక్స్ లు రైతుల పంట పొలాల్లో ఉంచటానికి చాలా మంది సంకోచిస్తున్నారు. దిగుబడులు తగ్గుతాయేమో అనే భ్రమలో ఇంకొందరు ఉన్నారు. వాస్తవానికి ఈ బాక్స్ లు పంట పొలాల్లో ఉంచటం వలన, వాటి యజమానులు కంటే ఆ రైతులకే ఎక్కువ



లాభం ఉంటుంది. వీటి వలన పరపరాగ సంపర్కం జరిగి పంటల దిగుబడులు లో గణనీయంగా పెరుగుదల ఉంటుంది. ఈ విషయం క్షేత్ర స్థాయిలో అనేక సార్లు పరిశీలించాం. ఇది నిజమే అని నిరూపించ బడింది. కాబట్టి నిస్సంకోచంగా తేనెటీగలు పెంచే బాక్స్ లను తమ పంట పొలాల్లో ఉంచటానికి అనుమతి ఇవ్వండి. ఈ తేనెటీగలు పెంచే చాలా మంది ఆ బాక్స్ లను తీస్కొని వాటికి ఇష్టమైన ఆహారం (పంటల పుప్పొడి) ఎక్కడ ఉంటే అక్కడికి తరలిస్తున్నారు. కొన్ని సార్లు దక్షిణ భారత దేశం నుండి ఉత్తరానికి సైతం వెళ్తున్నారు. అందుకే తేనెటీగల పెంచే వారు తమ చుట్టు ప్రక్కల రైతులకు అవగాహన కల్పించి, చుట్టు ప్రక్కల వాటికి అవసరమైన పంటలు సాగు చేయటం వలన చాలా ఖర్చులు తగ్గించుకోవటంతో పాటు రైతులకు కూడా పంట దిగుబడుల రూపంలో లాభం ఉంటుంది.

తేనెటీగల పెంపకం:

తేనెటీగల పెంపకానికి కొద్దిపాటి పెట్టుబడి, వనరులు, సమయం చాలు తేనెటీగల పెంపకానికి, మైనం తయారీకి వ్యవసాయ పరంగా ఎలాంటి విలువలేని స్థలమైనా చాలు మరి ఏ ఇతర వ్యవసాయ పరిశ్రమ కన్నా కూడా, తేనెటీగల పెంపకానికి అతి కొద్దిపాటి వనరులు సరిపోతాయి. తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలు పూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా, ప్రొద్దు తిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దోహదం చేస్తుంది. తేనె చాల రుచికరమైన, అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థం. తేనె పట్టుకోసం అడవులలో తేనెటీగలను వేటాడటం పాత పద్ధతి, ఈ పద్ధతిలో ఎన్నెన్నో తేనెటీగల సమూహాలు నాశనమై పోయేవి. ఇళ్ళ వద్దనే పెట్టెలో తేనెటీగలు పెంచి, తేనేను సేకరించడం వల్ల తేనెటీగల వినాశనాన్ని నివారించవచ్చు.

రవి విస్తరించిన సామ్రాజ్యం...

బహుళ జాతి కంపెనీలకు ధీటుగా రవి హైబ్రిడ్స్ విత్తన ఉత్పత్తి

- మిరప, టమాటాలో వందలాది రకాల సృష్టి
- వాతావరణం.. నేలలకు అనుగుణంగా విత్తన ఉత్పత్తి
- వ్యవసాయాన్ని విస్మరిస్తే మానవ మనుగడ శూన్యం
- ఉత్తమ రైతుకు రూ.3లక్షల నజరానా
- వ్యవసాయ కృషీవలుడు మన్నెపల్లి రవి



నవతెలంగాణ-కొత్తగూడెం

వ్యవసాయాన్ని విస్మరిస్తే మానవ మనుగడ శూన్యం అవుతుంది...వ్యవసాయంలో ఆధునిక, సాంకేతిక యాజమాన్య పద్ధతులను మేళవించి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చు. దేశం కోసం రైతులు 75 శాతం తమ కష్టాన్ని పెట్టుబడిగా పెట్టి దేశాభివృద్ధికి అందిస్తున్నారు. ఇది సరిపోదు...మారుతున్న వ్యవసాయంలో సాంకేతిక నైపుణ్యాన్ని జోడించాలి....అధిక దిగుబడి నిచ్చే హైబ్రిడ్ వంగడాలను...వాతావరణ పరిస్థితులు...అనువైన నేలల్లో సాగు చేస్తే రైతు రాజవుతాడని పూర్తిగా నమ్మిన మన్నేపల్లి రవి అలియాస్ రవి హైబ్రిడ్స్ భారతదేశంలోనే నెంబర్ వన్ విత్తన తయారీ కంపెనీగా పేరుగాంచారు..."రవి విస్తరించిన సామ్రాజ్యంగా" ప్రఖ్యాత సాధించారు.



సుమారు 20 సంవత్సరాల నుండి వ్యవసాయంలో నూతన పద్ధతులను ప్రవేశపెట్టి, కొత్త వంగడాలకు సృష్టించి, అధిక దిగుబడులు సాధిస్తున్నారు. దేశంలో 10 బహుళ జాతి కంపెనీల్లో రవి హైబ్రిడ్ విత్తన కంపెనీ నేడు ప్రథమ సాథనంగా చోటు దక్కించుకుంది. దేశంలోనే రైతులకు మన్నికైన, నాణ్యమైన విత్తనాలను అందిస్తుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలలో రవి హైబ్రిడ్ విత్తన సంస్థలు వ్యాపారాన్ని చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాలలోని వాతావరణ పరిస్థితులు, నేలల రకాలు, పంట డిమాండ్‌ను బట్టి రైతులతో పంటలు సాగుచేయించి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తు న్నారు మన్నేపల్లి రవి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్‌లో 40 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో నిత్యం వ్యవసాయ విత్తన పరిశోధనాలే సాగుతున్నాయి. నిరంతర పరిశోధ నలతో అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలను సృష్టించారు. వ్యవసాయాన్ని నమ్ముకుని కొత్త మెలకువలు పాటిస్తూ సాగు చేస్తే అధిక దిగుబడితో పాటు, అధిక ఆదాయాన్ని సాధిం చవచ్చని ఆయనకి గట్టి నమ్మకం. తెలంగాణ రాష్ట్ర విత్తన పరిశోధన సంస్థ ద్వారా మిరపలో అతి కొద్ది సమయంలోనే రోల్ మోడల్‌గా నిలిచి, నేడు రవి హైబ్రిడ్స్ దేశంలోనే నెంబర్ వన్‌గా విత్తన ఉత్పత్తి సంస్థగా నిలబడింది.

విద్యార్థులకు ఆయన వ్యవసాయ క్షేత్రమే పాఠశాల...

అగ్రికల్చర్ విద్యను ప్రియంగా అభ్యసించే విద్యార్థులకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్స్ వ్యవసాయ క్షేత్రమే ఒక ప్రయోగ శాలగా మారింది. రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ, దాని అనుబంధ యూనివర్సీటీల విద్యార్థులకు క్లాస్ రూమ్‌గా మారింది. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు రవి హైబ్రిడ్జ్ వ్యవసాయ క్షేత్రంలో ప్రయోగాత్మాక విద్యాను అభ్యసిస్తారు. ఈ క్షేత్రంలో పంటలు చేస్తున్న తీరు, వారు పాటిస్తున్న మల్చింగ్, డ్రిప్, స్పింక్లర్ లాంటి యాజమాన్య పద్ధతులు, రూపొందిస్తున్న హైబ్రీడ్ విత్తనాల తీరు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధిస్తారు. ముఖ్యంగా పురుగులు, తెగుళ్లు, వైరస్‌ను తట్టుకునే అనేక వంగడాలను రవి హైబ్రిడ్జ్ వారు అభివృద్ధి చేయడం విశేషం. కాలాను గుణంగా విడుదల చేస్తున్న విత్తనాలను వారి పొలాల్లోనే ప్రయోగాత్మకంగా సాగు చేస్తారు. ఈ సాగు సమయంలో వివిధ వ్యవసాయ యూనివర్సీటీలో వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న యూనివర్సిటీ విద్యార్థులకు పాఠ్యాంశాలుగా వారి వ్యవసాయాన్ని పాఠ్యంశాలుగా బోధించడం పట్టి చూస్తే రవి హైబ్రీడ్స్ విత్తన ఉత్పత్తి సంస్థ వ్యవసాయ రంగం వేదికగా దేశానికి అందిస్తున్న వారి కృషి ఎంత గొప్పదో అర్థమవుతుంది.



కూరగాయ విత్తనాల సృష్టి...

వ్యవసాయంలో అధిక పెట్టుబడులు పెట్టి, పంట అధిక దిగుబడి రాక రైతు నష్టపోతున్నాడు. రైతుకు అవగాహన రాహిత్యం వలన తాను సాగు చేసే పంట పొలం, భూసారం, వాతావరణం, మార్కెట్ డిమాండ్ పట్ల సరైన అవగాహన లేక గుంపులో గోవిందంలా పంటలు సాగు చేస్తున్నారు. అలా కాకుండా హైబ్రిడ్ విత్తనాలను వాడి అధిక దిగిబండులు సాధించవచ్చుఅనే ఉద్దేశంతో, రైతులకు తక్కువ ఖర్చుతో అధిక ఫలసాయం అందించే సంకల్పంతో రవి హైబ్రిడ్ విత్తన సంస్థ అనేక హైబ్రీడ్ కూరగాయల విత్తనాలకు అంకురార్పణ చేస్తున్నారు. ముఖ్యంగా మిరప లాంటి వాణిజ్య పంటకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. మిర్చిలో సుమారుగా 3000 రకాలను సృష్టించారు. వీటితోపాటు టమోటాలో 450 రకాల హైబ్రిడ్ రకాలను సాగులోకి తీసుకువచ్చారు. దీని ద్వారా పంట సాగు చేస్తున్న రైతుకు పెట్టుబడి తగ్గింది. అధిక ఆదాయం చేతికి వచ్చింది. మిరపతో పాటుగా టమాట, బెండ, సొర, బీర, దోస, క్యాప్సికం, వంగ, పొట్లకాయ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, బోడకాకర, మొక్కజొన్న లాంటి కూరగాయ పంటలలో తక్కువ కాలపరిమితిలో అధిక ఫల సాయాన్నిచ్చే విత్తనాలను రైతులకు అందిస్తున్నారు. రైతులు పండించే పంటల రకాలు, భూమి, వాతావరణ పరిస్థితులను తట్టుకునే అనువైన హైబ్రిడ్ విత్తనాలను ఆయా రాష్ట్రాల రైతులకు అందజేస్తున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాలలో రైతు నేస్తంగా రవి హైబ్రిడ్ విత్తన సంస్థ విరాజిల్లుతుంది.

ప్రభుత్వ సహకారం : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

రవి హైబ్రిడ్స్ అధినేత మన్నేపల్లి రవి చదివింది ఇంజనీరింగ్, అయినప్పటికీ ఆయనలోని ప్రతిభా పాటవాలు ఐఏఎస్ ఆఫీసర్ అయ్యే అవకాశం ఉన్నదని, అయినప్పటికీ ఆయన వ్యవసాయదారుడుగా అధిక అధికోత్పత్తి సాధించే హైబ్రిడ్ విత్తనాలను తయారు చేస్తూ దేశంలోనే నెంబర్ వన్ హైబ్రిడ్ విత్తన సంస్థగా రవి హైబ్రిడ్ విత్తన సంస్థ ఎదిగింది. అలాంటి వారికి ప్రభుత్వం నుండి సహకారం అందిస్తామని, ఆ సంస్థకు సహకారం అందించడం అంటే అది నేరుగా రైతులకే అందించినట్టు అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లోని రవి హైబ్రీడ్ సంస్థ వారి వ్యవసాయ క్షేత్రాన్ని రాష్ట్ర మంత్రి ఇటీవల సందర్శించారు. ఈ సందర్భంగా రవి విత్తన సంస్థ రూపొందించిన పలు విత్తన ఫల సాయాన్ని రిశీలించారు. క్షేత్రంలో వ్యవసాయ క్షేత్రంలో పండించిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా రవి కుటుంబంతో తుమ్మలకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. రవి హైబ్రిడ్ విత్తన సంస్థ అధినేత మన్నేపల్లి రవి చేస్తున్న వ్యవసాయంలో చేస్తున్న కృషిని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రవి హైబ్రిడ్ సంస్థకు సహకారం అందించడం అంటే అది రైతుకు అందించినట్టేనని స్పష్టం చేశారు. మిర్చిలో 3000 రకాలు, టమాటాలో 450 రకాలు ఇతర కూరగాయల్లో అధిక దిగుబడి నిచ్చే అనేక రకాలను రూపొందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలోని రాష్ట్రం, ఆ రాష్ట్రంలోని భూమి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విత్తనాలు తయారు చేసి రైతులను రాజులుగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్న రవి బుజం తట్టారు. తన వ్యవసాయ క్షేత్రంలో సైతం రవి హైబ్రిడ్స్ వారు రూపొందించిన "సూపర్ హనీ పుచ్చ రకాన్ని" సాగు చేసి అధిక దిగుబడి సాధించామని, అధిక ఆదాయం వచ్చిందని ఈ సందర్భంగా తుమ్మల గుర్తుచేశారు. గత 14 సంవత్సరాలుగా మిరప పరిశోధనలో హైబ్రిడ్ విత్తనాలు రూపొందించి రైతు నేస్తంగా నిలబడ్డా రవి సేవలు దేశానికి ఎంతో అవసరమన్నారు. ఇదే విధంగా రైతు సేవలో కొనసాగాలని కోరారు.

ఎన్టీఆర్ రైతు మిత్ర అవార్డు..మన్నేపల్లి రవి

తక్కువ పెట్టుబడి, సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసి అధిక దిగుబడి సాధించే రైతులను ప్రోత్సహించేందుకు రవి హైబ్రిడ్ విత్తన సంస్థ ఈ ఏడాది నుండి ప్రతి సంవత్సరం ఎన్టీ ఆర్ రైతు మిత్ర అవార్డు కింద క్యాష్ ప్రైజ్ మనీ అందజేయడం జరుగుతుందని రవి హైబ్రీడ్ సంస్థ అధినేత మన్నేపల్లి రవి మంత్రి సమక్షంలో ప్రకటించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి నిచ్చే హైబ్రిడ్ వంగడాలు వాడ డం మంచిదని, అలాంటి రైతులను ప్రోత్సహించేందుకు "ఎన్టీ ఆర్ రైతుమిత్ర అవార్డు" ద్వారా రైతులను ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. అవార్డు కింద అత్యు త్తమ రైతు మొదటి బహుమతిగా రూ.3లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.2 లక్షలు, తృతీయ బహుమతిగా రూ.1 లక్ష అందజేయనున్నట్లు ప్రకటిం చారు. ఇలాంటి ప్రోత్సా హాలతో రైతులు ఉత్సాహంగా వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్తారని, దేశానికి అన్నం పెట్టే రైతులు నిలబడతారని రవి అశాభా వం వ్యక్తం చేశారు. అనేక అవార్డులు అందుకున్న ఆయన నేడు అవార్డు, రివా ర్డు ప్రకటించడం వెనుక ఆయన కృషి, పట్టుదల, కార్యదీక్షత కనిపిస్తుంది.

వందలాది మందికి ఉపాధి....

మన్నేపల్లి రవి వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారు. రవి హైబ్రిడ్జ్ విత్తన సంస్థలో విత్తనాలు తయారు చేసే కార్మికులకు సలహాలు ఇచ్చేందుకు 500 మంది ఇక్కడ ఉపాధి పొందుతుంటారు. వీరితోపాటు 15 మంది పిహెచ్‌డి ప్లాంట్ బ్రీడర్స్‌గా సైంటిస్టులు ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. 30 మంది ఎగ్రికల్చర్ బీఎస్సీ, ఎం ఎస్సీ చేసిన వారు పరిశోధకులుగా పనిచేస్తున్నారు. మన్నేపల్లి రవి కుమారుడు రాజా శ్రీహర్ష కూడా వ్యవసాయ రంగంలో తండ్రికి చేదోడు వాదోడుగా పనిచేస్తున్నాడు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జెనెటిక్ ప్లాంట్ బ్రీడింగ్‌లో కోర్స్ పూర్తి చేశాడు. ప్రస్తుతం సుజాతనగర్ వ్యవసాయ క్షేత్రంలో విత్తన పరిశోధనలో భాగస్వామ్యంగా ఉన్నారు. ప్రతి ఏడాది వ్యవసాయ రంగ శాస్త్రంలో విద్యార్థులు ఈ క్షేత్రాన్ని సందర్శించి విత్తన పరిశోధన నూతన పద్ధతుల గురించి తెలుసుకున్నారు.

ప్రముఖుల సందర్శించారు...మన్నేపల్లి రాజా శ్రీహర్ష

సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్స్ విత్తన క్షేత్రాన్ని రాజకీయ ప్రముఖులు సందర్శించారు. రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రవి హైబ్రిడ్జ్ విత్తన సంస్థ రూపొందించి, వారి వ్యవసాయ క్షేత్రంలో ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్న పలు పంటలను పరిశీలించారు. పంటల ఫలసాయాన్ని నేరుగా పరిశీలించి అభినందనలు తెలిపారు. రాజకీయ ప్రముఖులకు మన్నెపల్లి రాజా శ్రీహర్ష పంటల సరళి, సాగు విధానం వివరించారు. ఏ పంట అయిన అధిక దిగుబడి రావాలంటే నాలుగు అంశాలు కీలకం అంటారు. హర్ష. విత్తనాల ఎంపిక, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణ, మార్కెటింగ్ ముఖ్యమైనవిగా భావిస్తారు. మంచి విత్తనం పంట అధిక దిగుబడికి దోహదపడుతుందంటారు. నేల తీరు, వ్యవసాయ సీజన్ పట్టి సాగు చేయాలి. మార్కెట్ డిమాండ్ ఉన్న కూరగాయలు, పంటలు పండిస్తే రైతు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తాడని గట్టిగా నమ్ముతాడు. మిత భాషిగా ఉన్న మన్నెపల్లి హర్ష ఆధునిక వ్యవసాయ సాగులో ఐకాన్‌గా ఎదిగారు... కాలిపోర్నియాలో జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ సబ్జెక్టును చదివిన శ్రీహర్ష వ్యవసాయం దండగ అని చెప్పుకున్న రైతులకు సమాదానం చెప్పారు. రవి హైబ్రిడ్జ్ విత్తనాల ద్వారా అధిక దిగులు సాధించి, ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్నారని, వ్యవసాయం ఎంతో మెండుగా ఉందని చెప్తున్నారు. సాగు విధానంలో నూతన మార్పులు తీసుకురావాలన్న మన్నెపల్లి రవి, అతని కుమారుడు శ్రీహర్ష సంకల్పం కొత్త వ్యవసాయ విధానానికి తెరలు తీసింది...ఆధునిక వ్యవసాయ పద్ధతులు.....హైబ్రిడ్ విత్తనాలు సాగుతో..వ్యవసాయ రంగంలో మెరుగైన మార్పులు తీసుకువచ్చి మరిని విజయాలు సొంతం చేసుకుకోవాలని ఆశిద్దాం.

సరైన మోతాదులోనే పెస్టిసైడ్స్ వినియోగం

- తిరుమల ఫెర్టిలైజర్స్ అధినేత ఎస్‌వీ మురళీకృష్ణ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



సరైన పద్ధతిలో ఎరువులు, పురుగుమందులు వాడితేనే పంటల సంరక్షణతో పాటు భూసారాన్ని కూడా రక్షించుకోవచ్చని తిరుమల ఫెర్టిలైజర్స్ అధినేత ఎస్‌వీ మురళీకృష్ణ తెలిపారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. చీడపీడల వ్యాప్తి నివారణలో ఏ మందు పడితే ఆ మందు వాడటం వల్ల ప్రయోజనం ఉండకపోగా నష్టం జరుగుతుందన్నారు. పంటకు సోకిన తెగుళ్ల ఏంటి? వాటికి ఏ మందు వాడాలో వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తారు...ఆ మందులు వాడటంతోనే ప్రయోజనం ఉంటుందన్నారు. బ్రాండెడ్ కంపెనీల పురుగుమందులు మాత్రమే వాడాలన్నారు. ఎరువుల విషయంలోనూ ఇలాంటి జాగ్రత్త అవసరం అన్నారు. మందు ఏదైనా పంట ఉత్పత్తి పూర్తిగా ముగిసే వరకు బిల్లులు భద్రంగా ఉంచుకోవాలన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించి...లాభాలు గడించాలని ఆకాంక్షించారు.







ఆన్‌లైన్ సేఫ్ కాదు...

- ఎరువులు, పురుగుమందులు, విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు
- ప్రిన్సిపల్ సర్టిఫికెట్‌ను చూడట్లేదు
- ఆన్‌లైన్‌లో మోసాలు దాగున్నాయి...
- ఉషశ్రీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత బోడేపూడి నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆన్‌లైన్‌లో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు 10నుంచి 15 శాతం వరకు తగ్గవచ్చు...కానీ ఇదీ అత్యంత ప్రమాదకారి అని ఉషశ్రీ ఎంటర్‌ప్రైజెస్ అధినతే బోడేపూడి నాగేశ్వరరావు సూచించారు. ఆన్‌లైన్ విత్తనాలకు ఎలాంటి ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకుండానే ఆన్‌లైన్‌లో విత్తనాలు సరఫరా చేసే అవకాశం ఉన్న దృష్ట్యా మోసానికి ఆస్కారం ఉందన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు నాగేశ్వరరావు మాటల్లోనే...

ఆన్‌లైన్‌లో తెప్పించుకొని ..

ఆన్‌లైన్‌లో విత్తనాలు తెప్పించుకొని రైతులు మోసానికి గురవుతున్నారు. చాలామంది అవగాహన రాహిత్యంతో తక్కువ ధరలకు వస్తున్నాయి కదా..! అని డూప్లికేట్‌లను తెప్పించుకుంటున్నారు. ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకుండా ఆన్‌లైన్‌లో వ్యాపారం సాగుతుండటంతో రైతులు మోసపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే 40-60 రేషియోలో ఆన్‌లైన్, సాధారణ వ్యాపారాలు కొనసాగుతున్నాయి.

మిర్చి సాగు తగ్గేలా ఉంది...


గతేడాది చీడపీడలవ్యాప్తి అధికంగా ఉండటం, తామర నల్లితో రైతులు అవస్థలు పడ్డారు. ఎలాంటి మందులు పిచికారీ చేసినా పురుగు వ్యాప్తి తగ్గకపోవడం, మిర్చికి తగిన రేటు లేకపోవడం తదితర కారణాలతో రైతులు మిర్చికన్నా ఈ ఏడాది పత్తి, ఇతరత్ర పంటలపై మోజు చూపుతున్నారు. రైతులు చాలా జాగ్రత్తగా ఖర్చులు చేస్తున్నారు. రిటైల్ వ్యాపారులు సైతం ఈ ఏడాది ఆర్థిక ఒడిదొడుకులను ఎదుర్కొన్న ఉదంతాలు ఉన్నాయి.

యూరియా వాడకం ఎక్కువైంది..

గత కొంతకాలంగా యూరియా వాడకం ఎక్కువైంది. 60-40 రేషియాలోనే దీన్ని వాడాల్సి ఉన్నా మోతాదుకు మించి రైతులు వినియోగిస్తున్నారు. ఈ సంవత్సరం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

సోషల్ మీడియాను నమ్మితే...

ఇటీవలి కాలంలో సోషల్ మీడియా విప్లవం వ్యవసాయరంగాన్నీ కమ్మేసిందని, ఇది కొంతమేరకు ఉపయుక్తమే అయినా యూట్యూబ్‌లను నమ్మి మోసపోవద్దు. కొన్ని యూట్యూబ్‌లు లేని ఉత్పత్తిని ఉన్నదిగా చూపించి రైతులను మోసం చేస్తున్నారు. కొద్దిమంది రైతులు నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి మోసపోతున్నాన్నారు. 'మెరిసేదంతా బంగారం కానట్లు' యూట్యూబ్‌లలో చూపించే సాగుకు సంబంధించిన అంశాలన్నీ నిజం కాదనే విషయాన్ని గ్రహించాలి. బ్రాండెడ్ కంపెనీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే కొనుగోలు చేయాలి. మా ఎంటర్‌ప్రైజెస్‌లో నూజివీడు సీడ్స్, బేయర్, బీఏఎస్‌ఎఫ్, డ్యూపాంట్, సల్ఫర్‌మిల్స్, మోన్‌శాంటో తదితర అన్ని ప్రముఖ కంపెనీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరసమైన ధరలకు లభిస్తున్నాయి. రైతుల నమ్మకాన్ని నిలబెట్టేలా తమ సర్వీసు అందిస్తున్నాం.



నాణ్యతకు ప్రాధాన్యం

- కిన్నెరసాని ఆగ్రోస్ ప్రై.లిమిటెడ్ ప్రొ॥ ఎన్.బాబూరావు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



రైతు శ్రేయస్సుకు తమవంతు తోడ్పాటు నందిస్తున్నట్లు కిన్నెరసాని ఆగ్రోస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రొఫరైటర్ ఎన్.బాబూరావు తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందిచడంలో ముందుంటామన్నారు. ముంబయి, హైదరాబాద్ ఏరియాస్ ఆగ్రో లిమిటెడ్‌గా వ్యాపారలావాదేవీలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. నాణ్యమైన సీడ్స్‌కు పెట్టింది పేరుగా తమ సంస్థ నిలస్తుందన్నారు. లాభాల కన్నా రైతు శ్రేయస్సు మిన్నగా వ్యాపారం చేస్తున్నామన్నారు. రైతులు ఆశించిన దిగుబడులు సాధించి సంతృప్తిగా ఉన్నప్పుడే తమకు నిండైన సంతోషం అని తెలిపారు.







నేరుగా వరి విత్తడం రైతులకు లాభదాయకం

- మండల వ్యవసాయ అధికారి ఆర్. వాణి

నవతెలంగాణ-కూసుమంచి

వానాకాలంలో వరి వేయవలసిన రైతులందరూ వరి నేరుగా విత్తె పద్ధతులైన వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు ద్వారా నేరుగా వరి విత్తడం పద్ధతులను అవలంభించడం ద్వారా రైతులకు లాభసాటిగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారిణి ఆర్.వాణి రైతులకు సూచించారు. నవతెలంగాణ తెలుగు దినపత్రిక వ్యవసాయ రంగ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆమె నవతెలంగాణ దినపత్రికతో మాట్లాడారు. ఈ వానాకాలంలో వరి వేయవలసిన రైతులందరూ నేరుగా విత్తె



పద్ధతులైన వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు ద్వారా నేరుగా వరి విత్తడం పద్ధతులను అవలంబించడం శ్రేయస్కరిమని తెలిపారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని, కూలీల కొరతను అధిగమించవచ్చని తెలిపారు.

ఆయిల్‌పామ్‌పై అధిక దృష్టి

- కూరగాయల సాగునూ పెంచుతాం..
- సబ్సిడీతో డ్రిప్ పరికరాలు... అంతర్‌పంటలకూ సబ్సిడీ
- ఖమ్మం జిల్లా ఉద్యాన అధికారి బీవీ రమణ



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ఆయిల్‌పామ్‌పై అధిక దృష్టి పెట్టిందని ఖమ్మం జిల్లా ఉద్యానశాఖ అధికారి బీవీ రమణ తెలిపారు. ఈ ఏడాది 11,500 ఎకరాల్లో నూతనంగా ఈ పంటను సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు చెప్పారు. దీనిలో ఆయిల్‌ఫెడ్ 7,500 ఎకరాలు, గోద్రేజ్ 4వేల ఎకరాల్లో సేద్యం చేస్తాయని తెలిపారు. 'నవతెలంగాణ' వ్యవసాయ సంచికకు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ఆయిల్‌పామ్‌కు భారీగా సబ్సిడీలు...

ఆయిల్‌పామ్‌కు భారీగా సబ్సిడీలు లభిస్తున్నాయి. రూ.193 విలువ చేసే ఒక్కో మొక్కపై రూ.173 సబ్సిడీ పోను కేవలం రూ.20కే రైతులకు లభిస్తున్నాయి. ఎకరానికి 57 మొక్కలు కేవలం రూ.1,140కి మాత్రమే లభిస్తున్నాయి. కేవలం మొక్కలపైనే రూ.9,860 సబ్సిడీ లభిస్తోంది. అంతర్‌పంటల సాగుకు ఎకరానికి రూ.2,100, ఎరువులకు మరో రూ.2,100 చొప్పున మొత్తం రూ.4,200 సబ్సిడీ పొందవచ్చు. ఈ సబ్సిడీలను నాలుగేళ్ల పాటు పొందవచ్చు. డ్రిప్ పరికరాల కోసం మరో రూ.22,500 సబ్సిడీ లభిస్తుంది.

ఆయిల్‌పామ్‌తో నెలనెలా ఆదాయం...

ఆయిల్‌పామ్‌తో నెలనెలా ఆదాయం పొందవచ్చు. ఐదో సంవత్సరం నుంచి దిగుబడి వస్తుంది. వరికి ఎకరానికి రూ.15వేల నుంచి రూ.20వేల వరకు లభిస్తే అదే ఆయిల్‌పామ్ ద్వారా ఎకరానికి రూ.లక్ష వరకు ఆదాయం లభిస్తుంది. టన్ను రూ.14,020 ప్రస్తుతం గెలల ధరగా ఉంది. 30 సంవత్సరాల పాటు ఈ ఆదాయం లభిస్తుంది.

ఆయిల్‌పామ్ నర్సరీలు...

జిల్లాలో గోద్రేజ్ కంపెనీ కొణిజర్ల మండలం గుబ్బగుర్తి, వైరా మండలం కొండవనమాలలో నర్సరీలను నిర్వహిస్తోంది. రెండుచోట్ల కలిపి 1.50 లక్షల మొక్కలు పెంచుతోంది. ఆయిల్‌ఫెడ్ సత్తుపల్లి సమీపంలోని రేగులపాడు వద్ద 5 లక్షల మొక్కలను పెంచుతోంది. 6.55 లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఎకరానికి మూడు చావు మొక్కల కింద ఇస్తారు.

డ్రిప్ పరికరాలకు రాయితీలు...

ఆయిల్‌పామ్, పండ్లతోటల్లో డ్రిప్ పరికరాలు అమర్చేందుకు ఈ ఏడాది రాయితీ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరుశాతం, బీసీ, సన్నకారు, ఓసీ రైతులకు 90శాతం, ఇతర రైతులకు 80శాతం రాయితీపై తుంపర్లు, బిందు సేద్యం పరికరాలు లభిస్తున్నాయి. సమగ్ర ఉద్యాన మిషన్‌లో భాగంగా పండ్లతోటలు, మల్చింగ్, పామ్‌పాండ్‌లకు సంబంధించి ప్రభుత్వం రాయితీలు ఇస్తోంది.

కూరగాయలపైనా దృష్టి

గతంలో జిల్లాలో దాదాపు 3000 ఎకరాల్లో కూరగాయ పంటలు పండించే వారు. అవి నానాటికి తగ్గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖతో కలిసి 1700 ఎకరాల్లో కూరగాయ పంటలు పండించేలా టార్గెట్ పెట్టారు. ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నాం.

కూరగాయ ధరలు తగ్గాలంటే..

కూరగాయ ధరలు తగ్గేందుకు ప్రభుత్వం వైపు నుంచి ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. వీటితో పాటు కోతుల బెడదను తగ్గించాలి. మార్కెట్ స్థిరీకరణ జరగాలి. ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలి. కోల్డ్‌స్టోరేజీలు, కోల్డ్‌వ్యాన్స్, సోలార్ ప్యానల్స్ వ్యాన్, పొలంలోనే కోల్డ్‌రూమ్స్ వంటివి నిర్మించాలి. ఇలాంటి కోల్డ్‌రూమ్స్‌లో 2–5 నెలల వరకు కూరగాయలను నిల్వ చేసుకోవచ్చు. ఆయిల్‌పామ్, కూరగాయల సాగుపై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో ఈ రెండు పంటలకు పలు రాయితీలు కల్పిస్తోంది. దీనిని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలి.

పారదర్శకంగా వ్యాపారం

- ఆన్‌లైన్ విధానంలో లైసెన్సింగ్
- మన లైసెన్స్‌ను మనం చూసుకోవచ్చు
- క్యూఆర్ కోడ్ కొడితే పూర్తిస్థాయి డేటా
- విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం నగర అధ్యక్షులు రామడుగు మనోహర్‌రావు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఆన్‌లైన్ లైసెన్సింగ్ విధానంతో పూర్తి పారదర్శకంగా విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యాపారం కొనసాగుతోందని డీలర్స్ అసోసియేషన్ ఖమ్మం నగర అధ్యక్షులు రామడుగు మనోహర్‌రావు పేర్కొన్నారు. ఆన్‌లైన్ విధానంలో మన లైసెన్స్‌ను మనం చూసుకోవడంతో పాటు ఇతరులు కూడా చూడవచ్చని తెలిపారు. 'నవతెలంగాణ' అగ్రి స్పెషల్‌ను పురస్కరించుకొని ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు మనోహర్‌రావు మాటల్లోనే...

పూర్తి పారదర్శకతతో...

ఆన్‌లైన్ లైసెన్సింగ్ విధానంతో పూర్తి పారదర్శకతతో వ్యాపారం సాగుతోంది. గత ఐదేళ్ల నుంచి ఆన్‌లైన్ ప్రక్రియ మొదలైంది. తొలుత రెండేళ్ల క్రితం ఎరువులు, ఆ తర్వాత గత ఏడాది విత్తనాలు, ఈ ఏడాది పురుగుమందుల లైసెన్స్‌ను ఆన్‌లైన్ చేశారు. ఆన్‌లైన్‌లోనే అప్లయి అయినా రెన్యూవల్ అయినా చేసుకునేలా వెసులుబాటు కల్పించారు.

క్యూఆర్ కోడ్ కొడితే అందుబాటులోకి...

సీడ్ కంపెనీలు క్యూఆర్ కోడ్ కొడితే దుకాణానికి సంబంధించి పూర్తిస్థాయి సమాచారం అందుబాటులోకి వస్తుంది. ప్రతి ఐదేళ్లకోసారి దుకాణాల లైసెన్స్‌ను రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. నగరంలో 80-90 దుకాణాలున్నాయి. అన్ని చోట్లా ఒరిజనల్ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు మాత్రమే లభిస్తాయి. ఎక్కడా నకిలీలకు తావులేదు.

ఉధృతంగా పర్యవేక్షణ...

ఈ ఏడాది ఉధృతంగా పర్యవేక్షణ కొనసాగింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయశాఖకు ప్రాతినిధ్యం వహిస్తుండటమో...మరేదైనా కారణమో తెలియదు కానీ ఈ సంవత్సరం వ్యవసాయశాఖ అధికారులు ఉధృతంగా పర్యవేక్షణ చేపట్టారు. ఈ ఏడాది దుకాణాల ముందు జిల్లా వ్యవసాయ అధికారి పేరిట బోర్డులు ఏర్పాటు చేసి దానిలో పలు రకాల జాగ్రత్తలను రైతులకు సూచించారు.

టార్గెట్ ప్రకారం...

ఈ ఏడాది పర్యవేక్షణ బాధ్యతలను టార్గెట్ ప్రకారం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి, ఏడీఏ, ఏవో ఇలా వరుసగా ఐదుసార్లు తనిఖీలు చేశారు. పాత కలెక్టర్ వీపీ గౌతమ్ రెండు, కొత్త కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఒకసారి సోదాలు చేశారు. స్టాక్ బుక్, స్టాక్‌బోర్డులు, గ్రౌండ్ స్టాక్ ఇలా అన్నీ పరిశీలించారు. సీజన్ ప్రారంభానికి ముందే సదస్సులు పెట్టి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. ఈ ఏడాది నకిలీ విత్తనాల ఊసు లేకుండా పూర్తి పారదర్శకంగా వ్యాపారం కొనసాగుతోంది.

పత్తి వైపే మొగ్గు

- వెంకటరమణ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ప్రొ॥ నలజాల వీరభద్రం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు మిర్చి కన్నా పత్తి వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నట్లు వెంకటరమణ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ప్రొఫరేటర్ నలజాల వీరభద్రం చెప్పారు. రైతుల శ్రేయస్సే లక్ష్యంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు వెంకటరమణ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ప్రొఫరేటర్ నలజాల వీరభద్రం తెలిపారు. నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు మాత్రమే విక్రయిస్తామని చెప్పారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మహికో, సెమినిస్, వ్యాగ్రోసీడ్స్, బయోసీడ్స్, యూఎస్ అగ్రీ సీడ్స్, బేయర్, లీడ్ బెటర్, రాశి నిర్మల్, మ్యాక్స్ సీడ్స్, అజిత్, నూజివీడు, యూపీఎల్ హైబెక్ సీడ్‌టెక్‌తో అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు తమ వద్ద లభిస్తాయన్నారు. విత్తనాలైనా..పురుగుమందులైనా నాణ్యమైన కంపెనీలు మాత్రమే విక్రయిస్తున్నామన్నారు. రైతులు ఆశించిన ప్రతి విత్తనాన్ని తెచ్చి ఇవ్వడం, వారు అడిగిన విత్తనాలే అమ్మడం తమ ప్రత్యేకతగా చెప్పుకొచ్చారు.

కోరిన విత్తనాలు లభ్యం

- లక్ష్మీవెంకటరమణ సీడ్స్ అధినేత ఏలూరి అశోక్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



నాణ్యతే ధ్యేయంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు లక్ష్మీవెంకటరమణ సీడ్స్ అధినేత ఏలూరి అశోక్ తెలిపారు. రైతులు కోరిన విత్తనాలు ఇస్తున్నామని చెప్పారు. అందుకే చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా రైతులు తమ వద్దకు వస్తారని తెలిపారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. తమ వద్ద అన్ని కంపెనీల నాణ్యమైన విత్తనాలతో పాటు పురుగుమందులు సరసమైన ధరలకు లభిస్తున్నాయన్నారు. విత్తనాలు అమ్మడంతోనే కాదు చివరి వరకు రైతుకు జవాబుదారీగా ఉండటం తమ ప్రత్యేకతగా చెప్పారు. విత్తనోత్పత్తులు వచ్చేంత వరకు బిల్లులు భద్రపరుచుకోవాలని సూచించారు. తామిచ్చిన విత్తనాలతో ఆశించిన దిగుబడులు సాధించిన రైతులు తిరిగి తమ దుకాణానికి వచ్చి హర్షం వెలిబుచ్చుతుండటం తమలో ఆనందం నింపుతుందన్నారు. అన్ని ప్రముఖ కంపెనీల విత్తనాలు తమ వద్ద లభిస్తున్నాయని తెలిపారు. హైబ్రిడ్ మిర్చి, పత్తి, వరి, మొక్కజన్న, సుబాబుల్, కూరగాయ విత్తనాలు తమ దుకాణంలో లభిస్తున్నట్లు చెప్పారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఖమ్మం

త్యాగానికి ప్రతీక మొహర్రం అని మాజీ బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మొహర్రం పండుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానానికి మొహర్రం ప్రతీకగా నిలిచిందంటూ ఆయన పేర్కొన్నారు.

ఏకాదశి పండుగ శుభాకాంక్షలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నామ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏడాది పొడవునా తెలంగాణ ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపే పండుగలకు తొలి ఏకాదశి ఆది పండుగ అని నామ అన్నారు. జిల్లా ప్రజలకు శుభాలను, ఆయురారోగ్యాలను అందించాలని నామ ప్రార్థించారు.

నీళ్లులేక పాలేరు జలాశయం వెలవెల

- భగీరథకు నీటి కష్టాలు...
- మరో రెండు రోజులలో డెడ్ స్టోరేజ్..?



నతెలంగాణ-కూసుమంచి

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. చాలా ప్రాంతాలలో, జలాశయాల్లో, కుంటల్లో వర్షపు నీరు చేరి కళకళలాడుతున్నాయి. కానీ మండలంలోని పాలేరు జలాశయంలో మాత్రం నీళ్లలేక వెలవెలపోతుంది. దీంతో మిషన్ భగీరథకు నీటి కష్టాలు తప్పేటట్టు లేవు..!. నాగార్జునసాగర్ నీటి పైన లేదా పాలేరు జలాశయం చుట్టుపక్కల ప్రాంతాలలో కురిసిన వర్షాలకు వచ్చే వరదల వల్ల పాలేరు జలాశయం నిండుతుంది. జలాశయానికి వరదలు, వర్షపునీళ్లు రాలేదు. దీంతో పాలేరు జలాశయంలో నీరు అడుగంటుపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో మూడు జిల్లాలకు మంచినీటిని అందించే పాలేరు రిజర్వాయర్ నేడు నీళ్ల లేక వెలవెలలాడుతోంది. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే మరో రెండు రోజుల్లో పాలేరు జలాశయం డెడ్ స్టోరేజ్‌కి చేరే అవకాశం ఉందని ఎన్ఎస్పి అధికారులు తెలిపారు. పాలేరు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగులు కాగా ప్రస్తుతం 6.6 అడుగులుగా ఉంది. ప్రస్తుతం ఉన్న నీళ్ళు మరో రెండు రోజుల వరకు భగీరథకు అందుతోంది. 4 అడుగుల స్థాయికి నీటిమట్టం పడిపోతే డెడ్ స్టోరేజ్‌కి చేరుకొని భగీరథ నీళ్ల అందే అవకాశం లేదని అధికారులు తెలిపారు.

మిషన్ భగీరథ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1728 గ్రామాలకు, ఉమ్మడి నల్గొండ జిల్లా 353 గ్రామాలకు, ఖమ్మం జిల్లాకు 358 గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో భగీరథకు నీళ్ల అందించే అవకాశం లేదని అధికారులు తెలిపారు.

ఉన్నతాధికారులకు సమాచారం అందించాం
ఎన్ఎస్‌పీ డీఈఈ మధు

ప్రస్తుతం జలాశయంలో 6.6 అడుగుల నీరు ఉంది. మూడు జిల్లాలకు మిషన్ భగీరథ కోసం 135 క్యూసెక్కుల నీటిని పంపిస్తున్నాం. ఇలానే కొనసాగితే మరో మూడు రోజులు వరకే నీళ్ల అందించే అవకాశం ఉంది. నాగార్జునసాగర్ నుండి భగీరథ కోసం నీటిని పంపించాలని ఉన్నతాధికారులకు తెలిపాం. త్వరలోనే నాగార్జునసాగర్ నుండి భగీరథకు నీళ్ల వస్తాయని ఆశిస్తున్నాం.



ఆదాయ పన్ను ఎగవేతదారులపై చర్యలు

- ఖమ్మం ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్

నవతెలంగాణ- ఖమ్మం

ఆదాయ పన్ను ఎగవేతదారులపై చర్యలుంటాయని ఖమ్మం ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీడీవోలకు ఆదాయపన్ను రిటర్న్ దాఖలుపై ఆదాయపన్ను అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపన్ను అధికారి మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయపన్ను ముఖ్య ఆదాయ వనరులని, ఆదాయపన్ను కింద వసూలయ్యే ప్రతి పైసా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చవుతుందన్నారు. త్రైమాసిక టీడీఎస్ దాఖలు తప్పనిసరి అని ఆయన అన్నారు. వేతన ఆదాయం కోసం ఫారం 24క్యూ, వేతనేతర ఆదాయం కొరకు ఫారం 26క్యూలో టీడీఎస్‌లు సమర్పించాలన్నారు. డీడీవోలు క్రిడెన్షియల్‌ను రహస్యంగా ఉంచాలని, ఎవ్వరికీ షేర్ చేయవద్దని ఆయన తెలిపారు. బోగస్ పత్రాలతో ఆదాయపన్ను ఎగవేతదారులపై ప్రాసిక్యూషన్‌తో పాటు, పెనాల్టీ అధిక మొత్తంలో ఉంటుందని, కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఆదాయపన్ను రిటర్న్ ఫారం 16ను జూన్ 15లోగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీడీవోలకు ఆదాయపన్నుకు సంబంధించి రిటర్న్, త్రైమాసిక, వార్షిక రిటర్న్ ఎప్పుడు సమర్పించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆదాయ పన్ను అధికారి చైతన్య, వివిధ శాఖల డీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



అసైన్డ్ పట్టా పేదలకు న్యాయం చేయండి

- ఎమ్మెల్యేకు బాధితుల వినతి

నవతెలంగాణ-కారేపల్లి

సింగరేణి మండలం కమలాపురం రెవిన్యూ గ్రామ పరిధిలో అసైన్డ్ పట్టా పొందిన పేదలకు భూమిని దక్కేలా న్యాయం చేయాలని బాధిత రైతులు మంగళవారం వైరా ఎమ్మెల్యేను మాలోత్ రాందాస్‌నాయక్ విన్నవించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన అసైన్డ్ పట్టా బాధిత రైతులు తమ గోడును విన్నవించారు. తమకు గత ప్రభుత్వాలు ఇచ్చిన పట్టా పాస్ బుక్ చూపుతూ పట్టా బుక్‌లు ఉన్నా భూమి సాగు చేయనీయకుండా అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. కమలపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెం.147లో 112 ఎకరాలు అసైన్డ్ భూమిలో 1995 సంవత్సరంలో చీమ్లాతండా, బొటితండాలకు చెందిన 18 మంది పేదలకు 80 ఎకరాలు, 2011లో మేకలతండా, దుబ్బతండా చెందిన పేదలతో పాటు లొంగిపోయిన నక్సల్స్‌కు పునరావాసం క్రింద ప్రభుత్వం 22 ఎకరాలను పంపిణీ చేసి అసైన్డ్ పట్టా ఇచ్చిందని రైతులు తెలిపారు. పేదలకు అసైన్డ్ పట్టాలిచ్చిన భూమిని గిరిజన భూస్వాములు, గిరిజనేతరులు ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు విన్నవించిన ఫలితం లేదని తమరు జోక్యం చేసుకోని న్యాయం చేయాలని ఎమ్మెల్యేను బాధితులు కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గుగులోత్ మంగ్యా, నందా, సఫావట్ రమేష్, అమ్మి, తిరుపతి, బుజ్జీ, ఈరు,ఎన్. వినోద్, శంకర్ తదితరులు ఉన్నారు.

కత్తులతో దాడి...ఇరువురికి గాయాలు

నవతెలంగాణ-వేంసూరు



కత్తులతో నడిరోడ్డుపై నరుక్కుని గాయాలతో చికిత్స పొందుతున్న సంఘటన మండల పరిధిలోని మర్లపాడు సెంటర్లో మంగళవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే భీమవరానికి చెందిన నడ్డి రవి, ఈసంపల్లి సురేష్ పాత కక్షలు ఉంచుకొని మంగళవారం సాయంత్రం మర్లపాడు సెంటర్లో నడ్డి రవి సురేష్‌పై కత్తితో దాడి చేయడంతో సురేష్‌కి భుజంపై గాయం అయింది. సురేష్ నడ్డి రవిని రాయితో దాడి చేయడంతో తలకు గాయం ఏర్పడింది. చికిత్స నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఎస్సై వీరప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు



విద్యాప్రమాణాల్లో మేటి కారేపల్లి కళాశాల

- ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-కారేపల్లి

విద్యా ప్రమాణాలలో రాజీ లేకుండా అనేక మంది ప్రతిభవంతులైన విద్యార్థులను కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల తీర్చిదిద్దిందని కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు. మంగళవారం జూనియర్ కళాశాలలో విద్యాదినోత్సవాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1982 స్థాపించిన జూనియర్ కళాశాల దాతల ప్రోత్సహంతో అధునిక హంగులతో విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో నభ్యసించిన అనేక మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారని కొందరు విదేశాలలో స్థిరపడ్డారన్నారు. ఉపాధి విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కారేపల్లి జూనియర్ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రతి ఏడాది సింగరేణి కాలరీస్ జీఎం బలరాంనాయక్, డోలమైట్ మైన్స్ సంస్థ జీఎం శివకుమార్ సహకారం, ఐఆర్ఎస్ సాధు నరసింహారెడ్డి వంటి ప్రముఖల ప్రేరణతో కళాశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-వైరాటౌన్

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని మంగళవారం స్థానిక వైరా తాహశీల్దర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఏర్రా బాబు మాట్లాడుతూ రేషన్ కార్డు, అలాగే ఇన్కమ్ టాక్స్, రెండు లక్షల బకాయిదారులను ముందే డబ్బులు చెల్లించాలని షరతులు పెట్టడం సరైనది కాదని, ఈ కండిషన్లను వెంటనే విరమించుకొని రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, ఏఐటిసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, రైతు సంఘం జిల్లా నాయకులు కొండా రామకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, ఎస్‌కే షరీఫ్, రమేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల యాజమాన్యంలో మెలకువలు పాటించాలి

నవతెలంగాణ-నేలకొండపల్లి



మోతాదుకు మించి రైతులు ఎరువులు వాడొద్దని, ఎరువుల యాజమాన్యంలో సరైన మెలకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని తోర్నాల రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం నేలకొండపల్లి రైతు వేదికలో ట్రయల్‌రన్‌లో భాగంగా రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు అందించారు. వానాకాలంలో వివిధ పంటల ఎరువుల యాజమాన్యం గురించి ఆమె రైతులకు వివరించారు. ఎరువులను సరైన పద్ధతిలో సరైన మోతాదులో వాడి ఖర్చు తగ్గించుకోవాలన్నారు. భాస్వరం ఎరువులను దుక్కిలో మాత్రమే వేయాలని నత్రజని, పొటాష్ ఎరువులను దుక్కిలో పై పాటుగా కూడా వేయాలని సూచించారు. వరిలో 20 కేజీల జింక్ సల్ఫేట్ దుక్కిలో వేయాలని, పంట మధ్యలో జింకు లోపం కనబడితే చెలామిన్ జింక్ వేయాలని సూచించారు. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొగిపురుగు, గొట్టాల పురుగుకు తప్పనిసరిగా వాడాలని సూచించారు. పసుపు పంటలో ఎరువుల యాజమాన్యం గురించి నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ పి శ్రీనివాస్ రైతులకు వివరించారు. పసుపు పంటలో కూడా ఎరువులను సరైన పద్ధతిలో వాడడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర, మాట్లాడుతూ నేలకొండపల్లిలోని రైతు వేదికలో ప్రతి మంగళవారం ఉదయం 9:30 గంటలకు జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో అన్ని గ్రామాల రైతులు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని డి.అరుణకుమారి ఏఈఓలు ఎం.దుర్గాభవాని, ఎం.రామకృష్ణ, బి.శిరీష, బి.శశిరేఖ, ఐ.ఉదయ్ కిరణ్, బి.వెంకటేష్ ఏ.అరవింద్ పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని నేలకొండపల్లి, చెరువుమాదారం, మంగాపురంతండా గ్రామాలలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణదారులు రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, అంతకుమించి అమ్మితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిఓఎస్ మిషన్ బిల్లు పుస్తకం, ఫిజికల్ బ్యాలెన్స్ సమానంగా ఉండాలని సూచించారు.

జీతల్లేక నాలుగు నెలలు

- ఆర్థిక ఇబ్బందుల్లో మిషన్ భగీరథ కార్మికులు

నవతెలంగాణ- కల్లూరు

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మిషన్ భగీరథ ఉద్యోగుల సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి గొర్రె పాటి వేణు, చింతలపాటి కృష్ణ. ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అసలే చాలీచాలని జీతాలు. నెలసరి జీతం అందినా కనీస దినసరి ఖర్చులకు కూడా సరిపోని పరిస్థితిలో కుటుంబ పోషణ కోసం ఉద్యోగ బాధ్యత నెరవేర్చుకుంటూ నిరంతరం కష్టపడుతున్న మిషన్ భగీరథ ఉద్యోగులకు నాలుగు నెలలు గడిచినా వేతనాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబం ఆర్థిక సంక్షోభంతో ఆకలితో అల్లాడిపోతున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని, ఎల్ అండ్ టి సంస్థ యాజమాన్యాలతో చర్చించి వేతనాలు అందించేలా కృషి చేయాలని కల్లూరు డివిజన్ బిఆర్‌టి యు ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి వేణు ప్రభుత్వాన్ని కోరారు. మిషన్ భగీరథ ఉద్యోగుల నుండి ప్రతినెల పిఎఫ్ 1500 నుండి 1800 వరకు కటింగ్ చేస్తున్నా ఎల్ అండ్ టి సంస్థ జీతాలు మాత్రం నెలనెలా ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. నెలల తరబడి ఆలస్యం చేయడం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కనీసం రోజువారి ఖర్చులకు కూడా పైసలు లేక ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భగీరథ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు చేరని పోషకాహారం

నవతెలంగాణ-కల్లూరు



గత మూడు నెలలుగా కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు పాలు, కందిపప్పు పోషకాహార వస్తువులు సరఫరా కాకపోవడంతో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం అందటం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలపై దష్టి సారించి చిరుప్రాయంలోనే పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో నిరుపేదల కుటుంబాలలో రక్తహీనత నివారణ, గర్భిణీలు, బాలింతలు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే పోషక ఆహారాన్ని అందించే దిశగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ నెలల వారీగా అంగన్వాడి కేంద్రాలకు రావాల్సిన పాలు, పప్పు, వివిధ రకాల విటమిన్‌తో కూడిన పదార్థాలను కేంద్రాలకు సక్రమంగా అందించకపోవడంతో ఈ సమస్య ఏర్పడుతుందని అంగన్‌వాడీ నిర్వాహకులు అంటున్నారు. ప్రతి కేంద్రానికి ఏదో ఒక వస్తువు తగ్గించడం, పూర్తిస్థాయిలో అందించకపోవడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంగా మారింది. అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో పలువురికి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా నెలవారీగా అందాల్సిన వస్తువులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, సక్రమంగా వస్తువులను అందించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

'సాఫ్ట్ స్కిల్స్'తోనే మెండుగా

ఉద్యోగావకాశాలు

- 'మిస్ట్' కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ
- ముగిసిన 'ఎంప్లాయిబిలిటీ' ట్రైనింగ్

నవతెలంగాణ-సత్తుపల్లి



ప్రస్తుత ఆధునిక పోటీ ప్రపంచంలో పుస్తక పఠనంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్, సాఫ్ట్ స్కిల్స్‌ను విద్యార్థులు అభివృద్ధి చేసుకోసుకోవడం ద్వారా ప్రభుత్వ, ప్రయివేట్‌రంగాల్లో కొలువులను సునాయాసంగా సాధించుకోవచ్చని మదర్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ అన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలైన కాగ్నిజెంట్, ఆక్సెంచర్, ఐబీఎం తదితర సంస్థల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంజినీరు ఉద్యోగ సాధనకు 'మాక్స్ స్కిల్స్ ల్యాబ్' వారి సౌజన్యంతో గత 20 రోజులుగా మిస్ట్ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్పొరేట్ ఎంప్లాయిబిలిటీ శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. మాక్స్ స్కిల్స్ సంస్థకు చెందిన డైరెక్టర్ ఎం.మహేశ్ కుమార్, ఆపరేషన్స్ మేనేజర్ ఎం.మనోజ్‌కుమార్, ప్రముఖ ట్రయినర్ సి హెచ్.ప్రవీణ్‌కుమార్, ఎ.జవహర్‌బాబు, కె.ప్రభాకరరావు విద్యార్థులకు టీసీఎస్ ఎన్‌క్వైట్ పరీక్షకు అవసరమైన శిక్షణను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ హరికృష్ణ జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ రామచంద్రరావు, ప్లేస్‌మెంట్ అండ్ ట్రయినింగ్ ఆఫీసర్ టి. రాఘవరాజు, వివిధ విభాగాల అధిపతులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

18న కమిషనరేట్ వద్ద
ధర్నా : ఏఐటీయుసీ

నవతెలంగాణ- ఖమ్మం

తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లోని కమిషనర్ రేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పిలుపు నిచ్చారు. మంగళవారం ఖమ్మం గిరి ప్రసాద్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్వోకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాద లక్ష్మీనారాయణ, ఏఎన్ఎంల బృందం తమ్మిశెట్టి ఉమారాణి, నాగమణి, రాజేశ్వరి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ శాసనమండలి కార్యదర్శి 'సూర్యదేవర'కు జిల్లాతో బంధం

- తండ్రి రామయ్య లెక్చరర్ కావడంతో కారేపల్లిలో విద్యాభ్యాసం
- తెలంగాణ శాసన మండలి కార్యదర్శిగానూ విధులు
- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సలహాదారుగానూ...అసెంబ్లీ కార్యదర్శిగానూ బాధ్యతలు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సూర్యదేవర ప్రసన్నకుమార్ ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సెక్రటరీ జనరల్‌గా కాంట్రాక్టు ప్రాతిపదికన నియమితులయ్యారు. ఈ మేరకు శాసనమండలి మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రసన్నకుమార్‌కు ఖమ్మం జిల్లాతో అనుబంధం ఉంది. తండ్రి రామయ్య ప్రభుత్వ అధ్యాపకులు కావడంతో జిల్లాలోని కారేపల్లి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుకున్నారు.

చట్టసభలపై అపార జ్ఞానం

చట్టసభలపై శాసనసభ, శాసనమండలి, ఇటు న్యాయవ్యవస్థపైనా ప్రసన్నకుమార్‌కు అపార జ్ఞానం ఉంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనమండలి సలహాదారుగా నియమించారు. గతంలో ఢిల్లీ అసెంబ్లీ సెక్రటరీగా, ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సలహాదారుగానూ సూర్యదేవర పనిచేశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌గా...లోక్‌సభ స్పీకర్ ఓఎస్డీగా...సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్యాలయ ఓఎస్డీగానూ ప్రసన్నకుమార్ వ్యవహరించారు. ఈ ఏడాది జనవరిలో తెలంగాణ అసెంబ్లీ సలహాదారుగా నియమితులయ్యారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారడంతో అప్పటి వరకు సెక్రటరీ జనరల్‌గా ఉన్న రామాచార్యులు రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో కాంట్రాక్టు పద్ధతిలో ప్రసన్నకుమార్‌కు శాసనమండలి సెక్రటరీ జనరల్ బాధ్యతలు అప్పగించింది.



చట్టసభలపై ఎంతో అనుభవం, జ్ఞానం ఉన్న సూర్యదేవరకు మరో ఉన్నతస్థాయి పోస్టు దక్కడంతో జిల్లాతో అనుబంధాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

సామ్యాతండాలో అనుమానాస్పదంగా వృద్ధురాలి మృతి

నవతెలంగాణ-కారేపల్లి



కారేపల్లి మండలం సామ్యాతండాలో వృద్ధురాలు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. సామ్యాతండాకు చెందిన గుగులోత్ సక్రి(65) కూలీ పనులకు వెళ్తుంది. భర్త గుగులోత్ సామ్యా విశ్రాంత సింగరేణి కార్మికుడు కొంత కాలం క్రితం మృతి చెందాడు. వీరికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. వీరికి వివాహాలు కావటంతో వారు వేరుగా ఉంటుండగా వృద్ధురాలు సక్రి ఒంటరిగా ఫించన్, కూలీ పైకంతో జీవిస్తుంది. ఈక్రమంలో మొహరం పండగకు సంబంధించి మొక్కులు తీర్చుకోవాలని తల్లి సక్రి కి బిడ్డలు ఫోన్ చేస్తున్నారు. ఫోన్ రింగ్ అవుతున్నా ఎంతకి ఎత్తక పోవటంతో కుమార్తెలు పక్కనే ఉంటున్న వారికి ఫోన్ చేసి సక్రి గురించి వాకబు చేశారు. దీంతో చుట్టు పక్కల వారు సక్రి ఇంటికి వచ్చి చూడగా వృద్ధురాలు ముఖంపై తీవ్రగాయాలతో రక్తపు మడుగులో మంచంపై పడి ఉంది. ఈవిషయాన్ని వృద్ధురాలి కుటుంబ సభ్యులకు తెల్పటంతో వారు పోలీసులకు కబురు చేశారు. సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి సంఘటన స్థలాన్ని చేరుకోని విచారిస్తున్నారు. వృద్ధురాలిని హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు.

చోరీ చేసిన దొంగను పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

మండల పరిధిలోని కట్టుగూడెం గ్రామం దగ్గర మంగళవారం ఉదయం సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ వాహన తనిఖీలు చేస్తున్న సందర్భంలో ఓ దొంగ పట్టుబడిన సంఘటన చోటు చేసుకుంది. సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం వాహన తనిఖీలు చేస్తుండగా పల్సర్ బైక్ ఆపకుండా స్పీడ్ గా వెళుతుండటంతో చాకచక్యంగా వెంబడించి ఓ వ్యక్తిని పట్టుకొని విచారించగా అతనది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణ జిల్లా వత్సవాయ మండలం పోలంపల్లి గ్రామం అని అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని బుర్గుగూడెం గ్రామంలో ఈ నెల 10 వ తేదిన తాళం వేసి వున్న ఓ ఇంట్లో బంగారం,10,000 రూపాయలు నగదు దొంగతనం చేసినాడు అని విచారణలో తేలిందని అన్నారు. దొంగతనం చేసిన వస్తువులను కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో అమ్ముకోవడానికి పోతున్న సందర్భంలో పట్టుకొని అతని దగ్గర నుండి 7 గ్రాములు బంగారం 10 వేలు నగదు రికవరీ చేసి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు పంపినాము అని తెలియజేసినారు.

కర్నె రవి పల్లె యాత్ర

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మంగళవారం పల్లె యాత్ర చేపట్టారు. మణుగూరు మండలంలోని ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీలో సాయంత్రం పల్లెయాత్ర ప్రారంభించారు. ప్రజలతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యాత్రలో బాగంగా ప్రజల యొక్క ప్రధాన సమస్యలైన సైడ్ డ్రైనేజీ, విద్యుత్ వీధి లైట్లు లేవు, విద్యుత్ లైన్లు , కుక్కలు విపరీతంగా పెరిగిపోయి రోడ్డుపై పోతున్న వారిని కురుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు చెప్పినారు. అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

- 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు

నవతెలంగాణ-ఖమ్మం

మనుషులు ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్ డయాక్సైడ్ విడుదల చేస్తారని,చెట్లు కార్బన్ డయాక్సైడ్ తీసుకుని ఆక్సిజన్ విడుదల చేస్తాయని 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు అన్నారు. మంగళవారం స్థానిక 8వ డివిజన్ వైస్సార్ నగర్‌లో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టమాట నారు, మొక్కలు బంతిపూల నారు, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సకాలంలో వానలు రావాలన్నా పంటలు పండాలన్న ప్రకృతి సమతౌల్యత అవసరమని ఆయన అన్నారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ, 8వ డివిజన్ కాంగ్రెస్ మహిళా ప్రెసిడెంట్ కొత్తపల్లి పుష్ప, శ్రీదేవి, మైబు పాల్గొన్నారు.

8 గ్రామాలలో వైద్య శిబిరాలు

నవతెలంగాణ-తల్లాడ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 8 గ్రామాలలో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించి రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ తెలిపారు. వర్షాకాలంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా, బాలపేట, అన్నారు గూడెం, గొల్లగూడెం, రెడ్డిగూడెం, కొత్త వెంకటగిరి, తెలగవరం, లక్ష్మీపురం, కల కుడిమ, గ్రామాలలో వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గృహ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుని క్లోరినేషన్ చేయాలని, తాగునీటిని కాచి చల్లార్చి తీసుకోవాలన్నారు. డాక్టర్ శ్రీకాంత్, గోపి మహేష్ కుమార్, విజయ్, నీష్మ, హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ, టీచర్లు, పాల్గొన్నారు.

కోట మైసమ్మ తల్లికి పూజలు

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ కోట మైసమ్మ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా మంగళవారం అభిషేకం నిర్వహించారు. తర్వాత కోట మైసమ్మ తల్లి రూపంలో దర్శనం ఇచ్చారు.

బెటాలియన్ నూతన కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన చటర్జీ

నవతెలంగాణ-సత్తుపల్లి రూరల్



సత్తుపల్లి బి-గంగారం 15వ బెటాలియన్ కమాండెంట్‌గా పీజేపీసీ చటర్జీ బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన సాధారణ బదిలీలో డీజీపి తెలంగాణ ఆఫీసు నుండి 15వ బెటాలియన్, సత్తుపల్లికి వచ్చి కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సహాయ దళాధిపతి ఎస్‌డీ రంగారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయకుండా తప్పించుకోడానికి మార్గదర్శకాలు : కొండబాల

నవతెలంగాణ-ఖమ్మం

రుణమాఫీ చేయకుండా తప్పించుకోటానికి తప్పుడు విధానాలతో మార్గదర్శకాలు విడుదల చేశారని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావులు ఆరోపించారు. మంగళవారం ఖమ్మంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు 2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 9 నెలలు అయినా ఇంతవరకు రుణమాఫీ చేయక పోగా, సాధ్యమైనంత ఎక్కువమందికి రుణమాఫీ చేయకుండా తప్పించుకోటానికి తప్పుడు విధానాలతో మార్గదర్శకాలను విడుదల చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వారం రోజులలో మొత్తం రైతు రుణాలను ఎటువంటి నిబంధనలు లేకుండా రద్దుచేసి, ఈ నెలాఖరు లోగా రైతులు అందరికీ తిరిగి రుణాలు ఇవ్వాలని తెలుగుదేశంపార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మహిళా అధికార ప్రతినిధి చుండూరు రాజరాజేశ్వరి, గుడిపుడి వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు దామా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పెగళ్లపాడులో అమ్మబాట-అంగన్వాడీ బాట

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పరిధిలోని పెగళ్ళపాడు గ్రామంలో గల అంగన్వాడీ చిన్నారులతో కలిసి అమ్మ బాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీటీసీ సభ్యులు సగ్గుర్తి కిషోర్ బాబు ర్యాలీని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లలో గల చిన్నారులకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని దాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గరికపాటి నాగరత్నమ్మ, మోదుగుల వీరమ్మ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటరమణ, సగ్గుర్తి వెంకట నారాయణ, వెలుగు గ్రామ సమైక్య మహిళ సభ్యురాలు మట్టగుంజ అలేఖ్య పాల్గొన్నారు.



రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

- సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ-కామేపల్లి

రైతు బంధు, రుణమాఫీ షరతులు లేకుండా రైతులందరికీ అందించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఒక మాట గద్దెనెక్కిన ఇంకో మాట మారుస్తుందనిఅన్నారు. ఎన్నికల ముందు చెప్పిన ఆరు గ్యారంటీలను ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే అమలు చేసి అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు నిలబడలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వింజం నాగభూషణం, శ్రీను గుండా వెంకటరెడ్డి, కాటినేని కృష్ణమూర్తి, కిన్నెర రామచంద్రయ్య, అడప ఉపేందర్, ఉప్పతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రయినేజీ నీరు



- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కల్లూరు

కల్లూరు మండల పరిధిలో లింగాల కాలనీలో నడిరోడ్డుపైనే పారిశుధ్యం పరుగులు తీస్తోంది. అయినా అధికారుల్లో చలనం లేదు. గత సర్పంచుల కాలంలో సమస్యలు ఉన్న పట్టించుకోలేదు. అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంటే దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు అనారోగ్యం పాలైన పరిస్థితులు కనపడతున్న అధికారులు తీరులో మార్పు రావడం లేదు. ఇప్పటికైనా వెంటనే ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి పరిష్కరించాలని కోరుతున్నారు.

రుణ మాఫీ జీవోను సవరించాలి

- తెల్ల రేషన్ కార్డు, పాస్ పుస్తకం, రెన్యువల్, రీ షెడ్యూల్ రుణాల్లో నిబంధనలు సవరించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- జీవో కాపీ దహనం

నవతెలంగాణ-వైరాటౌన్



రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.567, తేది.15-7-2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో తెల్ల రేషన్ కార్డు, పాస్ పుస్తకాలు, రెన్యువల్, రీ షెడ్యూల్, 2018 డిసెంబర్ 12 గడువు సవరించి 2 లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధి కలుగునట్లు సవరించాలని కోరుతూ మంగళవారం వైరా బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు జీవో కాపీ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్న వారందరిని ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింప జేయడం వల్ల కుటుంబంతో విడిపోయిన వారికి రుణమాఫీ వర్తించదని, ఆధార్ కార్డు, పాస్ బుక్ డేటా, పీడీఎస్ (రేషన్ కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింప చేశారు. ఆధార్ కార్డు లేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయని, పాసు పుస్తకాలకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలిందని, అలాగే రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారని, ప్రభుత్వ జీవో ప్రకారం ఆధార్ కార్డు, పాస్ బుక్, రేషన్ కార్డు ఉన్న వారికే వర్తింప జేశారు. వ్యవసాయం కోసం రుణం తీసుకున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (స్వయం సహాయక బృందాలు) జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించారని అన్నారు. వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల్లో ఉండి వచ్చిన వారే ఎక్కువని చెప్పారు. రీ-షెడ్యూల్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన చెబుతున్నదని, గతంలో కరువులు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణాలు 3, 5 సంవత్సరాల వాయిదాలపై రీ షెడ్యూల్ చేశారని, వీరికి రుణమాఫీ వర్తించదని, రెండు లక్షలకు మించి రుణం పొందిన వారు, రెండు లక్షలకు పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని నిబంధన పెట్టారని అన్నారు. గత 10 సంవత్సరాలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల అసలుకు మించి వడ్డీలు పెరిగాయని, చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014, 2018 రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేదని, అట్టి వారికి రుణం రెండు లక్షలకు పైగా ఉందని, వారు అప్పు చెల్లించ గలిగిన స్థితిలో లేరని, ప్రస్తుతం వానాకాలం పంటలు వేయడం ప్రారంభించడంతో రైతుల పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారని, జూన్-సెప్టెంబర్ మధ్య రెండు లక్షలకు పైగా ఉన్న అప్పు చెల్లించడం సాధ్యం కాదని, పీఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడించడం వల్ల చాలా మంది రైతులు రుణమాఫీ అర్హత కోల్పోతారని అన్నారు.

రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులు ఉన్నప్పటికీ బ్యాంకులు 43 లక్షల మందికి మాత్రమే అప్పులిచ్చాయని, పిఎం కిసాన్ పథకం కింద 31 లక్షల మందికే వర్తింపచేశారని, అందువలన పిఎం కిసాన్ డేటాను వర్తింప జేయడం వల్ల అర్హత కలిగిన వారు రుణమాఫీ పొందలేకపోతారని అన్నారు. 12-12-2018 నుండి 9-12-2023 వరకు ప్రకటించిన రుణమాఫీని వర్తింప జేయడానికి కొన్ని బ్యాంకులు జనవరి 2024 నుండి రుణాలను కొత్త రుణాలుగా రీ షెడ్యూల్ చేశాయని, గతం నుండి బ్యాంకులు "బుక్ అడ్జెస్టమెంట్" ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నాయని, అందువల్ల 9.12.2023 తర్వాత రీ-షెడ్యూల్ చేసిన రుణాలకు లేదా బుక్ అడ్జెస్టమెంట్ చేసిన రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలని బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఇందుకు అనుగుణంగా జీవోను సవరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య, మాడపాటి వెంకట్, మాదినేని శ్రీనివాసరావు, గుమ్మా నరసింహరావు, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, పాపగంటి రాంబాబు, తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసిన రాయల

నవతెలంగాణ-ఖమ్మం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హైదరాబాద్‌లో కలిసి, పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో సత్కరించారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి

ఎస్ఐ సాయికుమార్

నవతెలంగాణ-కామేపల్లి



మండలంలోని నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేస్తానని ఎస్సై సాయికుమార్ అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ. సాయికుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు శాంతికి నిలయంగా మండలాన్ని నిలిపేందుకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, తనకు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జడల రవి, నూరుద్దీన్, అంజి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లూరులో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మధిర

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పీహెచ్సీ దెందుకురు వైద్యులు డా.పృథ్వి రాజ్ నాయక్, రైట్ పాత్ హ్యూమానిటీ సెంటర్ ట్రస్ట్ సంయుక్తంగా ఇల్లూరు బీసీ ముస్లిం కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్ లో మంగళవారం ఉదయం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైట్ పాత్ హ్యూమానిటీ సెంటర్ ట్రస్ట్ బాధ్యులు ఎస్.కె మహబూబ్. సామజిక సేవకులు సిరాజుద్దీన్. జిలానీ, పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాటంతో కదిలిన యంత్రాంగం

- వారం రోజుల్లో గురుకుల
- పాఠశాల సమస్యలు పరిష్కరిస్తాం
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, 750 మంది విద్యార్థినీలు ఉన్న పాఠశాలకు సొంత భవనాలు, మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, వివిధ శాఖల అధికారుల దృష్టికి సీపీఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం తీసుకురావడంతో అధికార యంత్రాంగం దృష్టి సారించారు. గత ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా వీరభద్రం, పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్ లతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 750 మంది విద్యార్థినీలకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, పురుగుల బియ్యం అన్నం పెడుతున్నారని, ఆర్.ఓ.ఆర్ వాటర్ ప్లాంట్ చెడిపోయి 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టలేదని, వీధి లైట్లు లేక రాత్రిపూట పురుగులు, పాములు వస్తున్నాయని విద్యార్థినీలు, సీపీఐ(ఎం) బృందంతో తమ ఆవేదన వ్యక్తం చేయడంతో భూక్యా వీరభద్రం సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, వాటర్ ప్లాంట్ బాగు చేసి పరిశుభ్రమైన మంచినీరు అందించాలని, అధికారులను, సన్న బియ్యం సరఫరా చేయాలని స్థానిక తాహశీల్దార్ ను, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మెడికల్ క్యాంపు ఎర్పాటు చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మాలతిని కోరారు. సోమవారం ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. సోమవారం రాత్రి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సిపిఎం నేత భూక్యా వీరభద్రంతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో మరో భవనానికి విద్యార్థినీలను మార్చి మౌలిక వసతులు కల్పిస్తామని, ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా సీఐ నునావత్ సాగర్, ఎస్ఐ భాగ్యరాజు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చెరువులకు జలకళ

- రైతులు పూజలు

నవతెలంగాణ-వేంసూరు

బేతుపల్లి వరద కాలువ నీరు వేంసూరు మండలానికి చేరటంతో రైతులు ఆనందంతో మంగళవారం పచ్చ గన్నేరుకుంట వద్ద జల పూజ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కాలువ ద్వారా మండలంలో 57 చెరువులకు నీరు చేరనుంది, రైతులు ఇప్పటికే కాలువ ఆధారంతో వరి సాగు చేపట్టారు. కాలువ నిర్మాణానికి కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో టెనల్స్ నిర్మాణానికి కృషి చేశారని, వారి సహకారంతోనే నేడు మండలం సస్యశ్యామలంగా ఉందని అన్నారు. ముఖ్యంగా బేతుపల్లి కాలువ పూర్తి చేయడంలో తుమ్మల కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్రావు, ఫైజుద్దీన్, మేడ రమేష్, గంగరాజు, ఫక్రుద్దీన్, ఇమామ్ పాషా, తదితరులు ఉన్నారు.

వంగవీడులో ఘనంగా శీతల భవాని పండగ

నవతెలంగాణ-మధిర

మండలంలోని వంగవీడు గ్రామంలో బంజారాలు శీతల భవాని పండుగ మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తండాల సరిహద్దుల్లోని పొలిమేర కూడలి వద్ద శీతల భవాని ప్రతిష్ఠను ప్రతిష్ఠించి పురుషులంతా నంగారా వాయిద్యాలు వాయిస్తుండగా మహిళలు, యువతలు బోనాలతో ఆడిపాడారు.

41వేల తమలపాకులతో సాయినాధునికి అభిషేకం

నవతెలంగాణ-ఖమ్మం

గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా నగరంలోని గాంధీచౌక్ శ్రీ వర ప్రధాత షిర్డీసాయి మందిరంలో అల్లం రవికుమార్ బృందం వారిచే 41 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. శ్రీ సాయినాధునికి నాగవల్లి దళములతో 41వేల తమలపాకులతో అభిషేకం, పూర్ణహుతి, అర్చన, మన్యు పాశుపత సంక్షేప రామాయణ హెూమం, అల్లం రవికుమార్ బృందం వారిచే 41 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మెన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, సభ్యులు పాల్గొన్నారు.

గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ

నవతెలంగాణ-వైరాటౌన్

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్ తోటకూర ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ (ప్లాస్టిక్ నివారణలో) భాగంగా లగడపాటి చెంచయ్య జ్ఞాపకార్ధం వారి కుమారుడు లయన్ లగడపాటి ప్రభాకరరావు, లక్ష్మీరాజ్యం 6వ వార్డ్ కౌన్సిలర్ ఆర్థిక సహాయంతో 30 వేలు విలువ చేసే జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి చెప్పి జ్యూట్ బ్యాగ్ లు అందరు వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, జెడ్‌సి ఉండ్రు వరలక్ష్మి లగడపాటి కృపావతి, కాపా గోపాలరావు, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యురు రామకృష్ణ పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత అవసరమని ప్రతి ఒక్క ఇంటి ఆవరణలో ఎలాంటి వర్షపు నీరు నిల్వ లేకుండా నీటి కుళాయిలలో ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని, వర్షపు నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిలో దోమలు చేరి ఆ దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు సోకుతాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జ్వరం వచ్చినట్లయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ప్రమాదం జరుగుతుందని అన్నారు. మరి ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల చాలా జాగ్రత్త తీసుకోవాలని వారిని వర్షపు నీటిలో తడవకుండా చూడాలని వారి దుస్తులను ఎప్పటికప్పుడు మార్చాలని ఇంట్లో తాగునీరు గోరువెచ్చగా నీళ్ల వేడి చేసుకొని తాగాలన్నారు.



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ని కలిసిన తుమ్మల యుగంధర్

నవతెలంగాణ-ఖమ్మం

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు మంగళవారం ఐడీఓసీ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి, పెండింగ్ డెవలప్మెంట్ వర్క్స్ తదితర అంశాల గురించి జిల్లా కలెక్టర్‌తో తుమ్మల యుగంధర్ సుదీర్ఘంగా వారు చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే తన దృష్టికి వచ్చిన ఖమ్మం నియోజవర్గంలో వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు.

భద్ర 'గిరి' జనుల.. గుండెల్లో గోదావరి

పోడు భూములకు హక్కు పత్రాలివ్వాలి



- వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి
- 18న చలో కలెక్టరేట్
- టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపు

నవతెలంగాణ-చర్ల

సంవత్సరాల తరబడి సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఈ నెల 18న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని సత్యనారాయణపురం, బట్టి గూడెం, తిమ్మిరి గూడెం గ్రామాలలో ఆయన కలయ తిరిగి ఈ నెల 18వ తేదీన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు హక్కుపత్రాలు, త్రీఫేస్ విద్యుత్, సాగునీటి సౌకర్యం సాధన కోసం జరుగుతున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేలాదిమంది పోడు సాగుదారులు కదిలి రావాలని కోరారు. వలస ఆదివాసీలు గత 40 సంవత్సరాల నుండి మన ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బతుకుతెరువు కోసం రావడం జరి గిందని వారికి ఎస్టి కులం సర్టిఫికెట్లు, పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, ఆదివాసీ గ్రామాలకు కరెంటు సౌకర్యం సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు కారం నరేష్, మహిళా సంఘం నాయకురాలు తాటి నాగమణి, పుల్లయ్య, రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం పోడు సాగుదారులందరికీ పెండింగ్‌లో ఉన్న హక్కు పత్రాలు అందజేయాలని కోరుతూ ఈ నెల 18న తల పెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ పిలుపునిచ్చారు. 18న కలెక్టరేట్ ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య ఆధ్వర్యంలో ముసలమడుగు, ఫీరాయి గూడెం, పెదబండి రేవు, ములకనాపల్లి, మానుగట్ట తదితర గ్రామాలను పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాగే ఖాదర్ బాబు, సోయం వీరాజు, పాయం లక్ష్మయ్య, మడివి మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-మణుగూరు

మండలంలోని కూనవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేద వారు, వృద్ధులు ఈ శిబిరంను ఉపయోగించుకొని బీపీ, షుగర్ టెస్టులు చేపించుకొని ఉచితంగా మందులు తీసుకొని మీకు ఉన్న వ్యాధులు తగ్గించుకోవచ్చునని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీతో పాటు ఆయుర్వేద వైద్య డాక్టర్ పావని, ఎంల్‌హెచ్ పి.వెంకట లక్ష్మి, ఏయన్‌ఎం హెచ్.లక్ష్మి, ఆశా వర్కర్ కంగాల విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట భద్రతపై భద్రాద్రివాసుల ఆందోళన

- పునరావాస కేంద్రాలు కాదు శాశ్వత పరిష్కారం కావాలంటున్న ముంపు బాధితులు



ఫైల్



> ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం ఏజెన్సీ వాసుల గుండెల్లో గోదావరి భయం మొదలైంది. శిథిలావస్థకు చేరిన కరకట్ట భద్రతపై ఆందోళన చెందుతున్న లోతట్టు ప్రాంత ప్రజలు నిద్ర లేకుండా బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పరిస్థితి నెలకొన్నది. 2022లో వచ్చిన వరదల భయం ఇంకా ఈ ప్రాంత ప్రజలను వెంటాడుతున్న నేపథ్యంలో పాలకుల నిర్లక్ష్యం అధికారుల నిస్సాహిత మరోసారి భద్రాచలం ఏజెన్సీకి వరద ముప్పు తప్పదని స్పష్టమవుతుంది.

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వర్షపాతం అధికంగా నమోదవుతాదని వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలతో ఇప్పటికే ఎగువ ప్రాంతాల కురుస్తున్న భారీ వర్షాలతో ఈ ప్రాంత ప్రజల గుండెల్లో గోదావరి అలజడి మొదలైంది. ఒకవైపు తాలిపేరు ఉగ్రరూపం మరోవైపు శబరి ఎదురుపోటుకి తోడు పోలవరం ప్రాజెక్టు వద్ద కాపర్ డ్యాం నిర్మాణంతో భద్రాచలం పట్టణానికి ఈసారి వరద కష్టాలు అధికంగానే ఉంటాయని అధికారులే ఆందోళన చెందుతున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణంలోని కరకట్ట భద్రతపై పట్టణ వాసుల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి. 2022వ సంవత్సరంలో 75 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టంతో భద్రాచలం పట్టణం మూడు వైపుల నుండి జలదిగ్బంధంలో చిక్కుకోగా అప్పటి జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి యుద్ధ ప్రాతిపదికన సుమారు 3000 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించిన విషయం తెలిసిందే. అప్పటికి పట్టణంలోని కరకట్ట ఏ ప్రాంతంలో ఏ పక్క కోతకు గురవుతుందోనని నాలుగు రోజులపాటు ఇటు అధికార యంత్రాంగం స్థానిక ప్రజలు నిద్ర లేకుండా గడిపిన విషయం కూడా తెలియంది కాదు. వరద పరిస్థితిని తెలుసుకున్న అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సైతం భద్రాచలం పర్యటనకు వచ్చి కరకట్టపై సమగ్ర నివేదికను అధ్యయనం చేసి మరమ్మతులకు వెయ్యి కోట్లను కేటాయిస్తానని హామీ ఇచ్చి ఆ పనులు ప్రారంభం కాకుండానే మారిన రాజకీయ సమీకరణలో కేసీఆర్ ఓటమిపాలు కాగా నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం కరకట్ట పునర్ నిర్మాణ పనులపై దృష్టి పెట్టకపోవడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్నది. ప్రధానంగా పట్టణంలోని సుభాష్ నగర్ చట్ట దిగువ అయ్యప్ప కాలనీ, కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ వద్ద ఉన్నటువంటి స్లూఈజ్‌ల వద్ద భారీగా వరద నీరు లీకయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజనం పెట్టి చేతులు దులుపుకుంటున్న అధికారులపై లోతట్టు ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పునరావాస కేంద్రాలు కాదు శాశ్వత పరిష్కారం కావాలని డిమాండ్ చేస్తున్నారు. చట్టదిగో వద్ద ఏర్పాటు చేస్తున్న మోటర్లు కొన్ని సందర్భాలలో మొరాయించడంతో రాష్ట్ర నలుమూలల నుండి రామయ్య దర్శనానికి వస్తున్న భక్తులకు గోదారమ్మతో తిప్పలు తప్పవని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

స్లూఈజ్‌ల వద్ద కట్టుదిట్టమైన రక్షణ చర్యలు

ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్



భద్రాచలం పట్టణవ్యాప్తంగా 7 స్లూయిజులు ఉండగా మరొక రెండు ఎట్టపాక మండలంలో ఉన్నప్పటికీ వాటి పర్యవేక్షణ కూడా భద్రాచలం ఇరిగేషన్ అధికారులే చేపడుతున్నారు. ఇప్పటికే స్లూయిజుల మరమ్మతులతోపాటు వరద నీరు లీకై నివాస ప్రాంతాల్లోకి చేరకుండా ఉండేందుకు 20వేల ఇసుక బస్తాలనసు కూడా సిద్ధం చేశాం. అదేవిధంగా పట్టణంలోని విస్తా కాంప్లెక్స్ వద్ద 7.50 హెచ్పి మోటర్‌నుతో పాటు రెడ్డి సత్రం అశోక్ నగర్, కొత్త కాలనీ, సుభాష్ నగర్ 250 హెచ్పీ మోటాలను సిద్ధంగా ఉంచి ఎప్పటికప్పుడు ఇటు వర్షపు నీటిని గోదావరి నుండి లీకయ్యే నీటిని తోడేందుకు సిద్ధంగా ఉంచాం. కూనవరం రోడ్‌లో నిర్మిస్తున్న నూతన కరకట్ట జాతీయ రహదారుల అనుమతి రాని కారణంగా నిర్మాణం పూర్తికాని నేపథ్యంలో కొంతమేరకు నీరు వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ కూడా పట్టణంలోకి గోదావరి నీరు రాకుండా ఇసుక బస్తాలను సిద్ధం చేసి ఉంచాం. ఇరిగేషన్ సిబ్బంది కరకట్ట పరిసర ప్రాంతాలను 24 గంటల పాటు పర్యవేక్షిస్తూ పరిశీలిస్తున్నారు.

అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశాం



జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో భద్రాచలం పట్టణానికి గోదావరి ముంపు పొంచి ఉన్న నేపథ్యంలో అన్ని శాఖ అధికారులను సమన్వ యం చేస్తూ విపత్కర పరిస్థితి ఎదు ర్కునేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే లోతట్టు ప్రాంత ప్రజలను పునారావాస కేంద్రాలకు తరలిం చేందుకు పట్టణ వ్యాప్తంగా 10 పునరావస కేంద్రాలను గుర్తిం చాం. ప్రధానంగా పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ, చట్ట దిగు వ అయ్యప్ప కాలనీ, కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలలో వరద నీరు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం.ఇప్పటికే కలెక్టర్, పీవో, ఆర్డీఓ పలుమార్లు వరదలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 17వ తారీఖున వరద ప్రాంత మండల అధికారులతో కూడా మరోసారి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నాం.


- టి.శ్రీనివాస్ భద్రాచలం తహసీల్దార్

నాడు దేశ చరిత్రలో అతి పెద్ద ప్రమాదం

1938లో ఇల్లందు పూసపల్లి గనిలో విషవాయువు వెలువడి జీఎంతో సహా 120 మంది మృతి విశాదం

నేడు మోహర్రం





నవతెలంగాణ-ఇల్లందు

దేశానికి విద్యుత్ వెలుగులు అందించిన బ్రిటీష్ కాలం నాటి బొగ్గుట్టలో నాడు దేశ చరిత్రలో అతి పెద్ద ప్రమాదం చోటుచేసుకుంది. 1938లో ఇల్లందు (బొగ్గుట్ట)లోని పూసపల్లి గనిలో విషవాయువు వెలువడి జీఎంతో సహా 120 మంది మృతి విశాదం జరిగింది. ఆరోజే మోహర్రం. నేటికి 86 సంవత్సరాలు, 1889లో ఇల్లందు(బొగ్గుట్ట)లో బొగ్గు గనులు ఆవిర్భవించిన తర్వాత 47 సంవత్సరాల పాటు కార్మికులకు కనీస సౌకర్యాలు లేవు. చీకటి గుహల్లా ఉంటే బొగ్గుగనుల్లో పనులు నిర్వహించేవారు. క్యాపు ల్యాంపులు, విద్యుత్ దీపాలు లేవు. కిరోసిన్ దీపాల వెలుగులో పనిచేసేవారు. డ్రిల్లింగ్ మిషన్ సదుపాయాలు లేవు. గన్‌ఫౌడర్‌తో బ్లాస్టింగ్ చేసేవారు. గనుల్లో విపరీతమైన పొగ, వేడి ఉండేది. గాలి, నీరు, వెలుతురు మచ్చుకైనా కానరాలేదు. కార్మికుల బావిలో పనికి వెలితే తిరిగి వచ్చేదాకా కుటుంబాలు బిక్కుబిక్కుమని ఉండాల్సిందే. చేసే కష్టానికి ఇచ్చే బేదా, పావలా, చాలీ చాలని వేతనాలతో కార్మికులు దుర్భర దారిద్ర్యంలో జీవితాలను గడిపారు.

1938లో ఇల్లందు గనిలో విషవాయువు వెలువడి జీఎంతో సహా 120 మంది మృతి విశాదం

ఇల్లందు మండలంలోని పూసపల్లి గ్రామానికి వెళ్ళే రహదారిలో ఉన్న ఫ్లట్ ఇంక్లైన్ గనిలో 1938 సంవత్సరం మార్చి-12న శుక్రవారం మోహర్రం పండుగ రోజున చరిత్రలో మరిచిపోని విశాదం చోటుచేసుకుంది. భూగర్భగనిలో విషవాయువులు వెలువవడ్డాయి. విషవాయువుల బారిన కార్మికులు పడ్డారు. ఈ ప్రమాదంలో 120 మంది మృత్యువాత పడ్డారు. ఆనాడు దేశ చరిత్రలో బొగ్గు పరిశ్రమలో జరిగిన అతి పెద్ద ప్రమాదం. అప్పటి బ్రిటీష్ అధికారి, బొగ్గునుల జనరల్ మేనేజర్ ఆండ్రూస్, మరో ఇద్దరు అధికారులు అసన్, యంగ్‌లతోపాటు 117 మంది కార్మికులు మృతి చెందారు. వారి మృతదేహాలను వెలికి తీయడానికి వారం రోజులకు పైగా పట్టింది. ముగ్గురు అధికారులను కొత్తగూడెం సెయింట్ ఆంద్రూస్ చర్చిలో ఖననం చేయగా కార్మికుల మృత దేహాలను ఇల్లందు 24 ఏరియాలో ఒకే చోట సమాధి చేశారు. ఈ భయానక పరిస్థితిలో ఇల్లందు, కొత్తగూడెంలోని గనులను కొంత కాలంపాటు మూసివేశారు. స్వాతంత్ర్యానంతరం అధికారులు మళ్ళీ బావిని తెరిచారు. గ్యాస్ తీవ్రత తగ్గకపోవడంతో ఆనాటి నుండి నేటి వరకు నిరవధీకంగా మూసివేశారు.


గుర్తుగా నేటికి మొహర్రం రోజు, ఇల్లందులో ప్రతి శుక్రవారం వారాంతపు సెలవు

విశాద ఘట్టానికి గుర్తుగా ప్రమాదం జరిగిన రోజును వారంతపు సెలవుగా అధికారులు ప్రకటించారు. ఆనాటి నుండి సింగరేణి వ్యాపితంగా శుక్రవారం గనుల్లో సెలవు ప్రకటించారు. గత 11 సంవత్సరాల నుండి సింగరేణిలో ఈ పద్ధతి మార్చారు. ఆదివారం సెలవు దినంగా చేశారు. కానీ ఒక్క ఇల్లందులో మాంత్రమే నేటికి శుక్రవారం కార్మికులకు సెలవు దినంగా ఉంచారు. విశాధ ఘనకు గుర్తుగా మోహర్రం రోజున సింగరేణి వ్యాపితంగా నేటికి సెలవు దినగంగా యాజమాన్యం ఇస్తోంది.

చేతగాని చేష్టలతో అన్నదాతల్లో ఆందోళన

- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

నవతెలంగాణ-దమ్మపేట



అమలు కాని 420 వాగ్దానాలు ఇచ్చి ప్రజల్ని మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుమాలిన నిర్ణయాలతో అన్నదాతల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుందని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాలం వస్తున్నప్పటికీ ఇప్పటివరకు రైతు భరోసా పై స్పష్టమైన ప్రకటన కాంగ్రెస్ చేయలేదన్నారు. ఆగస్టు 15 లోపు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తానని ప్రగల్భాలు పలికి దేవుళ్లపై ఒట్టు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకో నిర్ణయం ప్రకటిస్తు రుణమాఫీ ప్రక్రియను అమలు చేయడానికి నానా తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. అనేక షరతులు విధిస్తూ రోజుకో ప్రకటన చేయడం వల్ల అన్నదాతల్లో ఆందోళన ఎక్కువైందని అన్నారు.

ఎటువంటి షరతులు లేకుండా రుణాలు పొందిన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయాలని అదే విధంగా కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. డీఎస్సీ వాయిదా కోసం నిరుద్యోగులు, విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తూ ఉంటే వాళ్ల తాలిబాన్ తీవ్రవాదులైనట్టు అక్రమ అరెస్టులు చేస్తూ యువతను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని, ఉద్యోగాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం కాక తప్పదని వారు అనుసరించే విధానమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు లాంటి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతుల్లో ఎక్కడ పేరు వస్తుందో అని అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని అన్నారు. వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కౌలు రైతులకు ఎటువంటి కొర్రీలు లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

సీతారామ ప్రాజెక్టు జలాలను ఏజెన్సీకి అందించాలి

- నీళ్లను సాధించుకునే వరకూ ప్రజలు ఐక్యంగా నిలవాలి
- జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్

నవతెలంగాణ-ఇల్లందు



సీతారామ ప్రాజెక్టు జలాలను భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు వర్తింపజేయాలని ఏజెన్సీ మండలాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, రోలపాడు చెరువును రిజర్వాయర్‌గా మార్చాలని తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లెందు అయితా ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలు నిర్వహించిన సదస్సులో వారు హాజరై ప్రసంగించారు. ప్రతి ఎకరానికి సాగునీరు అందించే ప్రాజెక్టుగా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు ఉంటుందని, అందులో భాగంగానే ఇల్లెందు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని కేసీఆర్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసిందన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను సాధించుకునే వరకు ప్రజల ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వి.కోటేశ్వరరావు, సీపీఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ నాయకులు కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడారు. ఏఐకెఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి మోకాళ్ళ రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా న్యూడెమోక్రసీ కార్యాలయం నుండి ఆమ్ బజార్ మీదుగా జగదంబ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు న్యూడెమోక్రసీల రాష్ట్ర, జిల్లా నాయకులు ఆవునూరి మధు, జడ సీతారామయ్య, మండల వెంకన్న, బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, తుపాకుల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వరదలపై అధికారులతో సమీక్షించిన ఆర్డీఓ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



గోదావరి వరదల సమయంలో ముంపునకు గురి అయ్యే మండలాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ నష్టం జరగకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి గోదావరి ముంపు ప్రాంతాలలో విధులు నిర్వహించే అధికారులు తీసుకోవలసిన ప్రత్యేక జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. మంగళవారం సబ్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారధ్యంలో గోదావరి వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏడు మండలాల తహసీల్దారులు, సెక్టరల్ అధికారులు పోలీస్ శాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోదావరి వరదలకు ముంపునకు గురి అయ్యే మండలాలు, గ్రామాలలో వరదలు ఎక్కువైనప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జాతీయ విపత్తుల స్పందన దళం తరపున ఏడు మండలాలలో విధులు నిర్వహించే వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై, అప్రమత్తంగా ఉండడానికి అవగాహన సదస్సులు నిర్వహించి, సలహాలు, సూచనలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రజలు కానీ పశుసంపద కానీ వరదల వల్ల నష్టపోకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నందున తప్పనిసరిగా జాతీయ విపత్తుల స్పందన దళం నిర్వహించే అవగాహన సదస్సులో వారు ఇచ్చే సలహాలు సూచనలను తూచా తప్పకుండా పాటించి మన విధులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ విపత్తుల స్పందన దళం కమాండర్ భూపేందర్ కుమార్, ఏడు మండలాల తహసీల్దారు, సీఐలు, ఎస్సైలు రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పేదలకు డబుల్ ఇండ్లు ఇవ్వాలి

- ఎమ్మెల్యే తెల్లంకి వినతి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి సమస్యలతో కూడిన వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లతలు మాట్లాడుతూ... భద్రాచలంలోని మనుబోతుల చెరువులో ఉన్న ప్రభుత్వ భూమిలో కుల మతాలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ పేదలంతా తాత్కాలిక గుడిసెలు ఏర్పాటు చేసుకొగా గత ప్రభుత్వ అధికారులు వచ్చి మీకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి గుడిసెలను తొలగించినట్టు తెలిపారు. ఇచ్చిన హామీ నెరవేర్చే లోపే ఎన్నికల కోడ్ రావడం వల్ల నిరుపేదలకు ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయిందని అన్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....సమస్యను త్వరితగతి పరిష్కరించేందుకు సంబంధించిన రెవెన్యూ డిపార్ట్మెంట్‌కి రెవెన్యూ శాఖ మంత్రికి విషయాన్ని తెలియజేసి పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి వెంకటేశ్వర్లు మాదిగ, ఉంగుటూరు వీరరాఘవ మాదిగ, కొప్పుల తిరుపతి మాదిగ, మంద నరేష్ మాదిగ, కొట్టేసాయి మాదిగ, మహిళా సమైక్య నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నేత లక్క రాజేశ్వరరావు మృతి

- నివాళులర్పించిన సీపీఐ(ఎం), కాంగ్రెస్, టీఎంఆర్పిఎస్

నవతెలంగాణ-ఇల్లందు





సీపీఐ(ఎం) పార్టీ పూర్వ డివిజన్ కమిటీ సభ్యులు, 13వ నంబర్ బస్తీ వాసులు లక్క రాజేశ్వరరావు సోమవారం రాత్రి మృతి చెందారు. వార్త తెలుసుకొని పార్టీ మండల నాయకత్వం, సీనియర్ నేత వరంగంటి రాజమొగిలి ఆయన భౌతిక కాయానికి ఎర్ర జెండా కప్పి, పూల మాలలు వేసి జోహార్లర్పించారు. అనంతరం పార్టీ ఏరియా ఇన్‌చార్జి ఆలేటి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడారు. లక్క రాజేశ్వరరావు చిన్నతనం నుండి పార్టీలో బస్తీ స్థాయి నుండి డివిజన్ స్థాయికి ఎదిగిన నేత అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను నిర్మించిన మహా నేతని కొనియాడారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, సర్వన్ కుమార్, వాసం రాము, ఆలేటి సంధ్య, వెంకటేశ్వర్లు, తాళ్లూరి పద్మ, మహమూద్, లక్ష్మణ్ పాసి, ఎన్ శ్రీనివాస్, మీనాక్షి, రాము పాసి, శ్రీను, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మెన్

లక్క రాజేశ్వరరావు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఇల్లందు మున్సిపల్ చైర్మెన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నేత

రాజేశ్వరరావు మృతి చెందిన ఈ విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు పెండ్యాల హరికృష్ణ ముదిరాజ్ మృతదేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల శ్యామ్ మాదిగ, శ్రీహరి నివాసం గ్రూప్ కమిటీ సభ్యులు బెల్లంకొండ శ్రీనివాస్, పెండ్యాల నరేష్, సయ్యద్ జియా, ఆలేటి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



యువత నక్సలిజానికి దూరంగా ఉండాలి

- డీఎస్పీ చంద్రభాను

నవతెలంగాణ-గుండాల

యువత నక్సలిజానికి దూరంగా ఉండాలని ఇల్లందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. మంగళవారం మండలంలోని సాయన పల్లి పంచాయతీకి చెందిన ఎలగలగడ్డ గ్రామాన్ని సందర్శించారు. అక్కడి గ్రామస్తులతో మాట్లాడుతూ యువత విద్య వైపు తమ దృష్టిని మరల్చాలని, చెడు మార్గం వైపు పయనించొద్దని తెలియజేశారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరు కనపడ్డా పోలీస్ వారికి తెలియజేయాలని చెప్పారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా, రవాణా చేసినా, కలిగియున్న, అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తమ బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ తెలియపరచవద్దని, అనవసరపు లింక్స్ మీద క్లిక్ చేయవద్దని, ఓటీపీ నెంబర్లు అపరిచితులకు తెలియజేయవద్దని తెలిపారు. అదేవిధంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. జులై ఫస్ట్ నుంచి అమల్లోకి వచ్చిన చట్టాల గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | జులై 17, 2024 | www.navatelangana.com

లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠినమైన చర్యలు

- జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్

నవతెలంగాణ పాల్వంచ



లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 ఆక్ట్ పీసీఅండ్‌పీఎన్‌డీటీ సంబంధించి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ వారు కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఎవరైనా ఈ యాక్ట్‌ను అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా సరైన కారణం లేకుండా అబార్షన్ నిర్వహిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని, కమిటీ నిర్ణయించింది. ఎవరికైనా పర్మిషన్ ఇస్తే అన్ని రకాల ధ్రువపత్రాలు సమర్పిస్తేనే వారికి పర్మిషన్ ఇవ్వాలని నిర్ణయించారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించుట కోసం ఐయిసీ మెటీరియల్ ప్రింట్ చేసి పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓఎంసీహెచ్ డాక్టర్ చైతన్య, డాక్టర్ అనూష, పార్వతి అడ్వకేట్, డాక్టర్ కోరా శ్రీ యాదవ్, ఎండీ అజ్గర్ హుస్సేన్, డీపీఆర్ఓ, ఎండీ, ఫైయాస్ మోహిద్దీన్ డిప్యూటీ, డెమో, పి.శ్రీనివాసరావు, డీపీఎంఓ టి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరి

- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ట్రాక్టర్ డ్రైవర్లు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ప్రతి ట్రాక్టర్‌కి నెంబర్ ప్లేట్లతో పాటు చుట్టూ రేడియం స్టిక్కర్లను ఉంచాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న పలు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ... జనాలు సంచరించే రోడ్ల పైన అతివేగంతో ట్రాక్టర్లు సంచరించద్దని హెచ్చరించారు అదేవిధంగా ట్రాక్టర్ డ్రైవర్లకి కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్ ఓనర్లు గాని డ్రైవర్ గాని వ్యవహరిస్తే కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ట్రాక్టర్లకు చుట్టూ రేడియం స్టిక్కర్లు అతికించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

- సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం భద్రాచలం డివిజన్ సీపీఐ కార్యాలయంలో పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడారు. జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు బాగా పడుతున్నాయని ముఖ్యంగా భద్రాచలంలో వర్షాల కారణంగా కాలనీలలో వర్షపు నీరు బాగా చేరి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, దోమల వల్ల డెంగ్యూ అనేక విష జ్వరాలు వస్తాయని అధికారులు వెంటనే స్పందించి భద్రాచలం పట్టణంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రతి కాలనీలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే, కుక్కిరేణి అశోక్ కుమార్, కంభం మెట్టు శ్రీనివాస్, సాగర్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

21న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-టేకులపల్లి

ఈ నెల 21న ఇల్లెందులో జరిగే తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్‌లు కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళవారం టేకులపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఇరవై లక్షలకు పైగా అనేక కేటగిరీలలో వాహనాలు నడుపుతున్న కార్మికులు ఆటో, మోటార్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరికి నేటి వరకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.నూనేశ్వర రావు, రేసు అంజయ్య, జగన్, మల్లేష్, శ్రీకాంత్, రమేష్, మధు, చంటి, సురేందర్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు 31 నెల ఏరియల్స్ ఇవ్వాలి

నవతెలంగాణ-మణుగూరు



మున్సిపల్ కార్మికులకు ఏరియల్ జులై 31 లోపల ఇవ్వాలని సీఐటీయూ మండల కమిటీ చేసింది. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి ఐదు రకాల డిమాండ్లతో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి మున్సిపల్ కార్మికులు సుమారు 70 మందికి 31 నెల ఏరియల్సు రాక ఇబ్బందులు పడుతున్నారని ఒక్కొక్క మనిషికి సుమారు రూ.30000 రావాలని ప్రభుత్వం తక్షణమే స్పందించి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతో పాటు కార్మికుల్ని పర్మనెంట్ చేయాలని వారు తెలియజేశారు. లేని పక్షంలో కార్మికుల ఆధ్వర్యంలో దీక్షలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఈశ్వరరావు, నాగేశ్వరరావు, దుర్గారావు, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తింపజేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్

జూలూరుపాడు : రాష్ట్రంలో వ్యవసాయ రుణాలు తీసుకున్న ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తింపచేయాలని, ఏదో ఒక వంకతో రుణమాఫీకి రైతులను దూరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయడం రైతాంగాన్ని మోసం చేయడమే అవుతుందని, తక్షణమే రుణమాఫీ మార్గదర్శకాలను సవరించాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం యాసా రోశయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు, కేంద్ర కిసాన్ సమ్మాన్ యోజన నిభందనలు పరిగణనలోకి తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ముందు వరంగల్ డిక్లరేషన్ పేరుతో రాష్ట్రంలో ప్రతి రైతుకూ 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పుడు 2018 డిసెంబర్ 12కు ముందు రుణం తీసుకున్న రైతులకు, రీషెడ్యూల్ చేసిన రుణాలను మాఫీ చేయం అనడం దారుణం అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, రైతుసంఘం నాయకులు యల్లంకి మధు, తాతా నరసింహారావు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, పత్తిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

మణుగూరు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేటు ఐటీలలో రెండో విడత ప్రవేశాల కోసం ఈ నెల 4నుంచి 15 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఇచ్చిన గడువు ఈ నెల 20 వరకు పొడిగించినట్టు జిల్లా కన్వీనర్ మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బదుగు ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని ఎలక్ట్రీషన్, ఫిట్టర్, డ్రాఫ్ట్ మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (కోప) కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 20లోగా సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవడానికి ప్రత్యేక సౌకర్యం కల్పించినట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. www.ititelangana.gov.in అనే వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఇటీవల సప్లమెంటరీలో పదవ తరగతి పాస్ అయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటి విడత దరఖాస్తు చేసుకొని సీటు రానివారు ఆప్షన్ పెట్టుకోవాలి అని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9440206990కు ఫోన్ చేసి తెలుసుకోవాలని తెలిపారు.

ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్‌ను కలిసిన ఆలపాటి

నవతెలంగాణ-దమ్మపేట



తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫామ్ రైతు సంఘం అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ మంగళవారం హైదరాబాదులోని ఆయిల్‌ఫెడ్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆలపాటి రాష్ట్రంలో పామాయిల్‌లో సాగు మరింత విస్తృతం చేయడానికి చర్యలు చేపట్టాలని అదేవిధంగా పామాయిల్ సాగు చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను రాఘవరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం రాఘవరెడ్డి మాట్లాడుతూ మీలాంటి అనుభవం ఉన్న రైతు నాయకులు సలహాలు సూచనలతో పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు మరింత తోడ్పడే విధంగా తాను కృషి చేస్తానని రైతులందరికీ సహాయ సహకారాలతో తెలంగాణ రాష్ట్రాన్ని పామాయిల్ సాగులో అంతర్జాతీయంగా కీర్తి గడించే విధంగా తాను ప్రణాళిక బద్దంగా వ్యవహరిస్తానని తెలిపినట్టు ఆలపాటి విలేకరులకు తెలియజేశారు.

సమస్యలకు నిలయంగా జిల్లా ఆస్పత్రి

- గుండె, కిడ్నీ, నరాల డాక్టర్ల కొరత
- ప్రభుత్వం మందుల సప్లై చేయక రోగులు ఇబ్బందులు
- సీపీఐ(ఎం) సర్వేలో వెల్లడి





నవతెలంగాణ-కొత్తగూడెం

సమస్యలకు నిలయంగా జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి ఉందని సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో పార్టీ బృందం మంగళవారం సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో ఉన్న సమస్యలు కుప్పలు, తెప్పలుగా వెలుగులోకి వచ్చాయని ఆయన తెలియజేశారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గుండె, కిడ్నీ, నరాల సంబంధించిన డాక్టర్ల లేరని అసలు విభాగమే హాస్పిటల్‌లో పనిచేయడం లేదన్నారు. దీనివలన గుండె, కిడ్నీ, నరాలకు సంబంధించిన సమస్య వస్తే ప్రజలు ఖమ్మం గాని, హైదరాబాదు లాంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల నుండి హాస్పిటల్‌కి మందుల సరఫరా లేదని, దీనివలన ప్రయివేటు మెడికల్ షాప్‌లను ఆశ్రయించి, డబ్బులతో మెడిసిన్స్ కొనుగోలు చేయాల్సి దుస్థితి దాపురించిందని వాపోయారు. డాక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అలాగే ఉన్న డాక్టర్లను మానిటరింగ్ చేయడంలో సూపర్డెంట్ వైఫల్యం ఉందని హాస్పిటల్స్‌లో కొంతమంది డాక్టర్లు సమయపాలన కూడా సక్రమంగా లేదని ఆరోపించారు. కిడ్నీ రోగుల డయాలసిస్ సెంటర్‌లో ఐదు మిషన్లు మాత్రమే ఉన్నాయని ఇంకా 35 మంది రోగులు వెయిటింగ్ లిస్టులో ఉన్నారని, వారందరూ కూడా ఇతర ప్రయివేటు హాస్పిటలను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుందని, అందుకని డయాలసిస్ బెడ్లను పెంచాలని, అలాగే సిబ్బందిని కూడా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో మంచినీటి సౌకర్యం సక్రమంగా లేదని, హాస్పిటల్ విస్తరించిన తర్వాత హాస్పిటల్ నుండి డ్రయినేజీ వాటర్ బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు ఏర్పడి మురుగునీరు నిల్వ ఉండి హాస్పిటల్ చుట్టుపక్కల రోడ్లమీదకు పారుతున్నాయని తెలిపారు. దీనివలన హాస్పిటల్ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చర్మ వ్యాధులు, కంటి వైద్యానికి సంబంధించి ఒక చిన్న రూమ్‌లో ఓపీ ఏర్పాటు చేశారని దీని వలన పేషెంట్లు, డాక్టర్ కూడా ఇబ్బంది పడుతున్నారని ఇది తమ దృష్టికి వచ్చినట్లు వారు తెలియజేశారు. రోజుకు సుమారు 500 మంది ప్రజలు హాస్పిటల్‌కి వస్తున్నారని, సరిగా నడవడం చేతకాని వారిని స్ట్రెచ్చర్ మీద తీసుకెళ్లాల్సుండగా అంత పెద్ద హాస్పిటల్‌లో కేవలం మూడు స్ట్రెచ్చర్స్ మాత్రమే ఉన్నాయని ఆరోపించారు. హాస్పిటల్ ఓపీ మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే చూస్తున్నారని, హాస్పిటల్‌లో మెడిసిన్ నాలుగు గంటల వరకే ఇస్తున్నారని, 24 గంటలు మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. నర్సు పోస్టులు 80కి పైగా ఖాళీలు ఉన్నాయని సర్వేలో తేలినట్లు చెప్పారు. తక్షణమే హాస్పిటల్ సమస్యలు పరిష్కారానికి నిధులు కేటాయించాలని, మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడడానికి సరైన వైద్య సదుపాయం అందించాలని, మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కమిటీ సభ్యులు డి.వీరన్న, సందకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, జలాల్, రామ్ చరణ్, మీనా, రాజ్యలక్ష్మి, ఉగం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ని కలిసిన జిల్లా సేవాలాల్ నాయకులు

నవతెలంగాణ-జూలూరుపాడు



వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ని జిల్లా సేవాలాల్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పాపకొల్లు గ్రామపంచాయతీలో పలు సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులను ఫోన్లో సంభాషించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాలాల్ నాయకులు ధరావత్ కాన్సిరాం, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రటరి కొదుమూరి కోటేశ్వరరావు, పాపకొల్లు ఎంపీటీసీ భానోత్ స్వాతి, మాజీ ఉపసర్పంచ్ నిమ్మటూరి కనకయ్య, కాంగ్రెస్ నాయకులు ధర్మరాజుల వెంకటనారాయణ, పూరేటి తిరుపతిరావు, మద్దిశెట్టి వంశీ, నిమ్మటూరి ముత్తయ్య, మద్దిశేటి సత్యనారాయణ, భూక్యా అమనాయక్, అజ్మీరా రాంబాబు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది బదిలీలను నిలుపుదల చేయాలి

- ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి
- పీవోకు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేయడం సరికాదని తక్షణమే బదిలీలను నిలుపుదల చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవోకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్నదని భద్రాచలం ఏజెన్సీకి కేంద్రంగా ఉందని అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆనాటి ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల కృషితో 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. 200 పడకల ఆసుపత్రిలో వైద్యులు నర్సింగు, పారామెడికల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో మొత్తం 207 పోస్టులు ఉండగా అందులో రెగ్యులర్, కాంట్రాక్టర్ ప్రాతిపదికన 117 మంది మాత్రమే పని చేస్తున్నారని అన్నారు. ఇంకా 90 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వైద్యులు 69కి గాను 17 మంది రెగ్యులర్గా, 23 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని ఇంకా 29 మంది డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, నర్సింగ్ పోస్టులు 53 మందికి 23 మంది మాత్రమే పనిచేస్తున్నారని మిగతా 39 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని బదిలీ చేయడం సరికాదని అన్నారు. తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల బదిలీలు నిలుపుదల చేసి ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, బండారు శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలి

- కారుణ్య నియామక ఉత్తర్వుల కార్యక్రమంలో జీఎం

నవతెలంగాణ-ఇల్లందు

రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ అయిన కార్మికుల వారసులకు మంగళవారం కార్యాలయంలో ఏరియా జీఎం ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణ అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను మరియు కుటుంబాన్ని పోషించాలని అన్నారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆర్‌జీ-3 ఏరియా భూగర్భ గనిలో పనిచేయుటకు నియామక ఉత్తర్వు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలి

నవతెలంగాణ-దమ్మపేట

ఎటువంటి కొర్రీలు లేకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని టీడీపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాత పహణీల మీద తీసుకున్న రుణాలు రద్దు చేయాలని, పాత పాసుబుక్కులు మీద తీసుకున్న రుణాలు రద్దు చేయాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణాలు రద్దు చేయాలన్నారు. రూ.2.50 లక్షలు ఉంటే పై రూ.50 వేలు కట్టాలని నిబంధన తీసేయాలని, రైతు భరోసా వెంటనే వేయాలి కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ అధ్యక్షుడు ఎండి వలీ భాష, తెలుగు రైతు మండల అధ్యక్షులు గడ్డిపాటి సత్యం, దమ్మపేట సొసైటీ ఉపాధ్యక్షులు కట్టం ఎర్రప్ప, కణతి లక్ష్మణుడు, సోనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు మొహరం సంస్మరణ సభ

నవతెలంగాణ-ఇల్లందు

మొహర్రం నాడు స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, కార్మికులు వారి జ్ఞాపకార్థం నేడు స్థానిక 24 ఏరియాలో గల స్మృతివనం సమాధుల వద్ద ఉదయం 10.00 గంటలకు సంస్మరణ సభ నిర్వహించబడునని, కావునా అధికారులు, ఉద్యోగులు, కార్మికనాయకులు అధిక సంఖ్యలో సంస్మరణ సభలో పాల్గొనగలరని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

జీపీ కార్మికుల బకాయిలు విడుదల పట్ల హర్షం

- జిల్లా అధ్యక్షులు తవిడిశెట్టి నాగరాజు

నవతెలంగాణ-గుండాల

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల పెండింగ్ బకాయిలు రూ.150,57,59,500 విడుదల చేయడాన్ని హర్షిస్తున్నట్లుగా తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తవిడిశెట్టి నాగరాజు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సఫాయి కార్మికులు ప్రజారోగ్యం కోసం తపించి పనిచేస్తున్న విషయం రాష్ట్ర ప్రభుత్వం గమనంలో పెట్టుకుని, ప్రతినెల సకాలంలో వేతనాలు అందించాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సిబ్బంది జీతాలకు నిధులు మంజూరు చేసిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ముఖ్య కార్యదర్శి లోకేష్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనిత రామచంద్రకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరినీ యుద్ధ ప్రాతిపదికన క్రమ బద్దీకరించాలని పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో నిట్ట అనిల్, చింతా బాటయ్య, గుర్రం విజయరాజు, తాటి నారాయణ, పరిశిక చంద్రం, రవీందర్, ఆదినారాయణ, రామనాథం, రామారావు, నాగేశ్వరరావు, భోజ రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

- 29న ఏఐటీయూసీ మండల మహాసభలు
- జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య

నవతెలంగాణ-జూలూరుపాడు

కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను కాలరాసే ప్రయత్నం కొనసాగుతుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సామేలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదానీ, అంబానీ లాంటి మిత్రులతో కుమ్మక్కై జాతీయ సంపదను దోచి పెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని, సాధించుకున్న హక్కులను కాలరాసే ప్రయత్నం ఆపాలని విమర్శించారు. ఈ నెల 29న మండల కేంద్రంలో ఏఐటీయూసీ మహాసభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి భూక్య శ్రీను, ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి వీరభద్ర, పత్తిపాటి మహేష్, షేక్ బుడెన్ పాషా, పత్తిపాటి యోహాను, గార్లపాటి శివకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు అరికట్టండి : పీవైఎల్

నవతెలంగాణ-గుండాల

వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు అయిందని, వర్షలు పడటం మూలంగా గ్రామాలో సీజనల్ వ్యాధులు (అంటువ్యాధులు) వస్తున్నాయని వీటిని అరికట్టాలని, గ్రామాలలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని, గుండాల పీహెచ్సీలో పాము కాటు, తేలుకాటు మందులు అందుబాటులో ఉంచాలని పీవైఎల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ మునీశ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శిక రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటి రమేష్, మండల నాయకులు కల్తీ ప్రమోద్, రామారావు, పగడయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ బ్రిడ్జి నిర్మాణం కోసం జీఎంను కలిసిన మున్సిపల్ చైర్మెన్ బృందం



- నిర్మాణానికి హామీ : జీఎం

నవతెలంగాణ-ఇల్లందు

గతంలో భారీ వర్షాలతో కాళీమాత గుడి వెనకాల ఉన్న బ్రిడ్జి కొట్టుకపోయింది. క్రిమిటోరియం ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి మున్సిపల్ చైర్మెన్ దమ్మలపాటి వెంకటేశ్వర్ రావు తీసుకు వెళ్లారు. శాంక్షన్ అయి టెండర్ ప్రాసెస్ పూర్తయ్యే వరకూ తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణం కోసం మంగళవారం మున్సిపల్ చైర్మెన్ బృందం జీఎంను కలిశారు. వారు సమస్య తీవ్రను బట్టి వెంటనే స్పందించి సానుకూలంగా స్పందించారు. బ్రిడ్జి నిర్మాణానికి అయ్యే ఐరన్ మొత్తం ఇస్తామని హామీ ఇచ్చారు. సమస్యను తెలిపిన వెంటనే స్పందించినందుకు చైర్మెన్ జీఎం జాన్ ఆనంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కట్టకం పద్మావతి, సయ్యద్ అజామ్ అంకెపాక నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

నవతెలంగాణ-పినపాక

ఆగష్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వాహించాలని ఆదివాసీ ఐక్య వేదిక అధ్యక్షుడు తోలెం శ్రీను పిలుపునిచ్చారు. మంగళవారం ఐలాపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితి ఆదివాసీలను గుర్తించి ఆగష్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆ రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, కన్వీనర్ సోలం అశోక్, కోమరం నాగేంద్ర, ఆదివాసీ అభ్యుదయ సంఘం జిల్లా కార్యదర్శి గోగ్గల రామక్రిష్ణ పాల్గొన్నారు.

దుగినేపల్లి వద్ద రోడ్డు ప్రమాదం..

ఇరువురికి గాయాలు

నవతెలంగాణ-పినపాక

మండలంలోని దుగినే పల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు 108 సహాయంతో మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ దంపతులు వివరాలు తెలియవలసి ఉంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదంపై విచారణ చేపట్టారు.

ఉద్యోగ అర్హత పరీక్షలకు సమయం ఇవ్వాలి

నవతెలంగాణ-చంద్రుగొండ

ఉద్యోగ అర్హత పరీక్షలకు ప్రభుత్వం కొంత సమయాన్ని కేటాయించాలని మండల నిరుద్యోగుల సంఘం బాధ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా జరిగిన నిరుద్యోగుల సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ పరీక్షల వల్ల సిలబస్, డీఎస్సీ, గ్రూప్ 2 త్రీకి వేరుగా ఉండటం వల్ల దానికి సంబంధించిన కంటెంట్ అధ్యాయాలు ఎక్కువగా ఉన్నాయని చదవడానికి కొంత సమయం ఇవ్వాలని, అదేవిధంగా గ్రూప్ 2, 3 పోస్టు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో మండల నిరుద్యోగ సంఘం నాయకులు మిరియాల మోహన్ రావు, బడుగు. సాయి, రాయి .రాజా ఇల్లంగి. బాలకృష్ణ, కిషోర్, లత, చండి, కావ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు పెంచాలి

- సీడీపీఓ రోజా రాణి

నవతెలంగాణ-అశ్వారావుపేట

మాతా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అమ్మ మాట – అంగన్వాడీ బాటలో బాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రతీ అంగన్వాడీ కేంద్రంలోనూ మొక్కలు నాటి పెంచడానికి తగు చర్యలు చేపట్టాలని ఐసీడీఎస్ సీడీపీఓ రోజా రాణి టీచర్లకు సూచించారు. మంగళవారం జమ్మిగూడెం సెక్టార్ పరిధిలో గల అచ్యుతాపురం లోని మెయిన్ అండ్ మినీ సెంటర్‌లలో ర్యాలీ నిర్వహించి ప్రీ స్కూల్ విద్యా ప్రాధాన్యత, తల్లి పిల్లల ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. రెండున్నర సంవత్సరాలు లోపు ఉన్న ప్రతీ ఒక్కరిని కేంద్రంలో చేర్చాలని అన్నారు. ప్రతీ సెంటర్‌లో మునగ, కరివేపాకు, చింత, ఉసిరి, వెలగ మొక్కలు నాటాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వరలక్ష్మి, మూడు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

పినపాక : మండల పరిధిలోని ఉప్పాక గ్రామంలో మంగళవారం అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌లు మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను అంగన్వాడీ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో అంగన్వాడీ టీచర్‌లు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

ఎస్సై నాగుల్ మీరా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఇల్లందు



పట్టణ నూతన ఎస్సైగా నాగుల్ మీరా మంగళవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ కు వచ్చారు. డీఎస్పి చంద్రభాను, సీఐ బత్తుల సత్య నారాయణను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. 2020 బ్యాచ్‌కి చెందిన వీరు తొలుత ఏడూర్ల బయ్యారం, అశ్వాపురం, కొత్తగూడెం వన్ టౌన్ లో విధులు నిర్వహించి బదిలీపై వచ్చారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్లు రికవరీ..

- బాధితులకు అప్పగింత

నవతెలంగాణ-కరకగూడెం



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుల రెండు ఫోన్లను సీఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి వాటిని రికవరీ చేసి మంగళవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్‌ఫోన్‌లు, ఇతర వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని, అంతే కాని వాటిని తమ వద్ద ఉంచుకోవడం నేరమని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్, రైటర్ దుర్గ రావుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

108, 102 వాహనాల ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-జూలూరుపాడు



ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ జిల్లా అధికారి ప్రణయ్ కుమార్ మంగళవారం 108, 102 వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సేవల కోసం ప్రజలు వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 108 సిబ్బంది రవి, పైలెట్ శ్రీనివాస్, 102 సిబ్బంది కెప్టెన్ లక్ష్మణ్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



20 లక్షల రివార్డు గల మావోయిస్టులు లొంగుబాటు

- సుకుమా జిల్లాలో ఘటన

నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లాలో మావోయిస్టు ఫ్రంట్‌పై భద్రతా బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయి. రూ.20 లక్షల రివార్డు గల మావోయిస్టు తో సహా 4 హార్డ్ కోర్ మావోయిస్టులు లొంగిపోయారు. అందులో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు సంస్థలో కంపెనీ నంబర్ 10లో డిప్యూటీ కమాండర్ పోస్టుపై కైలాష్ అలియాస్ కవాసీ దేవాకు రూ.8 లక్షల రివార్డు ఉండగా, ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రివార్డు తీసుకున్న ఇద్దరు మావోయిస్టులు, రూ.2 లక్షల రివార్డుతో ఒక మావోయిస్టు లొంగిపోయారు. జిల్లాలో పలు ప్రధాన అసాంఘిక ఘటనల్లో ఈ మావోయిస్టులు పాలుపంచుకున్నారని ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

దాతల కోసం ఎదురుచూపు

నవతెలంగాణ- కల్లూరు



నిరుపేద కుటుంబానికి చెందిన ఏడు సంవత్సరాల బాలిక కిడ్నీ సమస్యతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం దాతల సహకారం కోసం ఎదురుచూస్తోంది. కల్లూరు పట్టణానికి చెందిన కొమ్మిన బోయిన నాగయ్య నిరుపేద దినసరి కూలీ. కుమార్తె నందన (7) అనారోగ్యంతో మూత్రాశయంలో 6.5 ఎంఎం పరిమాణంలో రాళ్ళు ఏర్పడి శరీరం మొత్తం ఇన్ఫెక్షన్‌కు గురి అయి పూర్తిగా ఆరోగ్యం క్షీణించడం జరిగింది. పాప ప్రస్తుతం ఖమ్మం ఆరోగ్య ఆసుపత్రిలో వైద్యం పొందుతుంది. ఈచికిత్స చాలా ఖరీదైన వలన పాపను బతికించుకోవాలనే ఆశతో ..!నిరుపేదలైన తల్లిదండ్రులు దాతలు సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. దయగల దాతలు గూగుల్ పే, ఫోన్ పే నెంబర్ 9849879799, ధర్మపురి సాయికి ఫోన్ పే చేయగలరని వేడుకుంటున్నారు.

ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

- కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి
- జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం



కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో ఎవరైతే అండగా వెన్నంటి ఉన్నారో, అలాంటి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని, అందులో భాగంగానే తనకు పార్టీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గా తనను రైతు బిడ్డగా గుర్తించి సముచిత స్థానం కల్పించిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు తనకు పదవి కల్పించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పంట ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు గతంలో 25 గోడౌన్‌లు ఉండేవని, మరో 25 గోడౌన్‌లు నిర్మాణంలో ఉన్నాయని, వాటిని పురోగతిలోకి తెస్తానని చెప్పారు. సివిల్ సప్లై నుంచి సేకరించే ధాన్యంను, మొక్కజొన్న పంటలను రైతులు నిల్వ చేసుకునేందుకు చొరవ చూపుతానని అన్నారు. తాను ఈ స్థాయికి రావడానికి కారకులైన ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి రాయల నాగేశ్వరరావు అని, అలాంటి వ్యక్తిని గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ప్రభుత్వంలో పదవి ఇవ్వడం శుభపరిణామం అని అన్నారు. ముమ్ముందు మరెన్నో పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తొలిసారి గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి జిల్లాకు వచ్చిన రాయల నాగేశ్వరరావు కు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మంలోని వివిసి ఫంక్షన్ హల్‌లో శ్రీమంత రాక్స్ ఆధ్వర్యంలో రాయలకు ఘన సత్కారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ జావేద్, నాగండ్ల దీపక్ చౌదరి, పిసిసి సభ్యులు వడ్డే నారాయణ, పుచ్చకాయల వీరభద్రం, ఐఎన్టీయుసీ, కిసాన్, సేవాదళ్, ఎస్సీ, మైనారిటీ సెల్, కొత్తా సీతారాములు, మొక్కా శేఖర్‌గౌడ్, ఎస్.డి గౌస్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర కిసాన్, ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వడ్డేబోయిన నరసింహరావు, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, నగర ఓబిసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మందపల్లి నాగమణి, ఉన్నం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పైనంపల్లి వద్ద ఘన స్వాగతం

నేలకొండపల్లి : రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ హెూదాలో తొలిసారిగా ఖమ్మం వస్తున్న రాయల నాగేశ్వరరావుకు నేలకొండపల్లి మండలంలోని జిల్లా సరిహద్దు గ్రామం పైనంపల్లి వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తానన్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో నేలకొండపల్లి మీదుగా ముదిగొండ మండలం వెంకటాపురంలోని ఫంక్షన్‌హాల్‌కు చేరుకున్నారు. అక్కడ తన మాతృమూర్తి రాయల కమలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, ఎడవల్లి నాగరాజు, బోయిన వేణు, ఆరెకట్ల గురవయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, కట్టేకోల సుధాకర్, మీసా ముత్తయ్య, బొడ్డు బొందయ్య, దోసపాటి చంద్రశేఖర్, గోళ్ళ శ్రీనివాసరావు, జంగం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ జీవోను రైతులకు ప్రయోజనకరంగా సవరించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ

నవతెలంగాణ-దుమ్ముగూడెం



రుణ మాఫీ జీఓను రైతులకు ప్రయోజనకరంగా సవరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీ కృష్ణ అన్నారు. మంగళవారం ములకపాడు వైఎస్ భవన్‌లో బొల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశం అయన పాల్గొ ని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 567 తేదీ 2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో గల అంశాలను సవరించి 2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ది చేకూరే విధంగా సవరించాల్సిందిగా తెలంగాణ రైతు సంఘంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకే కుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వల్ల కుటుంబంతో ఉన్న వారికీ రుణమాఫీ వర్తించదు అన్నారు. ఆదార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింప చేయడం సరి కాదన్నారు. ఆదార్‌కార్డు లేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నారన్నారు. పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలింది అన్నారు. రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నార ని ప్రభుత్వ జీవో ప్రకారం ఆదార్‌కార్డు, పాస్‌బుక్, రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేయడం జరిగిందన్నారు.

గత 10 సంవత్సరాలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వలన అసలుకు మించి వడ్డీలు పెరిగాయని చాలా మంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014, 2018 రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేదు అన్నారు. షరతులు లేకుండా మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీను బాబు, కోర్స రాంచిట్టి, బిల్లా ముత్యాలరావు, సరియం నాగేశ్వరరావు, నల్లగొర్ల ప్రభాకర్, సరియం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-కరకగూడెం



"జాతీయ ఉపాధి హామీ పథకం" సామాజిక తనిఖీ ప్రజావేదికను మంగళవారం స్థానిక భట్టుపల్లి రైతువేదికలో ఇంచార్జ్ ఎంపీడీఓ దేవవార కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. మండల ఉపాధి హామీ పథకానికి సంబంధించిన 2023-24 పలు పంచాయతీలకు చెందిన క్షేత్ర సహాయకులు నిర్వహించిన పనులపై తనిఖీ బృందం గ్రామాలవారీగా నివేదికలను తనఖీ చేసినట్లు అడిషనల్ డీఆర్‌డీఓ ఎమ్. రవి తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను పారదర్శకంగా నిర్వహించాలని, విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. మండల వ్యాప్తంగా గత సంవత్సరం తేది ఏప్రిల్ 1, 2023 నుండి 2024 మార్చి 31 వరకు మధ్యకాలంలో జరిగిన పనులపై సోషల్ అడిట్ బృందం ఈ నెల 8 తేదీ నుండి 16 తేదీ వరకు అన్ని పంచాయతీ ఆవాస గ్రామాలల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీ చేశారు. సర్వే చేసిన నివేదికను సోషల్ ఆడిట్ బృందం పంచాయతీల వారీగా ప్రజా వేదికలో చదివి వినిపించారు. ప్రతి గ్రామం నుండి చేసిన పనులలో కొలతల్లో తేడాలు ఉన్నాయని, మస్టర్ ముగిశాక కూడా చెల్లింపులు జరిపారని, కొన్ని గ్రామాలలో ఎంబీ కాకుండా పేమెంట్స్ జరిగాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఆర్డీఏ రవి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉపాధి పనులను పర్యవేక్షించాల్సిన ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు అలసత్వం వహించారని, జరిగిన అవకతవకలపై నోటీసులు అందించి రికవరీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళికా మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై చిన్నపాటి పొరపాటులు ఏమైనా ఉన్నా సరి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటిలిజెన్స్ అధికారి రమణారావు, ఎంపీవో కుమార్, ఏపీఓ శ్రీను, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం

- లంచాలకు అలవాటు పడ్డారంటూ బాధితుల విమర్శలు

నవతెలంగాణ-ముదిగొండ

మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ప్రజలను పరేషాన్ చేస్తున్నారు. ప్రధానంగా తహసీల్దార్, నీటిపారుదల కార్యాలయంతో పాటు, పోలీస్ స్టేషన్‌లోకి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోవటం లేదని ఫిర్యాదుదారుల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లోకి సమస్యలతో వచ్చిన ప్రజానీకం వారి సమస్యలను చెప్పిన అధికారులు పట్టించుకోకుండా, అందుబాటులో లేకుండా ఉంటున్నారని, ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని వాపోతున్నారు. మండలంలోని 25 గ్రామపంచాయతీలు, 60 వేల జనాభా ఉన్నారు. వీరు నుండి ప్రతిరోజు ఏదో ఒక సమస్యతో ముదిగొండ తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో వచ్చే సమస్యలు పరిష్కారం కోసం ఆశగా అధికారులను కలుస్తారు. సమస్యలు విన్న అధికారులు పరిష్కార మార్గం చూడకుండా రేపురా, ఎల్లుండిరా, నాలుగు రోజులు ఆగిరా... అని కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పించుకుంటున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు (ఆర్‌ఐలు) కులం, ఆదాయము, జన్మ, మరణ ధ్రువపత్రాలు మంజూరులో నెలల తరబడి జాప్యం చేస్తున్నారని తెలిసింది. అధికారులు చేతివాటం ప్రదర్శించి సమస్యలను పెండింగ్లో పెట్టి ప్రజలను ముప్పు, తిప్పలు పెడుతున్నారని మండలంలోని పలువురు విమర్శిస్తున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న భూసమస్యలతో కొట్టుమిట్టాడుతూ కొనఊపిరిని సైతం తీసుకునేందుకు తెగిస్తున్నాడు. ప్రభుత్వ పాలకులు, పట్టించుకోవటం లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూసమస్యలతో సతమతమయ్యే అన్నదాతల ఆక్రందనకు అధికారుల వైఫల్యమే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందు చూపుతో వ్యవహరిస్తే సమస్యలు పరిష్కారమై ప్రశాంతమైన వాతావరణం పల్లెల్లో కనపడుతుంది.

కలెక్టర్ ఆదేశాలతో డ్రైనేజీ పూడిక తీత

నవతెలంగాణ-కారేపల్లి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలతో మండల కేంద్రమైన కారేపల్లిలో అధికారులు డ్రైనేజీ పూడిక తీత పనులను మంగళవారం చేపట్టారు. కారేపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని,డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, పారిశుధ్య సమస్యలపై బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మాజీ వార్డు సభ్యులు షేక్ గౌసుద్దీన్ ఇటీవల జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతి పత్రం అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ పారిశుధ్య పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించడంతో కారేపల్లి గణేష్ సెంటర్ లో డ్రైనేజీ పూడిక నిర్మాణం చేపట్టారు. పారిశుధ్య సమస్యపై స్పందించిన కలెక్టర్‌కు మాజీ వార్డు సభ్యులు గౌసుద్దీన్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌సీసీ క్యాడెట్‌కు నేషనల్ లీడర్‌షిప్ ప్రశంసాపత్రం

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ మెచ్చు ఆదర్శ్ 11టి బెటాలియన్ ఖమ్మం జిల్లా నుంచి నేషనల్ అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంప్‌కు ఎంపికై ఒడిస్సా రాష్ట్రంలోని ఎన్ఐటీ రూర్కేలాలో 10 రోజుల పాటు క్యాంప్ టీం వర్క్, టీం బిల్డింగ్ తదితర అంశాలపై అవగాహన పొంది ప్రశంసాపత్రాన్ని పొందారు. ఆదర్శ్ జేవీఆర్ డిగ్రీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. నేషనల్ లెవల్‌లో లీడర్‌షిప్ ప్రశంసాపత్రాన్ని పొందడంపై ఎన్‌సీసీ కేడెట్ ఆదర్శ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయకుమార్, ఎన్‌సీసీ కేర్ టేకర్ కె.రవికుమార్, అధ్యాపకులు అభినందించారు.



రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీ

మహిళా వ్యతిరేక చట్టాలను చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ -బూర్గంపాడు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని మతతత్వ బీజేపీ చూస్తుందని ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సీతా మహాలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు లీలావతిలు అన్నారు. ఐద్వా మహిళా సంఘం మండల రెండవ మహాసభ మంగళవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని వారు పేర్కొన్నారు. ఆరు నెలల పాప దగ్గర నుండి 60 సంవత్సరాల వయసుగల మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారం, ఆఖరికి ప్రాణాలు తీసేయడం జరుగు తుందని వారు అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన వ్యక్తుల్ని శిక్ష పడే అంతవరకు మహిళా సంఘం పోరాడుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభు త్వం మహిళలకు వ్యతిరేక చట్టాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలని, మహి ళలకు రక్షణ లేకుండా చేస్తున్నారని వారు అన్నారు. అనంతరం నూతన కమిటీ 12 మందితో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, కౌలూరి నాగమణి, బత్తుల ద్రౌపతి, రామ వీరమ్మ, దాసరి పద్మ, టి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై అమ్మమ్మను హతమార్చిన మనవడు

నిందితుడిపై కేసు నమోదు

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మం నగరం రోటరీనగర్ ప్రాంతంలో అమరబోయిన రాంబాయమ్మ (80)జీవనం సాగిస్తోంది. ఈమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఒక కుమారుడు మృతి చెందగా మరో కుమారుడు హైదరాబాదులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు. కుమార్తెకు వివాహం అయ్యి కుమారుడు పుట్టిన తర్వాత భర్తకు దూరంగా ఉంటుంది. తన కుమార్తెకు పుట్టిన కుమారుడు ఉదయ్ కుమార్‌ను అమ్మమ్మ రాంబాయమ్మ పెంచి పెద్ద చేస్తూ వచ్చింది. చెడు వ్యసనాలకు బానిసైన ఉదయ్ కుమార్ అమ్మమ్మకు వచ్చే పెన్షన్ డబ్బులు కోసం ఆమెను హింసిస్తుండేవాడు. అయితే ఈ నెల 15వ తేదీ తనకు తాగేందుకు డబ్బులు కావాలని, డబ్బులు ఇవ్వమని తన అమ్మమ్మను ఇబ్బందులు గురి చేశాడు. అయినా ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో రాత్రి 11:30 గంటల సమయంలో ఇంటికి వచ్చి చేతులతో రాంబాయమ్మ చాతిపై బలంగా కొట్టడంతో చెవుల్లో నుంచి రక్తం వచ్చి అక్కడికక్కడే మృతి చెందింది. తెల్లవారి ఏమీ తెలియనట్లు తన అమ్మమ్మ లేవటం లేదని చుట్టుపక్కల వారిని పిలిచాడు. వారు అనుమానం వచ్చి రాంబాయమ్మను ఆసుపత్రికి తరలించగా గాయాలు బయటపడ్డాయి. దీంతో స్థానికులు ఉదయ్‌కుమార్‌కు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. మృతురాలి కుమారుడు అమరబోయిన గురవయ్య ఫిర్యాదు మేరకు ఖమ్మం టూ టౌన్ సీఐ బాలకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారికి ఎమ్మెల్యే ఆశీర్వాదం

నవతెలంగాణ-వైరాటౌన్

స్థానిక రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ, ప్రియాంక దంపతుల కుమార్తె అక్కిశెట్టి నిహాన్య మొదటి పుట్టినరోజు వేడుకలను కమ్మవారి కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల సంతోష్, దార్నా రాజశేఖర్, మల్లు రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ వేణు, ఎస్ఐ భాగ్యరాజు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు కాపా మురళీకృష్ణ, ఉంద్రూ శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్ పాల్గొన్నారు.

స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

నవతెలంగాణ-కల్లూరు

గత 50 సంవత్సరాలుగా హరిజనవాడకు చెందిన వారు స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నారని స్మశాన వాటికకి స్థలం కేటాయించాలని కోరుతూ పలువురు మంగళవారం తహశీల్దార్ పులి సాంబశివుడికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ కాలనీ ప్రజలు ఎవరైనా మృతి చెందితే ఎవరి పొలంలో వారిని దహన సంస్కారాలు చేస్తున్నారన్నారు. పొలం లేని వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నెస్పీ రెగ్యులేటర్ వద్ద రెండు ఎకరాల ఇరవై కుంటల భూమి హరితహారం కోసం కేటాయించారని, ప్రస్తుతం భూమి ఖాళీగా ఉందని, స్మశాన వాటిరకి కేటాయించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు బీరవల్లీ మాధవ్, ఎం.పుల్లయ్య, కే.రవికుమార్, వై.వెంకటేశ్వర్లు, కె.నాగయ్య, కే.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.